: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
20-10-2025
సోమవారం సంపుటి: 31
సంచిక: 259 పేజీలు: 16
వెల: 6.50



## శుభాకాంక్షలు

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

సెలవు
పండుగ సందర్భంగా వార్త కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 22వ తేదీ బుధవారం.




## మహిళలకు ఉచితంగా
# ఆరోగ్య పరీక్షలు



### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
### 'సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్' అమలు
### మొదటి దశ శ్రీకాకుళంలో శ్రీకారం

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు శుభవార్త చెప్పింది. పట్టణాల్లోని మహిళల ఆరోగ్య సంరక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం 'సఖి సురక్ష హెల్త్‌కేర్ స్క్రీనింగ్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని మొదలుపెట్టనుంది. ఈ ప్రాజెక్టును తొలి దశలో శ్రీకాకుళం జిల్లాలో అమలు చేయనుంది. అక్టోబరు 28 నుంచి నవంబరు 19 వరకు వివిధ పట్టణాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 35 ఏళ్లు దాటిన పొదుపు మహిళలకు 16 రకాల ఆరోగ్య పరీక్షలు చేయబోతున్నారు. మధుమేహం, బిపి, గుండె జబ్బులు, థైరాయిడ్, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుంది.

ఇటీవల నగరాల్లో నివసించే మహిళల్లో జీవనశైలి కారణంగా పెరుగుతున్న వ్యాధులు ప్రభుత్వానికి ఆందోళన కలిగించాయి. దీంతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆరోగ్యపరంగా బలంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో సుమారు రెండు వేల మంది మహిళలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. స్థానిక వైద్య బృందాలు, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీకాకుళంలో అక్టోబర్ 28, 29, నవంబర్ 1, 2 తేదీల్లో, >>2

# ఎఐకి చిరునామా ఎపి



ఆదివారం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

### విశాఖ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు మేధోమథనం
### దావోస్ తరహాలో పారిశ్రామిక చర్చలు
### పాల్గొననున్న ప్రపంచ దిగ్గజ కంపెనీలు
### సంపద సృష్టికి గొప్ప అవకాశం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని కృత్రిమ మేధ(ఎఐ)కి చిరునామాగా మారుద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ యేడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని సిఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సిఎం ఆదేశించారు. సిఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఇడిబి అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సిఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సిఎం స్పష్టం చేశారు. ఎఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్‌డీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు.

లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పి4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని >>2

# పెట్టుబడుల వృద్ధికే ఆస్ట్రేలియా పర్యటన



ఆదివారం ఆస్ట్రేలియాలో అక్కడి పెట్టుబడిదారులతో ముచ్చటిస్తున్న మంత్రి నారా లోకేష్

### సిడ్నీలో ఆస్ట్రేలియా-ఇండియా సిఐఐ ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కేతో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టితో పాటుగా, ఆర్థిక బలోపేతం చేయడమే ప్రభుత్వ కీలక లక్ష్యమని ఎపి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.తన ఆస్ట్రేలియా పర్యటన లక్ష్యమదేనన్నారు.ఆస్ట్రేలియా-ఇండియా సిఐఐ ఫోరంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యత పెరగనుంది. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రప్పించేందుకు మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో పలు కీలక సమావేశాలు నిర్వహించారు. సిడ్నీలో ఆస్ట్రేలియా ఇండియా సిఐఐ ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కేతో సమావేశమైన మంత్రి లోకేశ్, ఆంధ్రప్రదేశ్‌ను స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలు, ముఖ్యంగా ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ భారత్‌లోని వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని, ఇక్కడి పారిశ్రామిక మౌలిక వసతులు, శ్రామిక నైపుణ్యం, పోర్ట్ ఆధారిత కనెక్టివిటీ పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉన్నాయని అని లోకేశ్ తెలిపారు.

ఎపి ప్రభుత్వం, ఎపి ఇడిబి సిఐఐ బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా త్వరలో ఆస్ట్రేలియా ఎపిసిఐఐ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనుందని లోకేశ్ తెలిపారు. ఈ సమావేశానికి ఫోరంనుంచి పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తదుపరి సిఐఐల ఫోరం సెషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కి భాగస్వామ్యం కల్పించాలని, ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

**ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్‌వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా:**
వాణిజ్యపెట్టుబడి అజెండాలో 'ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ గేట్‌వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై ఉమ్మడి నివేదికకు అవకాశం కల్పించాలని లోకేష్ ఫోరంకు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత తూర్పు తీరానికి గేట్‌వేగా అభివర్ణిస్తూ, కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులకు తగిన కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. 'ఈ క్లస్టర్లలో ఎనర్జీ, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో సహకారాన్ని విస్తరించగల >>2

## పార్టీ ద్రోహులను శిక్షించండి.. 3లో
### మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేశారు
### -మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్

## పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో
# భారీ పేలుడు
### నలుగురికి తీవ్ర గాయాలు

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబరు19 ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా స్థానిక పుర ప్రజలందరూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదిస్తుండగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనుకోని సంఘటన సంభవించింది. వివరాల్లోకి వెళితే అకస్మాత్తుగా ఆదివారం సాయంత్రం విజయనగరం నుండి పార్వతీపురం వచ్చే బస్సులో బాణసంచా సామాగ్రిని పార్సెల్ రూపంలో ఏఎన్ఎల్ కొరియర్ పార్శిల్ సర్వీస్‌కు రవాణా చేయడం జరిగింది. బస్సు పార్వతీపురం చేరుకోగానే, ఎప్పటి క్రమంలో పార్శిల్ సర్వీస్ కేంద్రం వద్ద దింపగానే, హఠాత్తుగా ఓ పార్శిల్‌లో (బాణసంచా సామాగ్రి) పేలుడు సంభవించడంతో స్థానికులు, ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సందర్భంగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి . క్షతగాత్రులు స్థానిక మహంతి వీధి స్క్రాప్ కొట్టులో డ్రైవర్ కింతలిరమేష్(42), బస్సు డ్రైవర్ తెర్లి రవి(46)లను విశాఖపట్నం కెజిహెచ్ హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. నర్సిపురం రెడ్డి రమేష్ ఆర్టిసి కాంప్లెక్స్‌లో కళాసు, బోనేల సుందర్ ఉన్నారని తెలియ వచ్చింది. ఈ పార్సిల్ >>2

## మైనారిటీల సంక్షేమానికి
# ప్రత్యేక కార్యాచరణ



ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సిసిసి అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న మంత్రి ఫరూక్ తదితరులు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సిసిసి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యతఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా, అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు, ఉర్దూ భాషాభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల >>2



20-10pg2exHMNWJQE.qxd:20-10pg2exHMNWJQE.qxd 1/1/02 8:31 AM Page 1





ఆదివారం విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులతో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు

# జిఎస్టీ తగ్గింపుతో చిరు జీవితాల్లో వెలుగులు

## విజయవాడలోని బీసెంట్ రోడ్‌లో వ్యాపారాలను పరిశీలించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** జిఎస్టీ తగ్గింపుతో చిరు జీవితాల్లో వెలుగులు నిండాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి బీసెంట్ రోడ్డులో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. జిఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల మేరకే వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారా అని అడిగిన సిఎం పన్ను తగ్గింపుతో దసరా దీపావళి పండుగలకు విక్రయాలు ఏ మేరకు పెరిగాయని వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. బీసెంట్ రోడ్డులో దీపావళి ప్రమిదలు విక్రయిస్తున్న మహిళతో మాట్లాడి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. జిఎస్టీ సంస్కరణల అనంతరం వారికి కలుగుతున్న ప్రయోజనాల గురించి ఆరా తీశారు. జిఎస్టీ తగ్గింపుతో తగ్గిన ధరల మేరకే వస్తువులను ప్రజలకు విక్రయిస్తున్నారా? అని సిఎం అడిగి తెలుసుకున్నారు. పన్ను తగ్గింపుతో దసరా దీపావళి పండుగ లకు విక్రయాలు ఏ మేరకు పెరిగాయని కూడా సిఎం చంద్రబాబు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు.

# ఎఐకి చిరునామా ఎపి

>> సిఎం స్పష్టం చేశారు.

**అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు**

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఎపిలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటి కంపెనీలు ఎపిలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సిఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సిఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తంచేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సిఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సిఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఎపిలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సిఎం దిశానిర్దేశం చేశారు.

## పాకిస్థాన్‌కు మద్దతు ప్రభావం

# తుర్కియే, అజర్‌బైజాన్‌కు తగ్గిన భారత్ పర్యాటకులు

**అంకారా, అక్టోబరు 19:** ఆపరేషన్ సిందూర్ వేళ తుర్కియే, అజర్‌బైజన్ దేశాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చినందుకు ఆ దేశాల పర్యాటక రంగంపై ప్రతికూల ప్రభావం పడింది. భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్లే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. తాజా గణాంకాల ప్రకారం అజర్ బైజన్‌కు వెళ్లే భారతీయుల సంఖ్య 56 శాతంతగ్గగా.. తుర్కియేకు అది 33.3 శాతంగా నమోదైంది. కొన్నేళ్ల నుంచి ఇరు దేశాలు భారత్‌లో భారీ ప్రచారంచేసి పర్యాటకులను ఆకర్షిం చాయి. దీంతో పెద్ద సంఖ్యలో భారతీయులు అక్కడికి వెళ్లడం మొదలుపెట్టారు. మరోవైపు ఆయా ప్రాంతాలకు డైరెక్ట్ ఫ్లైట్లు ఉండటం కూడా దీనిని పెంచింది. అజర్‌బైజన్ ప్రభుత్వ టూరిజం బోర్డు భారత మార్కెట్‌ను కీలకంగా ఇప్పటికే గుర్తించింది. ఈ క్రమంలో మేలో పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేసినప్పుడు తుర్కియే, అజర్‌బైజన్‌లు బహిరంగంగానే ఇస్లామాబాద్‌కు మద్దతు తెలిపాయి. తుర్కియే ఆయుధ నిపుణులు, వ్యూహకర్తలు పాకిస్థాన్‌కు చేరుకొని యుద్ధంలో ప్రత్యక్ష సాయం చేసినట్లు ప్రచారం జరిగింది. మే నుంచి రెండు దేశాలకు బుకింగ్స్‌ను పర్యాటకులు రద్దు చేసుకున్నారు. నాటి నుంచి సందర్శకుల సంఖ్య క్రమంగా తగ్గిపోతూ వస్తోంది. భారత్‌కు చెందిన ట్రావెల్ సర్వీస్ ప్రొవైడర్లు కూడా ఈ దేశాలకు బుకింగ్స్‌ను నిలివేసి నిరసన వ్యక్తం చేశారు. ఇక మేక్ మై ట్రిప్, ఈజ్ మై ట్రిప్ వంటి సంస్థలు ఆ దేశాలకు అవసరమైతేనే ప్రయాణం చేయాలని పర్యాటకులకు సూచనలు కూడా ఇవ్వడం గమనార్హం. మే వరకు అజర్‌బైజన్‌కు వెళ్లే భారతీయుల సంఖ్య యేటా 33 శాతం వృద్ధి చెందుతూ వచ్చింది. కానీ, ఆ తర్వాత నాలుగు నెలల్లో ఒక్కసారిగా 56 శాతం పతనమైంది. సాధారణంగా ఆ నాలుగు నెలల్లో లక్ష వరకు ఉండాల్సిన పర్యాటకుల సంఖ్య 44 వేలకు పడిపోయింది. ఆపరేషన్ సిందూర్‌కు ముందు నాలుగు నెలల్లో ఆ దేశానికి 81 వేల మంది భారతీయులు వెళ్లారు. ఇక మే నుంచి ఆగస్టు వరకు తుర్కియేకు వెళ్లే భారతీయుల సంఖ్య మూడో వంతు తగ్గింది. ఈ సీజన్‌లో గతేడాది 1.36 లక్షల మంది సందర్శించగా.. ఈసారి 9,400కు పరిమితమైంది.

# ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

>> ఆమదాలవలసలో నవంబరు 3, 4న, పలాస- కాశీబుగ్గలో నవంబరు 14, 15, 17న, ఇచ్ఛాపురంలో నవంబరు 18, 19న వైద్య పరీక్షలు చేయనున్నారు.

**పరిశ్రమలకు ప్రోత్సాహకాలు**

పరిశ్రమలకు మద్దతుగా, వ్యాపారాలకు ఎపిని గమ్యస్థానంగా నిలిపేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పరిశ్రమలకు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదలకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.1500 కోట్ల పారిశ్రామిక రాయితీల విడుదలకు ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఈ అంశంలో అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు..ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారు.ప్రభుత్వ తాజా నిర్ణయంతో చిన్న, మధ్య తరహా వ్యాపారులకు భారీ ఊరట లభించినట్లయింది.పేదలకు సంక్షేమ పథకాలు, పెట్టుబడులతో ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు, వ్యాపారస్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో భారీ పేలుడు

>> విజయనగరం నుండి పార్వతీపురంకి బుక్ చేయడం జరిగింది. పార్శిల్‌ను స్థానిక ఎస్ఎల్ సర్వీస్ వద్ద దించిన తర్వాత ఈ సంఘటన సంభవించింది. పేలుడు సంభవించిన ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సబ్ డివిజన్ అధికారి అంకిత సురానలతో కలిసి సందర్శించారు. ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తు చేసి, ప్రజలు ప్రయాణించే బస్సులలో పార్శిల్ సర్వీసు ద్వారా నిషేధిత మందు గుండు సామాగ్రి బుక్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షతగాత్రులను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పరామర్శించి సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జరిగిన మందు గుండు సామాగ్రి పేలుడు సంఘటన దురదృష్టకరమని అన్నారు. పార్శిల్ సర్వీసులో ప్రమాదకరమైన మందు గుండు సామాగ్రి బుక్ చేయడం సరికాదని అన్నారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రత్యేక కార్యాచరణ

>> నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు.ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే అన్ని కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు.ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరఫున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సిసిసి అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మంత్రి ఫరూక్**

దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఎపిలో అడుగు పెట్టడం, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులందరిసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా ఉద్యోగులకు డిఎ, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఊరట నిచ్చే ఎన్నో నిర్ణయాలను, పారిశ్రామిక ప్రగతికి ఆర్థిక ప్రోత్సాహకాలను దీపావళి ముందు రోజే కూటమి ప్రభుత్వం ప్రకటించడం, ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నదని, ప్రతి ఒక్కరు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# పెట్టుబడుల వృద్ధికే ఆస్ట్రేలియా పర్యటన

>> మని విశ్వసిస్తున్నాం' అని లోకేష్ అన్నారు.

నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 'పార్టనర్‌షిప్ సమ్మిట్2025'కు ఆస్ట్రేలియాఇండియా సిఐఒ ఫోరంను నాయకత్వ బృందంతో కలిసి పాల్గొనాలని లోకేష్ ఆహ్వానించారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్ర పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల సహకారం, టెక్నాలజీ మార్పిడి అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం డైరెక్టర్ జోడి మెక్‌కే మాట్లాడుతూ, '2012లో భారత్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రుల నేతృత్వంలో ఈ ఫోరంను ప్రారంభించాం. ఇరుదేశాల అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఈ వేదికలో భాగస్వాములుగా ఉన్నారు,' అని అన్నారు.ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసల వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యం 48.4 బిలియన్ల డాలర్లకు చేరిందని, ద్వైపాక్షిక సహకారాన్ని పెంచేందుకు సీఐఐతో కలిసి విధానపరమైన మద్దతు అందిస్తున్నామని తెలిపారు.

# కరేబియన్ నౌకను పేల్చివేసిన అమెరికా సైన్యం

**వాషింగ్టన్, అక్టోబరు 19:** కరేబియన్ సముద్రంలో కలకలం రేగింది. అమెరికా తీరం వైపు భారీగా మాదకద్రవ్యాలతో వస్తున్న ఓ సెమీసబ్‌మెర్సిబుల్ నౌకను అమెరికా సైన్యం బాంబులతో పేల్చివేసింది. అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కీలక మార్గంగా ఉన్న ఈ ప్రాంతంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు స్మగ్లర్లు అక్కడికక్కడే మరణించారు. ఈ దాడిద్వారా సుమారు 25,000 మంది అమెరికన్ల ప్రాణాలను కాపాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఘటనపై తన అధికారిక సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ స్పందించారు. "అమెరికాలోకి ప్రాణాంతకమైన ఫెంటానిల్, ఇతర మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్న భారీ సబ్‌మెరైన్‌ను మన సైన్యం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ నాకు ఎంతో గర్వకారణం. ఒకవేళ ఈ నౌక మన తీరానికి చేరి ఉంటే దాదాపు 25,000 మంది అమాయక అమెరికన్ల ప్రాణాలు కోల్పోయేవారు. ఈ దాడిలో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ ఎక్స్‌లో విడుదల చేసింది. ఆ వీడియోలో, సముద్ర జలాల్లో వేగంగా ప్రయాణిస్తున్న సెమీసబ్‌మెర్సిబుల్‌పై అమెరికా హెలికాప్టర్ల నుంచి బాంబులు వర్షంలా కురవడం, అనంతరం అది పేలిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. గురువారం జరిగిన ఈ ఆపరేషన్ తర్వాత, నౌక శకలాలనుంచి ప్రాణాలతో బయటపడిన ఇద్దరిని యూఎస్ దళాలురక్షించి, తమ యుద్ధ నౌకకు తరలించాయి. పట్టుబడినవారిలో ఒకరు ఈక్వెడార్,మరొకరు కొలంబియా దేశస్థులని అధికారులు ధ్రువీకరించారు. వారిని విచారణ నిమిత్తం స్వదేశాలకు పంపిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌నుంచి కరేబియన్ ప్రాంతంలో అమెరికా ఇలాంటి ఆపరేషన్లు చేపట్టడం ఇది ఆరోసారి.



జుబిన్ గార్గ్ స్మృత్యర్థం గువాహతిలో నిర్వహిస్తున్న 'అఖండ్ థియోనామ్' కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు

# మోడీ పర్యటనలో భద్రతాలోపం!

## ప్రధాని భద్రతా వలయంలోకి అనధికార వ్యక్తులు

## ఆలస్యంగా గుర్తింపు... ధ్రువీకరించని పోలీసులు

**కర్నూలు, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం పర్యటనలో భద్రతా వైఫల్యం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీశైలంలోని సున్నిపెంట హెలిపాడ్‌లో ప్రధాని మోడీకి వీడ్కోలు పలికే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇతరుల పేర్లతో ఉన్న పాస్‌లతో ఇద్దరు వ్యక్తులు ప్రధాని భద్రతా వలయంలోకి వచ్చారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, నిందితులిద్దరూ.. విఐపి పాసులు దక్కించుకుని.. వాటిని ట్యాంపరింగ్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఘటనపై వివరాలను పోలీసులు అధికారికంగా ధ్రువీకరించడం లేదు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. 2022లో పంజాబ్‌లో ఆందోళనకారులు రహదారిని నిర్బంధించారు. దీంతో ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లైఓవర్‌పై చిక్కుకుపోయారు. దీంతో మోడీ తన పర్యటన రద్దు చేసుకోవాల్సి వచ్చింది. అయితే ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పట్లో ఈ ఘటన పెద్ద రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే.

## రాష్ట్ర ప్రజలకు సిఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీపావళి ప్రాశస్త్యాన్ని తెలియచెబుతూ సిఎం చంద్రబాబు, రాష్ట్రం ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆకాంక్షించారు. 'దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్,దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే,పరబ్రహ్మగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినం అయిన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు డిసిఎం పవన్ దీపావళి శుభాకాంక్షలు

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదివారం తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకునే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది.చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు.కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని పవన్ తన దీపావళి సందేశంలో పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

**20-10-2025, సోమవారం**
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
చతుర్దశి మ.3.47
హస్త రా.8.18
వర్జ్యం : తె.5.12-ఉ.6.58
దు.మ.12.17-మ.1.04, 2)మ.2.37-3.24
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** బంధువులకు సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షించవలసి వస్తుంది.

**వృషభం:** ఇతరుల కార్యకలాపాలు, వారికి సహాయసహకారాలు అందించటంతోటే కాలం గడుస్తుంది.

**మిథునం:**మీ గురించి మీరు శ్రద్ధ తీసుకోవడానికి మాత్రం సమయం సరిపోదు.

**కర్కాటకం:**ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.

**సింహం:**ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పెద్దలు, అనుభవజ్ఞుల సలహాలు కూడా పాటించండి.

**కన్య :** కోర్టు కేసుల నుండి బయట పడుతారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**తుల :** రెండు, మూడు విధాలుగా ధనలాభం పొందుతారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:**ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులు పరిచయమై మీరు సహాయం అందిస్తారు.

**మకరం:** అవకాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** రాజకీయ రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** పురోభివృద్ధిలో కొంత ప్రతికూల పరిస్థితి చోటు చేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

**21-10-2025, మంగళవారం**
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
● అమావాస్య సా.5.56
చిత్త రా.10.59
వర్జ్యం : తె.5.16-ఉ.7.03
దు.ఉ.8.22-9.09,
2) రా.10.24-11.11
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంత ప్రయాణాలు, నూతన పెట్టుబడులు కొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో స్తబ్దత నెలకొంటుంది. ప్రయాణాలు.

**మిథునం:** ఆర్థికంగా చెప్పుకోదగిన ఒడుదుడుకులుండవు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** అన్నీ ప్రతికూలంగా ఉన్నా సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**సింహం:**ఆస్తి తగాదాలు చికాకు కలిగిస్తాయి. సంతాన రీత్యా సంతృప్తిని పొందుతారు.

**కన్య :** జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం పొందుతారు.

**తుల :** పట్టుదలతో ముందుకు సాగి పనులు చక్కబెట్టుకుంటారు.

**వృశ్చికం:**ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకంటాయి.

**మకరం:**ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయవాడ పరిధిలో కృష్ణానదిపై రెండు ఆరు వరుసల వంతెనలు!

## ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పనులు వేగవంతం

## ప్రాజెక్ట్ నిర్మాణ అంచనా వ్యయం రూ.24,791 కోట్లు

## రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం



**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి.విజయవాడ పరిధిలో కృష్ణానదిపై రెండు ఆరు వరుసల వంతెనలు నిర్మించనున్నారు. మొదటి వంతెన మున్నలూరు వద్ద 3.15 కిలోమీటర్ల మేర, రెండవ వంతెన మున్నంగి వద్ద 4.8 కిలో మీటర్ల మేర ఉంటుంది. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది. రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో ఔటర్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మించేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోన్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది.. ఈ ప్రాజెక్ట్ కోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ)సవివర ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్)ను సిద్ధం చేసి, ఆమోదం కోసం ఢిల్లీ ప్రధాన కార్యాలయానికి పంపింది. ప్రాజెక్ట్ మొత్తం వ్యయాన్ని రూ.24,791 కోట్లుగా అంచనా వేశారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పొడవు 158 కిలోమీటర్లు కాగా, అమరావతి ఓఆర్ఆర్ 190 కిలోమీటర్లతో దానికంటే పెద్దది కానుంది. ఇది రాజధానిప్రాంత అభివృద్ధిలో కీలకంగా మారనుంది. ఎన్‌హెచ్ఎఐ రూపొందించిన ప్రణాళిక ప్రకారం, అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణాన్ని 12 ప్యాకేజీలుగా విభజించి చేపట్టనున్నారు. ప్రతి ప్యాకేజీని వేర్వేరు దశల్లో టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించనున్నారు. ఈ రింగ్‌రోడ్ మొత్తం ఆరు వరుసల ప్రధాన మార్గంతో, రెండు వైపులా సర్వీస్ రోడ్లు కలిపి నిర్మించనున్నారు. ప్రతి వైపు రెండు వరుసల సర్వీస్ రోడ్లు ఉండటం మొత్తం పది వరుసల రహదారి నిర్మాణం అవుతుంది. ఓఆర్ఆర్ కోసం 140 మీటర్ల వెడల్పుతో భూ సేకరణ చేపట్టనున్నారు. మొత్తం 190 కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ జరుగుతోంది. ఈ భూసేకరణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,000 కోట్లు భరిస్తుందని హామీ ఇచ్చింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లు కాగా, అందులో రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం పడనుంది. భూసేకరణ, సదుపాయాల ఏర్పాటు వంటి అంశాల్లో రాష్ట్రం సహకరిస్తుంది. ప్రాజెక్ట్ ఆమోదం పొందిన వెంటనే దశలవారీగా 12 ప్యాకేజీలుగా నిర్మాణం కొనసాగనుంది.డీపీఆర్‌లోని అన్ని ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఎఐ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో రాజధాని పరిసర ప్రాంతాలకు ఉత్తమ రహదారి కనెక్టివిటీ లభించనుంది. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే రాజధాని రవాణా వ్యవస్థకు కొత్తరూపురేఖలు ఏర్పడతాయి. అదేవిధంగా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్ మార్గం గంగినేనిపాలెం అటవీ ప్రాంతం గుండా వెళ్లనుంది. అక్కడి కొండ ప్రాంతం కారణంగా రెండు టన్నెల్స్ నిర్మించాలని నిర్ణయించారు.

20-10Pg3exHMNWJQE.qxd:20-10Pg3exHMNWJQE.qxd 1/1/02 8:09 AM Page 1



# కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోంది

## రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు సహకరించాలి: మంత్రి నారా లోకేష్




**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని విద్యా,ఐటి శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. చాలారాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్ని రంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికిమేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు. ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంద్ని అని లోకేశ్ చెప్పారు.

**ఆ అజెండాలో ఏపీని చేర్చాలి :** అంతకుముందు ఆస్ట్రేలియాఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్‌కేతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించాలని కోరారు. ఆస్ట్రేలియాఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో ఏపీని చేర్చాలన్నారు. ఆస్ట్రేలియాఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలన్నారు. ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఏపీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలి. ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను అక్కడ ప్రదర్శిస్తాం అని తెలిపారు. లోకేశ్ నేటి నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాంలో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున ఆ దేశ హై కమిషనర్ ఆహ్వానం మేరకు ఆయన అక్కడ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల్ని సందర్శించి అధునాతన బోధనా పద్ధతుల్ని అధ్యయనం చేస్తారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కోసం రోడ్ షోలలో పాల్గొననున్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు నిచ్చారు. ఆస్ట్రేలియా పర్యాటనలో భాగంగా తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందామన్నారు. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన ప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టంచేశారు. కేంద్ర సహకారం వల్ల గూగుల్ రాష్ట్రానికి వచ్చిందన్నారు.

## తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర అసహనం

**విజయవాడ,అక్టోబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** దారకానిపాడుకు చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసు ఘటనపై హోంమంత్రి అనితను నివేదిక ఇవ్వాలని చంద్రబాబు కోరారు. కూటమి నేతలతో దారకానిపాడు వెళ్లి ఘటనపై సమీక్షించాలని మంత్రులను సీఎం ఆదేశించారు. చంద్రబాబు ఆదేశాలతో మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత దారకానిపాడుకు ఆదివారం వెళ్లారు. అక్టోబర్ 2, దసరా పండుగ నాడు తిరుమల శెట్టి లక్ష్మీనాయుడిని కారుతో ఢీకొట్టి హరిశ్చంద్ర ప్రసాద్ అనే వ్యక్తి హత్య చేశాడు. ఈ హత్య కేసు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ తరలించారు. ఈ ఘటనపై రాజకీయ దుమారం లేవడంతో సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కూటమికి చెందిన మూడు పార్టీల నేతలను బాధిత కుటుంబం దగ్గరకు వెళ్ళాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆయన ఆదేశాలతో మంత్రులు నారాయణ, అనిత నెల్లూరులో పర్యటిస్తు న్నారు. హత్యకు కారణాలు, పోలీస్ విచారణ, తీసుకున్న చర్యలు, బాధిత కుటుంబానికి సాయంపై సమగ్ర నివేదిక మంత్రులు, నేతలు సీఎం చంద్రబాబుకు ఇవ్వనున్నారు. అయితే నివేదికను తక్షణం అందజేసే

# నకిలీ మద్యంలో మునిగిపోయిన చంద్రబాబు సర్కారు

## లైడిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం..ఎక్కడికి రమ్మన్నా వస్తా : మాజీ మంత్రి జోగి రమేష్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు. వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం.. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ప్రెస్మీట్లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బాబు చేసిన కల్తీని వైఎస్సార్సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్‌ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుందన్నారు. నకిలీ మద్యం




ఎక్కడ తయారయింది. ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదని ప్రశ్నించారు. డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుందని అద్దెపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. అద్దెపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్కయ్యాయని ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందనలేదన్నారు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు, దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండని ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా వస్తా..అని సవాలు విసిరారు. ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా బెల్ట్ షాపులే ఎక్కువగా ఉన్నాయని . నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారని మండిపడ్డారు.

# లక్ష్మీనాయుడు హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణం

**హోంమంత్రి వంగలపూడి అనిత**

**గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో హత్యగావించబడ్డ తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ**

**ముఖ్యమంత్రి ఆదేశాలతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా**

**బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని ఆదుకునే విషయమై ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందజేస్తామని ప్రకటించిన మంత్రులు**



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనిత

**కందుకూరు (నెల్లూరు), అక్టోబరు 19, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్యోదంతం పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హోం శాఖా మాత్యులు వంగలపూడి అనిత తెలిపారు. అక్టోబర్ 2న హత్య జరిగిన జిల్లాలోని గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో భాదిత కుటుంబాన్ని ఆదివారం మంత్రులు అనిత, నారాయణ పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాతను, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో మాట్లాడించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత, మున్సిపల్ వ్యవహారాల మంత్రి నారాయణతో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రి కి అందిస్తామన్నారు.

**బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు:** తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు తాను వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి 2,50,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించి తక్షణం ఆ నగదును మంత్రుల సమక్షంలో బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

## 25నుండి తెలంగాణ జాగృతి 'జనంబాట'

**నాలుగునెలలు స్వామివారి ఆశీస్సులుండాలని వేడుకున్నా**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో బిఆర్ఎస్‌లో తలెత్తిన రాజకీయ పరిణామాలతో రానున్న నాలుగునెలలపాటు ప్రజలతో మమేకమయ్యేందుకు తెలంగాణ జాగృతి "జనంబాట"యాత్రచేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈ యాత్రకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నానన్నారు. తాను చేపడుతున్న యాత్రని స్వామివారికి విన్నవించేందుకు తిరుమలకు వచ్చానన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, బాగుండాలని భగవంతుడ్ని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చెప్పారు. హాతీరాంబావాజీ బార్సీ ఉత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకున్నానని ఆమె తెలిపారు. ఆదివారం ఉదయం కవిత దంపతులు తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పార్టీ ద్రోహులను శిక్షించండి

**మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు**

**మావోయిస్టు కేంద్ర ఆధికార ప్రతినిధి అభయ్**

**చర్ల, అక్టోబరు 19,ప్రభాతవార్త:** మల్లోజుల, ఆశన్నలు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్ఛిన్నకులుగా, విప్లవ ప్రతిఘాత కులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరి స్తున్నాం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప (రనిత) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలీలో పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని అభివర్ణించారు. 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం,దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవ ఆచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యూరాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు.

2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు (బసవరాజు) చనిపోయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు,విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్థం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహంభావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు.

వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అందులో భాగంగా అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కేడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబరు 15న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్ధపడాలి.ప్రాణ త్యాగానికి సిద్ధపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపోయాడని అన్నారు. అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు. ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు. విప్లవోద్యమాన్ని పురోగమనం కోసం మరింత ఆత్మవిశ్వాసంతో ధైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## స్వామివారి ఆశీస్సులందుకున్నాం



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమచక్రవర్తి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోరెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని పలువురు తెలంగాణ ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తెలంగాణ ఎంపి ఈటల రాజేందర్, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచందర్‌నాయక్, ఎంపి బలరాం నాయక్, మాజీ ఎంపి సీతారాంనాయక్ అనుచరులతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

**లాసెట్ పిజిఎల్‌సెట్-2025**

## సీటు కేటాయింపు ప్రక్రియ ప్రారంభం

**తిరుపతి,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లాసెట్,పిజిఎల్‌సెట్ 2025 సీటు కేటాయింపు ప్రక్రియ ప్రారంభమైందని అడ్మిషన్స్ కన్వీనర్ తెలిపారు. ప్రవేశాలకోసం రిజిస్ట్రేషన్ చేసుకుని వెబ్ ఆప్షన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు తెలిపిన తేదీల ప్రకారం ప్రక్రియను పూర్తిచేసి తరగతులకు హాజరు కావాలని ఏపి లాసెట్ కన్వీనర్ చెప్పారు. వెబ్ ఆప్షన్లు ఈనెల 21,22తేదీలు,మార్పుచేసుకునే వెసులుబాటు 23న, సీటు కేటాయింపు 25న ,కళాశాలలో ప్రవేశాలకు 27నుండి 29వతేదీ వరకు అవకాశం కల్పించారు. 27వతేదీ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పూర్తివివరాలకు అధికారిక వెబ్ సైట్ "హెచ్‌టిటిపిఎస్:సిఇటిఎస్. ఏపిఎస్‌సిహెచ్ఇ.ఏపి. జివొవి.ఇన్‌ను సందర్శించాలని కోరారు.




వర్షాలకు ఆదివారం జారిన బండరాళ్ళను తొలగిస్తున్న జెసిబి

# కురుస్తున్న వర్షాలకు తిరుమల రెండోఘాట్‌లో పడిన బండరాళ్లు

## ఊహించనిచోట ఉపద్రవం

**ఇనుప'కంచే'బిగుస్తున్నా వీడని బండరాళ్ళ భయం**

**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** గత నాలుగురోజులుగా వరుసగా అడపాదడపా కురుస్తున్న జోరువానలకు తిరుమల రెండోఘాట్‌లో బండరాళ్ళు విరిగి జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఈ ఘాట్ ప్రమాదకరమని ఇప్పటికే ఐఐటి నిపుణులు హెచ్చరించారు. ఆదివారం వేకువజామున రెండోఘాట్‌లో 9వ కిలోమీటర్ వద్ద ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. బండరాళ్ళు పడటంతో ఉదయం వేళ వాహనాలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొండచరియలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు జేసీబిల సహాయంతో తొలగించారు. పెద్దపెద్ద బండరాళ్ళు రోడ్డుపై పడ్డాయి. చాలావరకు రెండోఘాట్‌లో బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ఐఐటి నిపుణులు ఆదేశాలతో టిటిడి ఇంజనీరింగ్ విభాగం కొండచరియలు జారకుండా ఘాట్‌రోడ్లో "రాక్ బోల్టింగ్,.రాక్ ఫెన్సింగ్" ఏర్పాటు చేశారు.

ఇంకా ఈ పనులు చాలావరకు జరుగుతున్నాయి. అయితే ఎవరూ ఊహించని ప్రాంతంలో వరుసగా కురుస్తున్న వానలకు ఆదివారం ఉదయం మళ్ళీ బండరాళ్ళు పడటంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎడతెరపి లేకుండా వరుసగా మూడునాలుగురోజులు వానొస్తే కొండల్లోంచి బండరాళ్ళు జారిపడతాయనే ఆందోళన అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో నెలకొంది. కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో భారీ వర్షాలకు కొండల్లోంచి బండరాళ్ళు పడటం వల్ల ఎవరికీ ప్రాణనష్టం గానీ, ప్రమాదం గానీ తలెత్తలేదు. వర్షాలొస్తే ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే వాహనదారులకు, భక్తుల్లో భయం వీడ లేదు. ఎప్పుడు... ఎక్కడ. ఎలా కొండలపైనుండి జారిపడుతాయనేది ఊహించలేకపోతున్నారు. పైగా ఇప్పుడు వర్షాకాలం ఆరంభమవడం బంగాళాఖాతంలో అల్పపీడనం, ఈశాన్యరు తుపవనాలు రాకతో వరుసగా వానలు కురుస్తున్నాయి. గతంలోనూ వరుసగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో భారీగా బండరాళ్ళు జారిపడిన విషయం విదితమే. ముందుగానే అప్రమత్తంగా వ్యవహరించిన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇంజనీరింగ్ అధికారులు. అటవీఅధికారులు ఎప్పటికప్పుడు జారిపడిన మట్టి, బండరాళ్ళను తొలగించారు. ఇలాంటి సందర్భాలు భారీగా నాలుగురోజులు వర్షాలు కురిస్తే ఎదుర్కోకతప్పడంలేదు. తిరుమలకు చేరుకునే రెండోఘాట్ ప్రమాదకరమని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్దకాలంక్రిందటే ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు.

రెండోఘాట్‌లో దాదాపు కొండల్లోంచి బండరాళ్ళు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన ప్రాంతాల్లో ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్,రాక్‌బోల్ట్ వేయడం చేశారు. అయినా కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది నిర్దిష్టంగా గుర్తించలేకపోతున్నారు. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండోఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి.

వరుసగా రెండు, మూడురోజులు జోరు వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండచరియలు విరిగిపడతాయో ఊహించలేని పరిస్థితి నెలకొంది. 2014వ సంవత్సరంలో, ఆ తరువాత 2021 నవంబర్-డిసెంబర్‌నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతింది. పెద్దపెద్ద కొండచరియలు విరిగిపడి రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు.

20 -10 pg4.qxd:20 -10 pg4.qxd 1/1/02 8:00 AM Page 1



వార్త

మీకు వీలైనంతవరకు ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.

న-బైరన్

# కొండెక్కుతున్న చమురు దీపాలు!

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును ఆపేస్తోంది.ఇది అమెరికా కాలజ్ఞానులమదిలోని మాట. కొండొకచే మతిలేని మాట అని కూడా అనుకోవచ్చు.భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ విష యాన్ని తమ చెవిలో చెప్పినట్లు వారు సకల లోకానికి ఢంకా భజాయించి చెబుతున్నారు. ఒకపక్క భారత్‌పై అనేక రకాల సుంకాలు విధిస్తూ ఎలాగైనా లొంగదీసుకో వాలని ప్రయత్నిస్తున్న అమెరికా పాలకులు భారత్ ప్రమే యం లేకుండా ఇలాంటి ఫీలర్‌లు వదలడం దేనికోసమో అర్థం చేసుకోలేని విషయం కాదు. ఆదినుంచి రష్యాతో భారత్ చమురు వ్యాపారం చేయడం అమెరికన్ పాలకుల కు సుతరామూ ఇష్టంలేదు. అలా చేయడంవల్లనే ఉక్రెయి న్‌పై రష్యా తెగబడుతోందని ఏవేవో అలనికాని మాటలు చెప్పడం అలవాటు చేసుకొంది. ఇదే రష్యా అమెరికాకు మరికొన్నియూరప్ దేశాలకు చమురు దిగుమతి చేస్తోంది. అయినా ఏ కారణం చెప్పినా ఎందుచేతనో అమెరికా భారత్‌ను మాత్రమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా ఆపాలని శతవిధాల ప్రయత్నిస్తోంది. కానీ భారత్ అమెరికా ఆంక్షలకు లొంగేటట్లులేదు. పైగాభారత్ ఆర్థికాభివృద్ధికి ఇప్పటికే అన్నివిధాల సహాయసహకారా లను అందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాది మర్ పుతిన్ భరోసా ఇచ్చారు. పైగా చైనాతో చెలిమి కూడా దక్కింది. తమకు రష్యాచమురు చౌకగా దిగుమతి అవుతున్నప్రస్తుత పరిస్థితుల్లో రష్యానుంచి చమురు కొనుగోలు ఆపేపరిస్థితి తలెత్తదు.రష్యాతో భారత్ వ్యాపార వాణిజ్య సంబంధాలు పెంచుకుంటే భారత్‌కు తన అవసరమేమీ ఉండదనే ధోరణిలో రష్యా, భారత్‌ల మధ్య సాన్నిహిత్యాన్ని తగ్గిం చాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 'మిత్ర బేధం' వ్యూ హాన్ని పన్నారు. పైగా మోడీ తనతో ఎప్పుడు, ఎక్కడ, ఎలాంటి సంద ర్భంలో 'రష్యాతో చమురు కటీఫ్' అన్నా రో చెప్పలేకపోతున్నారు. ఏదో అస్పష్టంగా కేవలం ఆయా దేశాల మధ్యవిబేధాలు కల్పించడానికే 'ఉత్తినే' అన్నమాట లుగా జనం కొట్టేస్తున్నారు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం కొన సాగడానికి భారత్ ఎలాంటి సహాయమూ అందించడం లేదు. పైగా ఉక్రెయిన్ యుద్ధం మొదల య్యాకనే కాగితం ఖరీదుపెరిగింది.దాని ప్రభావం భారత దేశం మీడియా మీద కూడా ఉంది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నారన్న కారణంతో భారత్ పై అమెరికా 25 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ పెంచింది కూడా. అయినా భారత్ మౌనంగానేఉంది. నిజానికి రష్యా నుంచి తక్కువ ధరకే భారత్ చమురు దిగుమతి చేసుకుంటోం ది. ఒపెక్ దేశాలు అమ్మే బ్రెంట్ క్రూడ్ కన్నా తక్కువ ధరలకేమనకు చమురు అందుతోంది. దాంతో ఈ చము రును భారతదేశ రిఫైనరీలు శుద్ధిచేసి మార్కెట్ రేట్లకు ఇతర దేశాలకు ఎగుమతి చేసి లబ్ధి పొందుతోందన్న విషయం అందరికీ తెలిసిందే. రష్యా క్రూడ్ రాయితీల కారణంగా భారత్ సాలీనా రూ.22వేల కోట్లమేర రాయి తీలు పొందుతోంది. ఒకానొక దశలో ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ఆపడానికి భారత్,చైనాల 100శాతం సుంకాల ఆంక్షల ద్వారా రష్యాను బలహీనపరచాలని,ఆ దేశ ఆర్థిక సంపత్తిపై దెబ్బకొట్టాలని ప్రయత్నిస్తోన్నమాట అక్షరాలా నిజం.నాటో దేశాలు సైతం రష్యా నుంచి చమురు ఉత్ప త్తులు, పలు రకాల ఇంధనాలను దిగుమతి చేసుకోవడం క్షమించరాని నేరమంటూ ట్రంప్ఏనాడో అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రంప్ వైఖరి,వాచాలతలను పూర్తిగా అధ్యయనం చేశాకనే అసలు విదేశీ పరాధీనతను తగ్గించుకోవాలని భారత ప్రధాని ఆ నినాదాన్ని చేపట్టారు. చమురు దిగు మతి, శుద్ధికేంద్రాల్లో శుద్ధి జరిగాక కొంతలాభంతో ఇతరు లకు అమ్మ డం ద్వారా లబ్ధి పొందుతున్న భారత్ రష్యా చమురు కొనుగోలు కోసం మరోదారి పడ్తుందనేది కల్ల. ఈ సందర్భంలో ట్రంప్ మోడీ పేరిట చెబుతున్న ఏవిష యమైనా, ఎలాంటి వ్యాఖ్యానమైనా ఆయన నోటంట చెబితే ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మనక్కర్లేదు.అంతేగాక ఏ దేశంతో వ్యాపార సంబంధాలు పెట్టుకోవాలో ఎవరితో పెట్టుకోకూ డదో నిర్దేశించగల శక్తి ఏ ఇతర దేశానికీలేదు. అలాంటి సందర్భాలను విశ్లేషించుకోగలిగితే అంతర్జాతీయ స్థాయిలోవిధాన నిర్ణయం చేయగలస్థితి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికే ఉంటుంది. రష్యా నుంచి ప్రతిరోజు 17లక్షల బ్యారెళ్ల ముడి చమురును దిగుమతి చేసుకుం టోంది. ఆ మధ్య ఉక్రెయిన్ వార్‌లో చమురు శుద్ధికర్మా గారాలు దెబ్బతిన్నప్పుడు మాత్రమే చమురు సరఫరా తగ్గింది. భారత్ కూడా ప్రత్యామ్నాయాల కోసం ఎదురు చూసింది. అంతే తప్ప రష్యానుంచి చమురు దిగుమతి ఆపే ప్రసక్తేలేదని భారత్ ఏనాడో స్పష్టంచేసింది.అయినా ట్రంప్ భారత్, రష్యాల మధ్యవిబేధాలు సృష్టించేందుకే ఇలాంటి వ్యూహంతో సమస్యను తీవ్రతరం చేస్తున్నారు. కేవలం భారత్ ఇంధన అవసరాలకు మాత్రమే చమురు కొనుగోలు చేస్తున్నామని ఎన్నోసార్లు భారత్ చెప్పజూసినా అమెరికా వినే పరిస్థితి లేదు. ఇంతకుముందు చమురు దిగుమతులుతగ్గి సంక్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు కూడా వెనిజులా, ఇరాన్‌ల నుంచి చమురు కొనుగోలు చేయాలని తలపెట్టినప్పుడు భారత్‌కు అమరికా ఎలాంటి చేయూతనంద్విలేదు. పైగా రష్యా నుంచి చమురు దిగు మతులు ఆపేయాలని ఒత్తిడిచేయడం అమెరికా అవివేకా న్ని తెలుపుతోంది.రష్యాతో మనది చిరకాల మైత్రి అని తెలిసినా అమెరికా భారత్‌పై ఒత్తిడి చేయడం పరోక్షంగా ఇతరదేశాల మధ్య భారత్ ప్రతిష్టను ప్రధాని మోడీ గౌర వాన్ని మసకబార్చేందుకు చేసేప్రయత్నంగాకనపడుతోంది. ఒకపక్క అమెరికా భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునే చర్చలు సాగుతుండగా మరోపక్క ట్రంప్

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



స్వామి వివేకానంద

మానవజాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు. కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం ఎవరూ చూడరు.



లియో టాల్‌స్టాయ్

## ప్రజావాక్కు



### అన్నీ అబద్ధాలే

ఇది మూడు దశాబ్దాలుగా ఇంకా కొలిక్కి రాని అంతులేని కథ, వ్యథ. అన్ని పార్టీల ప్రభుత్వాలు ఈ పెన్షనర్లను సమాజంలోని వ్యక్తులుగాఏనాడుపరిగణించలేదు. 2014 లో బి.జె.పి. పార్టీ కనీస పెన్షను మూడువేలు చేస్తామని వాగ్దానం చేసి పదవిలోకి వచ్చింది. గుప్పెడు కమిటీలు, డజన్ల పార్లమెంటు సభ్యులు, కనీస పెన్షన్ను పెంచమని అనేకసార్లు కేంద్రప్రభుత్వానికి విన్నపం చేస్తూనే ఉన్నారు.అక్టోబరు 13వ తేదీన ఢిల్లీలో జరిగిన సెంట్రల్ బోర్డు ట్రస్టు సమావేశంలో కచ్చితంగా కనీస పెన్షను నిర్ణయం జరుగుతుందని ఆశించడం జరిగింది. నేషనల్ ఏజిటేషన్ కమిటీ వారు కేంద్రకార్మికమంత్రి మన్సుఖ్ మాండవియా ని ఎప్పుడుకలసి అడిగినా ఆయనదగ్గర ఒకే సమాధానం సిద్ధంగా ఉంటుంది. అదేమంటే మీ సమస్య మా దగ్గర యాక్టీవ్ కన్సిడరేషన్‌లో ఉందని. అన్నీ అబద్ధాలే.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### యూరియా ఉత్పత్తి పునరుద్ధరణ

**రామగుండం** ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌లో యూరియా ఉత్పత్తి తిరిగి ప్రారంభమవడం వ్యవసాయ, పారిశ్రామికరంగాలకు శుభవార్తగా చెప్పుకోవచ్చు. ఉత్పత్తి నిలిచినకాలంలో రైతులు, ఎరువుల పంపిణీదారులు తీవ్ర ఆందోళనకుగురయ్యారు.యూరియా సరఫరాలోపం కారణంగా పంటల సాగుపనులకు అంతరాయం కలిగే ప్రమాదంతలెత్తింది.ఇప్పుడుఉత్పత్తి పునరుద్ధరణతో యూరియా అందుబాటులోకి రావడం రైతులకు నిజమైన ఊరట కలిగించింది.పునరుద్ధరణ దేశీయఎరువులఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా ఒక ప్రధాన అడుగుగా నిలిచింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### బదలీ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలి

**ఆంధ్రప్రదేశ్** మోడల్‌స్కూల్స్‌లోపనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు,టీజీటీలబదలీలను నిర్వహించిన వారికి వెంటనే పోస్లింట్ ఇవ్వాలి.పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడివారిన అక్కడే ఉంచినట్లయితే బదలీలు వృధా అవుతాయి. కొంత మందికి పోస్టింగ్ ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం బాధాకరం. మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికైనా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. వెంటనే పోస్టింగ్ కల్పించాలి.

-టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

### అనుమతి లేని ప్లాంట్లను సీజ్ చేయాలి

**ప్రస్తుత** కాలంలో స్వచ్ఛమైన తాగునీరు ఆరోగ్యానికి మౌలిక అవసరం.అయితే ఇటీవల రెండుతెలుగురాష్ట్రాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్లు పెరిగిపోవడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారింది. కనీస పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకుండానే ఈ ప్లాంట్లు సాధారణ లేదా మురికినీటిని క్లోరిన్, రసాయనాలుకలిపి ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఈనీటిలో బ్యాక్టీరియా,వైరస్‌లు, భారీ లోహాలు ఉండే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో ప్రజలు టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు వంటివ్యాధులతోబాధపడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు అత్యంత ప్రభావితమవుతున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలనే దురాశ, ప్రభుత్వ తనిఖీలలో లోపాలు, ప్రజల్లో అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల ఈ వ్యాపారం వేగంగా విస్తరించింది. నకిలీ నీరు తక్కువ ధరకు లభించడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు దీనికి బలవుతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలుతీసుకోవాలి.అనుమతిలేని ప్లాంట్లనుతక్షణమే సీజ్ చేయడం, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దేశ సమైక్యత అవసరం

**లద్దాక్** తన స్వయం నిర్ణయం తీసుకునే విధంగాఉండాలి. తన రాజకీయ నిర్ణయం తీసుకునే విధంగా ఉండాలి. తన అభివృద్ధి ప్రణాళికలు తానే రూపొందించుకోవాలి.అప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుంది. సమానత్వ అభివృద్ధి సాధ్యం అవుతుంది.వాళ్లుకూడా అదేకోరుకుంటున్నారు. కేంద్రీకృత ప్రణాళిక అమలు కాకూడదు, వికేంద్రీకృత ప్రణాళికలు వారు కోరుకుంటున్నారు. అయితే ఒకటి దేశ సమైక్యత సమగ్రతకు భంగం కలుగని రీతిలో వారు అభివృద్ధి కావాలె అప్పుడే శాంతియుత ప్రజాస్వామిక లద్దాక్ సాధ్యం అవుతుంది.

- భారత అవినాష్,జనగామ

### మద్యాన్ని నిషేధించాలి

**ఇటీవల** ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చే జనం ఆ మార్గం గుండా వస్తారు. మద్యం సేవకులుమోతాదుఎక్కువై ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు.కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా దుకాణదార్లు ఏమి చేయలేకపోతున్నారు.

-బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విత్తన పరాధీనత నుంచి బయటపడలేమా?

***విత్తన ఒడంబడికలో ప్రతిపాదించిన సవరణ ప్రతిపాదనలు రైతుల హక్కులను, ఆయా దేశాల విత్తన సార్వభౌమత్వాన్నిహరించి, విత్తనాలపై పూర్తిగా బహుళ జాతి సంస్థల ఆధిపత్యం ఏర్పడేందుకేనని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. దేశాల సాంప్రదాయ విత్తనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. బహుళజాతి సంస్థల విత్త నాలనే అధిక ధరలకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో పత్తి విత్తనాలను మోన్శాంటో అధిక ధరలకు అమ్ముతున్న అనుభవం ఉంది. విత్తన ఒడంబడికలో చేయనున్న సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, వేలాది సంవత్సరాలుగా విత్తనాలపై సార్వభౌమాధికారం కలిగిన దేశాలు, రైతులు ఆ విత్తనాలపై హక్కును కోల్పోతారు. విత్తన పరాధీనత ఏర్పడుతుంది. రైతుల విత్తన హక్కులను హరించే అంతర్జాతీయ విత్తన ఒడంబడికను, దానికి తలపెట్టిన సవరణలను ఉపసంహరించాలని అన్ని దేశాల రైతాంగం తక్షణ కర్తవ్యం ఉద్యమించటమే.***

బొల్లిముంతసాంబశివరావు

అంతర్జాతీయ విత్తన ఒడంబడికకు 2025 నవంబర్ 24 నుంచి 29 వరకు పెరూ దేశంలోని లిమాలో జరగనున్న 11వ పాలకమండలి సమావేశంలో వర్కింగ్ గ్రూపు ప్రతిపాదించే సవరణ ముసాయిదాపై చర్చ జరగనుంది. ఈ సవరణలను ప్రపంచ రైతుకూటమి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒక దేశం వ్యవసాయ వారసత్వాన్ని లేదా జన్యుపరమైన వనరులను ఇతరదేశాలకు ఇచ్చిపుచ్చుకోవటానికి ఎటువంటి నియమనిబంధనలు పాటించాలో నిర్ణయించేందుకు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ )అంతర్జాతీయ ఒడంబడికను 2002లో కుదిర్చింది. దాని పేరే యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ట్రీటీ ఆన్ ప్లాంట్ జనటిక్ రిసోర్సెస్ ఫర్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్. ఈ ఒడంబడికపై భారత్ సహా 154 దేశాలు సంతకాలు చేశాయి. 2004 నుంచి ఈ ఒడంబడిక అమల్లోకి వచ్చింది. దీన్ని సభ్యదేశాలన్నీ విధిగా పాటించాలి. దీని ప్రభావం వారసత్వ మేధా హక్కులపై గణనీయంగా ఉంటుంది. 64 రకాల విత్తనాలు, మొక్కలు, వంగడాలు దీని పరిధిలోకి వస్తాయి. ప్రపంచంలో ఈపంటలకు సంబంధించిన 70లక్షలకు పైగా విత్తనాల నమూనాలు అంతర్జాతీయ స్థాయిలో విత్తన నిధుల్లో అందుబాటులోకి వచ్చాయి. ఈ విత్తనాలను ఉపయోగించుకుని సరికొత్త వంగడాల తయారీపై 28 వేలకు పైగా విత్తన సంస్థలు పరిశోధనలు చేస్తున్నాయి. వీటిల్లో బేయర్, కోర్టెవా, సిజెంటా, బిఎఎస్ఎఫ్ఎమ్ కంపెనీలు విత్తన రంగంపై ఆధిపత్యం చలాయిస్తున్నాయి. విత్తనం ప్రకృతి మనుగడకు, ఆహార భద్రతకు, వ్యవసాయానికి, విత్తనంపై రైతుల సాంప్రదాయ పారంపర్య హక్కులకు మూలాధారం. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో ప్రత్యేక విత్తనాలు, వంగడాలు ఉన్నాయి. స్వతంత్రమైన దేశంలో అనాధిగా ఉన్న విత్తనాలు, మొక్కలు, వంగడాలు వాటి జన్యవనరులు ఆ దేశం సొత్తు. వేలాది సంవత్సరాలుగా వీటిని సాగు చేస్తూ, తమ పొలాల్లో సేద్యానికి, ఇతర రైతులతో పంచుకుంటూ జీవనం సాగిస్తున్న రైతాంగం సొత్తు విత్తనం. ఐక్యరాజ్యసమితిలో పెట్టుబడిదారీ దేశాల ఆధిపత్యమే కొనసాగుతున్నది. అమెరికా, యూరోపియన్ దేశాలు ఐక్యరాజ్యసమితిని శాసిస్తున్నాయి. ఫలితంగా అది తీసుకునే నిర్ణయాలు పెట్టుబడిదారీ దేశాల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. దాని నేతృత్వంలో కుదిరిన విత్తన ఒడంబడిక కూడా అందుకు మినహాయింపు కాదు.



ఈ ఒప్పందం పెట్టుబడిదారీ దేశాల బహుళజాతి విత్తన సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పే విధంగా ఉంది. వెనకబడిన దేశాల విత్తన జన్యువులను సేకరించి తమవద్ద ఉన్న టెక్నాలజీతో అభివృద్ధి చేసిన విత్తనంపై బహుళజాతి సంస్థలుపేటెంట్ హక్కులు పొంది, వాటి అనుమతి లేకుండా ఏ దేశ రైతులు ఉపయోగించినా నేరంగా పేర్కొన్నాయి. తమ విత్తన జన్యువుల ద్వారా తయారు చేసిన విత్తనాలను వెనుకబడిన దేశాలు ఉపయోగించుకునే హక్కును బహుళజాతి సంస్థల పేటెంట్ హక్కు హరిస్తుంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు ముందుకు తెచ్చిన ద్వైపాక్షి క పెట్టుబడి ఒప్పందాలు, విత్త నాలపై మేధోసంపత్తి అనే దాన్ని రక్షి ంచడానికి అనేక నిబం ధనలను కలిగి ఉన్నాయి. అటువంటి పెట్టుబడులను స్వాధీ నం చేసుకుంటే లేదా జాతీయం చేస్తే లేదా వాటి నుండి ఆశించిన లాభాలు ప్రమాదంలో పడితే అప్పుడు ఆదేశాలకు చెందిన విత్తన సంస్థలు పెట్టుబడి ఉన్న దేశాలపై కోర్టులో దావా వేయవచ్చు. దీన్ని గమనిస్తే అంతర్జాతీయ విత్తన ఒడంబడిక బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసమే అన్న వాస్తవం వెల్లడి అయ్యింది. ఇంత ప్రమాదకరమైన బహుళజాతి సంస్థల విత్తన వ్యాపారాలకు భారత దేశ పాలకులతో పాటు అనేక దేశాల పాలకులు అనుమతించడం వారి రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒడంబడిక జరిగి 20 సంవత్సరాలు గడిచిన తర్వాత ఇప్పుడు సవరణల ప్రతిపాదనలు జరుగుతున్నాయి. ఈ సవరణ ప్రతిపాదనలు రైతాంగ హక్కులకు భంగం కలిగించేవిగా ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా రైతు సంఘాలు, రైతాంగం వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న 64 విత్తనాలతో పాటు ఇతర మొక్కల జన్యువులను కూడా చేర్చాలన్న ప్రతిపాదన సవరణల ముసాయిదాలో ఉందని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. విత్తన ఒడంబడికలో ప్రతిపాదించిన సవరణ ప్రతిపాదనలు రైతుల హక్కులను, ఆయా దేశాల విత్తన సార్వభౌమత్వాన్నిహరించి, విత్తనాలపై పూర్తిగా బహుళ జాతి సంస్థల ఆధిపత్యం ఏర్పడేందుకేనని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. దేశాల సాంప్రదాయ విత్తనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది.బహుళజాతి సంస్థల విత్తనాలనే అధిక ధరలకు ప్రతి సంవత్సరం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో పత్తి విత్తనాలను మోన్శాంటో అధిక ధరలకు అమ్ముతున్న అనుభవం ఉంది. విత్తన ఒడంబడికలో చేయనున్న సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే, వేలాది సంవత్సరాలుగా విత్తనాలపై సార్వభౌమాధికారం కలిగిన దేశాలు, రైతులు ఆ విత్తనాలపై హక్కును కోల్పోతారు.విత్తన పరాధీనత ఏర్పడుతుంది. రైతుల విత్తన హక్కులను హరించే అంతర్జాతీయ విత్తన ఒడంబడికను, దానికి తలపెట్టిన సవరణలను ఉపసంహరించాలని అన్ని

# పేద విద్యార్థులకు వరంగా 'విద్యాశక్తి'

వి.వి. రమణ

భారత సమాజంలో అన్ని వర్గాల వారికి ఏ విధమైన తారతమ్యాలు లేకుండా విద్యావకాశాలను అందించాలన్నారు మన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి అయినాఅబుల్ కలాం ఆజాద్. ఆ విధంగానే అందరికి సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అభ్యసించేందుకు 'విద్యా శక్తి' అనే రూపంలో మార్గాన్ని వేసింది మన రాష్ట్ర విద్యాశాఖ. విద్యాశాఖ చేపడుతున్న మార్పులలో భాగంగా రెండు ముఖ్య విషయాలను గమనించవచ్చు. అందులో ఒకటి 'విద్యా శక్తి' రూపంలో సమాన విద్య. ఇక్కడ గమనించగల సమాన విద్య అనగా పట్టణాలకు దగ్గర ఉన్నవారు లేదా ధనం ఉన్నవారు నీట్,జేఈఈ, ఎంసెట్ లాంటి కోచింగ్స్‌కు వెళ్లి తమ జీవిత లక్ష్యమైన ఉన్నత విద్యకు మార్గాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. మరి అలాంటి వారితో పాటు పేద విద్యార్థులు, గ్రామీణ ప్రాంత విద్యార్థులను వారితో సమానం చేయు ఉద్దేశంతో అలానే వారి ఉన్నత విద్యకు మార్గం అందించేందుకు అవే నీట్, జేఈఈ, ఎంసెట్ లాంటి కోచింగ్స్‌ను ప్రభుత్వ పాఠశాల కళాశాలలు అయినా ఏపీమోడల్ స్కూల్స్,ప్లస్ టు స్కూల్స్ లాంటి వాటిలో చదువుతున్న విద్యార్థులకు విద్యాశక్తి రూ పంలో ఉన్నత విద్యను చేరువ చేయడం చేస్తుంది విద్యా శాఖ. రెండవ విషయాన్ని పరిశీలిస్తే ఇదే విద్యాశక్తిని ఆసరా చేసుకుని ఉన్నత విద్యను అందుకోవడం తద్వారా పేద విద్యార్థులు నవీన తరగతులైన టెక్నికల్ ఎడ్యుకేషన్ అంది పుచ్చుకొని వారి కలలను సాకారం చేసుకొనుటకు అవకాశం ఉన్నదనిపిస్తుంది ఇది చూసేవారికి. అయితే ఇలా విద్యాశక్తి ద్వారా ఉన్నత విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో నీట్, జేఈఈ, ఎంసెట్‌లకు కోచింగ్ తరగతులు ప్రారంభించినట్లు పబ్లిసిటీ లేకపోవుట వలన కొంతమంది విద్యార్థులకు ఇది మంచి అవకాశం అనే అవగాహన లేకపోవడం లాంటి పరిస్థితులు ఉండకుండా జాగ్రత్త పడాలని విద్యావేత్తలు అభిప్రాయాలు వ్యక్తపరచవలసిన పరిస్థితి ఎదురవుతున్నాయి. గత సంవత్సరంలో విద్యాశక్తి ద్వారా సుమారుగా 1800 మంది విద్యార్థులకు మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ల ద్వారా ఆన్లైన్ కోచింగ్ అందించగా అది ఆశానుసరించి ఈ విద్యా సంవత్సరం మొదటి నుండే ఏపీ మోడల్ స్కూల్స్ ప్లస్ టు స్కూల్స్ లాంటి వాటిలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఎంసెట్, నీట్,జెఇఇలాంటి కోచింగ్స్‌ను అందించేందుకు ఇంటర్ మొదటి సంవత్సరం నుండే కోచింగ్ క్లాస్‌లను ఆన్లైన్,ఆఫ్లైన్ ద్వారా ప్రారంభించడం అనే నిర్ణయం విద్యాశాఖ తెచ్చిన సంస్కరణలో ఇదొక గొప్ప మైలురాయి అనే విషయాన్ని ఘంటాపథంగా చెప్పవచ్చునే అభిప్రాయం కలుగుతుంది నేటి సమాజానికి. మన భవిష్యత్తు తరాలైన నేటి విద్యార్థులు దీనిని ఉపయోగించుకునేందుకు, ఈపరిస్థితులు అనుకూలంగా ఉండేందుకు



వీటిపై పర్యవేక్షణను సైతం విద్యాశాఖ వారు టాప్ ప్రయారిటీ ఇవ్వడం చూస్తే ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉండవచ్చనే అభిప్రాయం కలగక మానదు ఇది చూసేవారికి. విద్యా సౌకర్యాల కల్పనలో ప్రాంతీయ అసమానతలను సవరించాలి.గ్రామీణ, ఇతర వెనుకబడిన ప్రాంతాలలోమంచి విద్యా అవకాశాలు కల్పించాలని జాతీయ విద్యా విధానం నొక్కి చెప్పింది. తదణుగుణంగా విద్యాశక్తి ద్వారా పట్టణ ప్రాంత విద్యార్థులకు ఏ విధంగా అయితే ఉన్నత విద్యా అవకాశాలకు కోచింగ్ అందుబాటులో ఉన్నదో అదే మాదిరిగా గ్రామీణ విద్యార్థులకు నీట్,జెఇఇ, ఎంసెట్ లాంటి కోచింగ్స్ అందుబాటులోకి తెచ్చింది మన రాష్ట్ర విద్యా కార్యక్రమమైన విద్యాశక్తి. అందుకనే ఇది జాతీయ విద్యా విధానం ఆశయాన్ని సైతం నెరవేరుస్తున్నట్లుగా ఉన్నదని అభిప్రాయం కలుగుతుంది నేటి సామాజికవేత్తలకు.మానసిక వికాసం, స్వేచ్ఛాయుత ఆలోచనలను పెంపొందించేందుకు యువకులను ఉన్నత విద్యను అభ్యసించవలసినదిగా 'మహానాయకుడైన బిఆర్ అంబేద్కర్' నొక్కి ఒక్కాణించారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ పేదవిద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన విద్యాశక్తి ద్వారా వివిధ రకాల కొచ్చింగ్స్ ను అందించడం ద్వారా అది ఉన్నత విద్య చదివేందుకు యువతకు బాటలు వేసినట్లుగా ఉన్నదని భావించడానికి అవకాశం ఉన్నదని చెప్పేందుకు ఎటువంటి అతిశయోక్తి లేదనే అభిప్రాయం కలుగుతుంది. మరో కోణంలో కూడా మనం విద్యాశక్తిని పరిశీలించినట్లయితే ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే స్లో లర్నర్స్ ఉంటున్నారో వారి కోసం ప్రత్యేక దృష్టి సారించేందుకు విద్యాశాఖ తగు ప్రణాళికలను రచించింది. దీనిని అనుసరించి కొంత సమయం ఉపాధ్యాయులు స్లో లెర్నర్స్‌పై స్పెషల్ ఫోకస్ చేయవలసి ఉంటుంది. అలాంటి విద్యార్థులలో ఉన్న ఆత్మన్యూనతా భావనను ఉపాధ్యాయులు తగ్గించి వారిని తగువిధంగా ప్రోత్సహించేందుకు సమాయత్తం అవుతున్నారు. దీనిద్వారా వెనకబాటులో ఉన్న విద్యార్థులు సైతం రాబోవు రోజులలో ముందు వరుసలలో ఉండేందుకు అవకాశం కలదని విశ్వసించవచ్చు. పేద విద్యార్థులకు వరంగా భావిస్తున్న ఈ విద్యాశక్తి కార్యక్రమాలను విద్యాశాఖ సూక్ష్మంగా గమనించేందుకు తగు ప్రణాళికలను సైతం సిద్ధం చేసిందనే భావించాలి. సమాజానికి ఉపయోగపడే ఎన్ని కార్యక్రమాలైనా పర్యవేక్షణలేకపోతే దాని స్థితిగతులు అర్థం కాని విధంగా ఉంటుంది.నేడు మన విద్యావ్యవస్థలో వచ్చిన కొన్నిమార్పుల దృష్ట్యా అవి ఎంత వరకు ఆశించిన ఫలితాలను అందుకుంటున్నాయో అనే విషయాన్ని గమనించుకునే ఉద్దేశంతో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయిలలో అకడమిక్ ఫార్మ్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ఫారమ్స్ క్రిందిస్థాయి పాఠశాలల వరకు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను సావధానంగా పరిష్కరిస్తూ తగినవిధంగా ఫలితాలను రాబట్టేందుకు తగిన సూచనలను చేయటానికి పూనుకుంటుంది. అంతేకాకుండా మారిన విద్యా విధానాలు, అమలు తీరుతెన్నులను పరిశీలించి వాటి బలోపేతానికి కృషి చేసేందుకు గ్రేడింగ్ విధానాలు పెంచేందుకు తగు ప్రణాళికలతో ముందుకువెళ్లేందుకు ఈఅకాడమిక్‌ఫార్మ్స్

# టపాసుల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ)టపాకాయలు వాడినట్లు ఆధారాలున్నాయి. దాన్ని చైనా భాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కనిపెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్‌పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పొటాషియం నైట్రేట్‌ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464 డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించి వుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70శాతం శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవుతున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16సం.లోపు వారు 30మంది వున్నారు. అందులో 90శాతం మంది ఆడపిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్నివున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేకపోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాక్టరీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయపడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగివుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాటకూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాటకూడదు.కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడుతున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్త పోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో



చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్లుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చకూడదు.ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చ డం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటి పై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్‌లను వాడి టపాకాయలను వెలిగించకూడదు. శానిటైజర్‌లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్‌లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండుగడ్డి, పూరిగుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చకూడదు.టపాకాయలను కాల్చివాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకరపువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గర ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరుపోయరాదు. తర్వాత ధారగా పోయాలి. లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. ఇది చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించడానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టుకట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి. టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావరణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు.వెలుగులు నింపే దీపాలతో దీపావళి చేసు

# 25 మందితో ఎంఐఎం జాబితా



## ఇద్దరు హిందువులకు అవకాశం

## సివాన్ నుంచి క్రికెటర్ కైఫ్ పోటీ



### బీహార్‌లో ఇంకా 'సర్దుబాట్ల' లోనే కూటములు


**పాట్నా, అక్టోబరు 19:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి ఆదివారంనాడు 25మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో ముస్లిమేతరులు ఉన్నారు. టీమిండియా మాజీ క్రికెటర్‌కు మజ్లిస్ టికెటిచ్చింది. ఎంఐఎంకు ఉన్న ఏకైక ఎమ్మెల్యే అఖ్తరుల్ ఇమాన్ పేరు కూడా జాబితాలో ఉంది. ఎఐఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ కథనం ప్రకారం, ముస్లిం జనాభా అధికంగా ఉన్న సీమాంచల్ రీజియన్‌పై ప్రధానంగా ఫోకస్ పెట్టింది. భారత మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ 'సివాన్' నుంచి పోటీ చేస్తున్నారు. గయ దక్షిణ-మధ్య జిల్లాలోని రిజర్వ్ సీటు సికంద్రా నుండి మనోజ్‌కుమార్ దాస్‌ను ఎంఐఎం నిలబెట్టింది. ఇక్కడ ఎన్‌డిఎ తరఫున, సిట్టింగ్ ఎమ్మెల్యే హెచ్ఎం అధినేత జితిన్ రామ్ మాంఝీ తనయుడు ప్రఫుల్ కుమార్ మాంఝీ బరిలో ఉన్నాడు. నేపాల్ సరిహద్దులోని తూర్పు చంపారన్ నియోజకవర్గం నుంచి రాణా రంజీత్‌సింగ్‌కు ఎంఐఎం బరిలోకి దించింది. మాజీ మంత్రి, మధుబన్ సిట్టింగ్ ఎమ్మెల్యే బిజెపినేత రానా రణ్‌ధీర్‌సింగ్ సోదరుడు కావడం విశేషం. గత ఎన్నికల్లో 19 స్థానాల్లో పోటీచేసి 5 సీట్లు గెలిచింది. అయితే, తదనంతర రాజకీయపరిణామాలతో నలుగురు ఎమ్మెల్యేలు ఆర్‌జెడిలో చేరిపోయిన విషయం తెలిసిందే.

**జెఎంఎం ఒంటరిగానే బరిలోకి**

మహాఘట్ బంధన్‌లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కిరాలేదు. కూటమిలోని భాగస్వామ్య పార్టీ జెఎంఎం ఈసారి ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య తెలిపారు. ఆరు స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. జార్ఖండ్ సరిహద్దులోని ప్రాంతాలపైనే జెఎంఎం ప్రధానంగా దృష్టి సారించింది. చకాయ్, ధామ్దహా, కటోరియా(ఎస్‌టి), పిర్‌పెయింటి, మణిహారి(ఎస్‌టి), జముయి స్థానాల్లో జెఎంఎం పోటీ చేయాలని నిర్ణయించినట్లు సుప్రియో భట్టాచార్య వివరించారు.

**24 నుంచి ప్రధాని మోడీ ప్రచారం**

బీహార్ ఎన్నికల్లో ఎన్‌డియే అభ్యర్థుల తరఫున ఈ నెల 24 నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రచారంచేయనున్నారు. సమస్టిపూర్ నుంచి మోడీ ఎన్నికల ప్రచారం శ్రీకారం చుట్టనున్నారని బిజెపి బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్ తెలిపారు. ఆతర్వాత బెగుసరాయ్‌లో మరో ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొంటారని, ఈ నెలాఖరులోపు నాలుగు కంటే ఎక్కువ ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి పాల్గొంటారని దిలీప్ జైశ్వాల్ వివరించారు. దాదాపు 25 ప్రచార సభల్లో మోడీ పాల్గొనేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. నితీశ్‌కుమారే ఎన్‌డియేముఖ్యమంత్రిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నామని కేంద్రమంత్రిగిరిరాజ్‌సింగ్ తెలిపారు.



## రష్యా కీలక గ్యాస్ ప్లాంట్‌పై
# ఉక్రెయిన్ దాడి!

**మాస్కో, అక్టోబరు 19:** రష్యాలోని ఓరెన్‌బర్గ్ ప్రాంతంలోని అతిపెద్ద గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. కీవ్‌కు తూర్పువైపు 1,700 కిలోమీటర్ల దూరం చొచ్చుకొచ్చి మరీ ఈ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి దాడుల శక్తిని గణనీయంగా పెంచుకొందనడానికి ఈ దాడి ఉదాహరణగా నిలిచింది. ఈ దాడి కారణంగా ప్లాంట్లలోని ఓ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వీటిని అదుపులోకి తెచ్చినట్లు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. దాడి చోటుచేసుకున్న ప్రదేశం జనావాసాలకు అతి దగ్గరగా ఉందని చెప్పారు. రష్యాలోని సుదూర ప్రాంతాల్లో కూడా ఉక్రెయిన్ దళాలు డ్రోన్లు దాడులు చేస్తున్నాయి. గత నెల దాదాపు 2,000కిలోమీటర్ల మేరకు లోపలకు చొచ్చుకొచ్చి దాడికి తెగబడ్డ ఘటనలున్నాయి. రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ఇది సవాలుగా మారింది. సైబీరియా, ఊరల్ పర్వతాల్లో చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొంటున్నాయి. తాజా సమర రీజియన్‌లో కూడా డ్రోన్‌దాడి జరిగినట్లు తెలుస్తోంది. అయితే స్థానికులు మాత్రం ఇది చమురు రిఫైనరీని లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతున్నారు. కానీ, ఈ దాడిపై గవర్నర్ మాత్రం ఎటువంటి సమాచారం వెల్లడించలేదు.



## సిఎం రేఖాగుప్తాపై దాడికేసులో 400 పేజీల ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీముఖ్యమంత్రి రేఖాగుప్తాపై దాడికి పాల్పడిన సంఘటనలో ఢిల్లీపోలీసులు సకారియా రాజేష్‌భాయ్ ఖీమీజ్జ భాయ్ అనే నిందితుడిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేసారు. సుమారు 400 పేజీలకుపైగా ఈ ఛార్జిషీటు దాఖలయింది. రాజేష్‌తోపాటు ఆతడి మిత్రుడు సయ్యద్ తహ్సీన్‌అజాపైనా వివిధ అభియోగాలకింద ఈ ఛార్జిషీటు దాఖలు చేసారు. వీధికుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను సమర్థించారన్న కారణంతో ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై నిందితుడు ఆగ్రహంతో ఉన్నాడని ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. 40మందికిపైగాసాక్షుల వాంగ్మూలాలను అందులో పొందుపరిచినట్లు తెలుస్తోంది. ఈ ఛార్జిషీటును పరిగణనలోనికి తీసుకున్న కోర్టువిచారణను ఈనెల30కి వాయిదా వేసింది.

# కాల్పుల విరమణకు పాక్, అఫ్ఘాన్ అంగీకారం

## ఫలించిన దోహా శాంతి చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** అఫ్ఘానిస్థాన్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు తెరపడింది. ఇరు మధ్య జరిగిన శాంతి చర్చలు ఫలించాయి. ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో దోహా వేదికగా జరిగిన చర్చల్లో తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈమేరకు ఖతార్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దఫాలుగా జరిగిన ఈ చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చల్లో ఇరుదేశాలకు చెందిన రక్షణ మంత్రులు పాల్గొన్నారు. కాగా, ఇరు దేశాల మధ్య కుదిరిన 48 గంటల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ అఫ్ఘనిస్థాన్‌పై పాక్ శుక్రవారం అర్ధరాత్రి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు స్థానిక క్రికెటర్లు సహా 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పాక్ భద్రతాధికారులు కూడా ధ్రువీకరించారు. అయితే, తాము చేసిన ఈ దాడుల్లో డజన్ల మంది సాయుధ దళాల సిబ్బంది మరణించారని, పౌరులెవరూ ప్రాణాలు కోల్పోలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో పాకిస్థాన్, శ్రీలంకతో జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పక్తికా ప్రావిన్సులోని జిల్లాలపై పాక్ వైమానిక దాడులకు దిగినట్టు అధికారులు తెలిపారు. పాక్ దాడుల్లో మరణించిన ముగ్గురు క్రికెటర్లను కబీర్, సిబ్‌ఘతుల్లా, హరూన్‌గా గుర్తించారు. వీరు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కోసం ప్రొవిన్షియల్ రాజధాని అయిన షరానాకు వెళ్లి తిరిగి ఉర్గున్ జిల్లాలోని తమ ఇంటికి చేరుకోగా పాక్ దాడుల్లో మరణించారు. ఈ దాడుల్లో మరో ఐదుగురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. తాజా ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## కోట్లాది రూపాయలు చెల్లించి యువతిని పెళ్లాడిన తాత!



**జకార్తా, అక్టోబరు 19:** సాధారణంగా పెళ్లికి వయసులో సంబంధం లేదంటుంటారు. అలాంటి వివాహాలను కూడా మనం చాలా చూశాం. ఇదే క్రమంలో టార్మాన్ అనే 74 యేళ్ల వ్యక్తి తన కంటే 50 యేళ్లు చిన్నదైన యువతిని పెళ్లాడాడు. అయితే, ఈ పెళ్లి కోసం ఆ యువతికి ఆ వ్యక్తి ఏకంగా రూ. 2కోట్ల కన్యాశుల్కం (ఎదురు కట్నం) చెల్లించాడు. ఇండొనేసియాలో జరిగిన ఈ వివాహం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అసలేం జరిగిదంటే.. టార్మాన్ (74), అరికా (24)ల వివాహం తూర్పు జావా ప్రావిన్స్‌లోని పాసిటన్ రీజెన్సీలో ఈ నెల 1న జరిగింది. ఈ వివాహం చేసుకునేందుకు గాను టార్మాన్ ఆ యువతికి దాదాపు రూ. 2 కోట్లు చెల్లించాడు. అయితే ఫొటోగ్రాఫర్లకు మాత్రం డబ్బులు ఇవ్వకుండా తప్పించుకున్నారట. పెళ్లి అయిన తర్వాత తమకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుండా నవదంపతులు అదృశ్యమయ్యారని ఆ సంస్థ ఆరోపించింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. ఆ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. వధువుకు తొలుత రూ.60 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ, వివాహ వేడుక సమయంలో ఏకంగా రూ. 1.8 కోట్లు చెల్లించారట. ఇక పెళ్లికి వచ్చిన అతిథులకు కూడా కొంత డబ్బును రిటర్న్ గిఫ్ట్‌లుగా ఇచ్చారు. ఈ వేడుకలు ముగిసిన కొద్దిసేపటికే నవ దంపతులు అదృశ్యమ య్యారు. వారిని కాంటాక్ట్ అయ్యేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించగా టార్మాన్ వివాహం చర్చనీయాంశమైంది. ఇక, ఈ వివాహం వద్దంటూ ఆ యువతిని తాము ముందే హెచ్చరించామని వధువు తరఫు బంధువులు ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. అయిన ప్పటికీ ఆమె తమ మాటలను పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ వివాహంపై వస్తున్న కథనాలపై టార్మాన్ స్పందించారు. వధువుకు డబ్బు చెల్లించిన విషయం నిజమే నని ధ్రువీకరించారు. అయితే, విడిపోయా రంటూ వచ్చిన వార్తలను ఖండించారు. మేము కలిసే ఉన్నామని స్పష్టం చేశారు. ఇదే క్రమం లో వారు హనీమూన్‌కు వెళ్లారంటూ వధువు తరఫు కుటుంబం వెల్లడించింది. ఇక, ఆ సంస్థ చేసిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## తండ్రికి కొవిడ్19 సోకితే పుట్టబోయే పిల్లల మెదడు ఎదుగుదలలో లోపాలు

**మెల్‌బోర్న్, అక్టోబరు 19:** కరోనా మహమ్మారి మానవాళిపై చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. అయితే, ఈ వైరస్ ప్రభావం కేవలం సోకిన వ్యక్తికే పరిమితం కాదని, వారి తర్వాతి తరంపైనా పడొచ్చన్న ఒక కొత్త అధ్యయనం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గర్భధారణకు ముందు తండ్రికి కొవిడ్19 సోకితే, పుట్టబోయే పిల్లల మెదడు ఎదుగుదల, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఈ పరిశోధనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ అధ్యయన వివరాలను ప్రఖ్యాత సైన్స్ జర్నల్ నేచర్ కమ్యూనికేషన్స్ ప్రచురించింది. ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీకి చెందిన ఫ్లోరే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరో సైన్స్ పరిశోధకులు ఈ సంచలన అధ్యయనాన్ని నిర్వహించారు. వారి పరిశోధన ప్రకారం, కోవిడ్19కు కారణమయ్యే సార్స్‌కోవ్2 వైరస్, తండ్రి శుక్రకణాల్లో అణుస్థాయిలో మార్పులు తీసుకువస్తోందని తేలింది. ఈ మార్పుల కారణంగా, వారికి పుట్టే పిల్లల్లో ఆందోళన సంబంధిత ప్రవర్తనలు ఎక్కువగా కనిపించాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా, పరిశోధకులు మొదట మగ ఎలుకలకు కరోనా వైరస్ సోకేలా చేశారు. అవి పూర్తిగా కోలుకున్న తర్వాత, ఆరోగ్యంగా ఉన్న ఆడ ఎలుకలతో జత కట్టించారు. ఆశ్చర్యకరంగా, కరోనా బారినపడిన తండ్రి ఎలుకలకు పుట్టిన పిల్లలన్నింటిలోనూ అధిక స్థాయిలో ఆందోళన లక్షణాలు కనిపించాయి. ముఖ్యంగా, ఆడ పిల్ల ఎలుకల మెదడులోని హిప్పోక్యాంపస్ భాగంలో జన్యువుల పనితీరులో మార్పులు గుర్తించారు. జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, ఆందోళన వంటివాటిని నియంత్రించడంలో ఈ భాగం చాలా కీలకం. తండ్రి శుక్రకణాల్లోని కొన్ని ఆర్‌ఎన్‌ఏ అణువులను కరోనా వైరస్ మార్చేయడమే దీనికి కారణమని పరిశోధకులు తేల్చారు. ఈ ఆర్‌ఎన్‌ఏ అణువులు మెదడు అభివృద్ధికి సంబంధించిన జన్యువులను నియంత్రిస్తాయి. వీటిలో మార్పులు రావడం వల్ల పిల్లల నాడీ వ్యవస్థ ఎదుగుదలపై ప్రభావం పడుతోందని అధ్యయన సహ రచయిత్రి డాక్టర్ కరోలినా గూబర్ట్ తెలిపారు. పస్తుతానికి ఈ అధ్య యనం ఎలుకలపైనే జరిగినప్పటికీ, దీని ఫలితాలను తేలికగా తీసుకోలేమని పరిశోధక బృందానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ ఆంథోనీ హన్నన్ హెచ్చరించారు.

# లావ్రే మ్యూజియంలో నెపోలియన్ కాలంనాటి ఆభరణాలు చోరీ



**ప్యారిస్, అక్టోబరు 19:** ప్రపంచప్రఖ్యాత ప్యారిస్‌లోని లోవ్రే మ్యూజియంలో నెపోలియన్ కాలంనాటి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. కేవలం ఏడునిమిషాల్లోనే గ్యాస్ కట్టర్ల సాయంతో దొంగలు మ్యూజియంలోకి చొరబడి విలువైన వస్తువులు దొంగిలించుకునిపోయారు. ఆదివారం తెల్లవారుజామున ఈ దోపిడీ జరిగిందని ఫ్రాన్స్ మంత్రి రాచిడా దాతి వెల్లడించారు. మ్యూజియం సిబ్బంది ఎవరికీ గాయాలు కాలేదన్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున మ్యూజియం మూసివేసామన్నారు. ఒకవైపు మ్యూజియంలో నిర్మాణపనులు జరుగుతున్నాయని, దుండగులు అక్కడి నుంచే మ్యూజియంలోపలికి వచ్చారన్నారు. అనంతరం సరుకురవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారని, నెపోలియన్ కాలంనాటి వస్తువులు ఆభరణాలున్న గ్యాలరీ అద్దాలు పగలగొట్టి తొమ్మిది విలువైన వస్తువులు దోచుకునిపోయారని తెలిపారు. గతంలో కూడా అనేకమంది దుండగులు ఆర్ట్‌మ్యూజియంలో చోరీకి ప్రయత్నించారు. 1911లో మ్యూజియంలో లియోనార్డో డావిన్సీ మోనాలిసా చిత్రాన్ని మాజీ కార్మికుడు విన్సెంజో పెరుగ్గియా దొంగిలించాడు. రెండేళ్లపాటు విచారణ జరిపిన అధికారులు ఆతడినుంచి రికవరీచేసారు. 1983 లో మ్యూజియంనుంచి రెండు ప్రాచీన కవచాలు దొంగలించారు. నాలుగుదశాబ్దాల తర్వాత అధికారులు వాటిని గుర్తించారు. మెసపుటో నియా, ఈజిప్టుకు చెందిన అనేక వస్తువులు, వివిధ రాజ్యాలకు సంబంధించినచిత్రాలు, శిల్పాలు వంటివి ఈ మ్యూజియంలో ఉన్నాయి. మోనాలిసా, వీనస్ డిఇలో వింగ్డ్ విక్టరీ ఆఫ్ సమోత్రేస్, వైర్సెల్లెస్ డయానా వంటిప్రముఖ కుడ్యాలు ఇందులో ఉన్నాయి. సుమారు 30వేల మందికిపైగా ఈ మ్యూజియంను ప్రతినిత్యం సందర్శిస్తారు. 33వేలకుపైగా కళాకృతులు, కుడ్యచిత్రాలు, విలువైన ఆభరణాలు ఈ పురావస్తుశాలలో భద్రపరుస్తారు. దొంగిలించుకు పోయిన ఆభరణాలు వెలకట్టలేనివని దుండగులు హైడ్రాలిక్ నిచ్చెన సాయంతో అపోలో గ్యాలరీ లోకి వచ్చారని మంత్రి తెలిపారు. అపోలో గ్యాలరీ అంటేనే ఫ్రెంచ్ రాజుల ఆభరణాలు ఉంటాయి. లోపలికి డిస్క్ కట్టర్ ఉపయోగించి ప్రవేశించారు. మొత్తం ఆపరేషన్ కేవలం ఏడే ఏడు నిమిషాల్లో ముగించుకుని వెళ్లిపోయారు. అయితే దొంగిలించిన వాటిలో ఒక ఆభరణం బయట పడేసి ఉండటంతో దాన్నిబట్టి నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను దొంగిలించినట్లు తెలుస్తోంది.

# డొనెట్స్క్ మాకిస్తే యుద్ధం ఆపేస్తాం: ట్రంప్‌తో భేటీకి ముందు పుతిన్ డిమాండ్





**వాషింగ్టన్, అక్టోబరు 19:** ఉక్రెయిన్‌లోని కీలక ప్రాంతమైన దొనెట్స్క్‌ను 11ఏళ్లుగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్న రష్యా తాజాగా దీనిని తమకు అప్పగించి తీరాల్సిందేనని పట్టుబడుతోంది. అమెరికా అధ్యక్షుడు దొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్ మధ్య గత వారం జరిగిన సుదీర్ఘ ఫోన్‌కాల్ సంభాషణలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు వైట్‌హౌజ్ అధికారులు చెపుతున్నారు. ఇటీవల ఫోన్ కాల్‌లో పుతిన్ ఓ ప్రతిపాదనను ట్రంప్ ముందు ఉంచినట్లు తెలుస్తోంది. తమ సేనల ఆధీనంలో ఉన్న జపోరిజియా, ఖేర్సాన్ ఉక్రెయిన్‌కు అప్పజెప్పేందుకు పుతిన్ సానుకూలతను వ్యక్తం చేశారు. దీనికి ప్రతిగా దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు తేలింది. ఈప్రాంతం పారిశ్రామికంగా అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతం, అపారమైన ఖనిజవనరుల నిల్వలున్నాయి. అలాగే బొగ్గుగనులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంపై రష్యా ఎప్పటినుంచో ఫోకస్ పెంచింది. అయితే ఈ డిమాండ్‌పై ట్రంప్‌మౌనం వహించారని సమాచారం. అలా స్కాలో జరిగిన ట్రంప్‌పుతిన్ భేటీతో పోలిస్తే తాజాగా జరిగిన ఫోన్‌కాల్‌లో రష్యా కొంత మెత్తబడినట్లు తెలుస్తోంది. పుతిన్‌తో ఫోన్ కాల్ మాట్లాడిన అదే రోజు ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో కూడా ట్రంప్ భేటీ అయ్యారు. నాడు అమెరికా అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో మాత్రం పుతిన్ డిమాండ్లను ప్రస్తావించలేదు. పుతిన్ డిమాండ్లపై ఉక్రెయిన్, ఐరోపా సానుకూలంగా లేనట్లు తెలుస్తోందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఎటువంటి ప్రయోజనం లేకుండానే శరీరంలోని ఓ భాగాన్ని ఇచ్చేసినట్లు ఉందని నిపుణులు అభివర్ణించారు. అయితే ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదోవంతు భూభాగాన్ని రష్యా ఆక్రమించారు. ఇదిలా ఉండగా మరోవైపు ఉక్రెయిన్‌కు సరికొత్త ఆయుధాలు ఇచ్చే విషయంలోనూ అమెరికా ఆచితూచీ వ్యవహరిస్తోంది. తోమహాక్ క్రూజ్ క్షిపణులే లక్ష్యంగా అమెరికాకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి నిరాశ ఎదురైంది. దొనాల్డ్ ట్రంప్‌తో శుక్రవారం వాషింగ్టన్‌లో జరిపిన చర్చల్లో తోమహాక్ క్షిపణుల సరఫరాపై అమెరికా తరఫున ఎలాంటి హామీ లభించలేదు. రష్యా, ఉక్రెయిన్ దేశాలు వెంటనే యుద్ధం ఆపాలన్న ప్రకటనతోనే ట్రంప్ సరిపుచ్చారు. దాదాపు 2500కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం గల తోమహాక్‌లను తమకు అమెరికా సరఫరా చేస్తే రష్యా సైనిక లక్ష్యాలపై దాడి చేసి ఆ దేశాన్ని శాంతి ఒప్పందంపై సంతకం చేసేలా ఒత్తిడి తెస్తామని ఉక్రెయిన్ కొద్దికాలంగా చెబుతోంది. ఇటీవల జెలెన్‌స్కీతో ట్రంప్ మాట్లాడుతూ పుతిన్‌కు చివరి హెచ్చరిక ఇస్తానని పేర్కొన్నారు. పుతిన్ నిజంగా శాంతి చర్చలపై సీరియస్‌గా లేనట్లయితే, అమెరికా టొమాహాక్ దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రెయిన్‌కు ఇస్తుందని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ఇటీవల ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో జర్నలిస్టులతో మాట్లాడిన సందర్భంలో ఈ విషయాన్ని వెల్లడించారు. టొమాహాక్‌ల క్షిపణులు వారి వైపు దూసుకెళ్లాలని రష్యా కోరుకుంటుందని తాను అయితే అనుకోవడం లేదని చెప్పారు. ఒకవేళ ఇదే ఇది యుద్ధంలో కొత్త దశ అవుతుందని తాను జెలెన్‌స్కీకి చెప్పినట్లు పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### భారత్ సరిహద్దుల వరకూ పరిగెత్తిస్తాం: పాక్‌కు హెచ్చరిక



**దోహా, అక్టోబరు 19:** పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలకు ఇక తెరపడింది. అయితే కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి ముందు పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌ల దేశాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఆ సందర్భంలో అఫ్గానిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మహమ్మద్ నబీ ఒమారి పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రత్యర్థి ఎలాంటి ఆక్రమణకు పాల్పడినా తమ దళాలు వారిని భారత సరిహద్దు వరకు పరిగెత్తిస్తామని ఒమారి వ్యాఖ్యానించారు. పాక్టికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడి పౌరుల ప్రాణాలు తీయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆ దేశంలోని సైనిక నాయకత్వాన్ని విమర్శించారు. ఆ దేశ సైనిక పాలన ఇతరుల ఇష్టాలపై ఆధారపడి ఉంటుందని ఒమారి విమర్శించారు. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సానుభూతి పరుడిలా మాట్లాడిన వీడియోల గురించి ఆయన ప్రస్తావించారు. కొన్ని రోజులుగా అఫ్గాన్‌పాక్ సరిహద్దుల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది.

### ఇండిగో విమానానికి బాంబు బెదరింపు



**దుబాయి, అక్టోబరు 19:** దుబాయ్ నుంచి మంగుళూరు బయలుదేరిన ఇండిగో విమానంకు ముందుగా బాంబు బెదిరింపు వచ్చింది. ఆ తర్వాత ల్యాండింగ్ సమయంలో ప్రతికూల వాతావరణం ఎదురైంది. దాంతో అధికారులు ఆ విమానాన్ని దారిమళ్లించారు. ఆదివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి మంగళూరుకు వెళ్లాల్సిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు సందేశాలు ఉండటాన్ని ప్రయాణికులు గుర్తించారు. వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విమానాశ్రయ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయించారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అది ఆకతాయిల బెదిరింపుగా అధికారులు ధ్రువీకరించారు. ఆ తర్వాత విమాన ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:25 గంటలకు బయలుదేరాల్సిన విమానం రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది.

### ఒకే వేదికపై ప్రేమించిన ఇద్దరినీ పెళ్లాడిన యువకుడు..



**చిత్రదుర్గ, అక్టోబరు 19:** కర్ణాటకలోని చిత్రదుర్గలో ఓ అరుదైన, వింత వివాహం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకే యువకుడు తాను ప్రేమించిన ఇద్దరు యువతులను ఒకేసారి, ఒకే వేదికపై పెళ్లి చేసుకుని స్థానికంగా చర్చనీయాంశంగా మారాడు. కుటుంబసభ్యుల పూర్తి అంగీకారంతో ఈ వివాహం జరగడం మరో విశేషం. చిత్రదుర్గ పట్టణంలోని జేజేహట్టి కాలనీకి చెందిన వసీం షేక్ (28) అనే యువకుడు ఇద్దరు యువతులతో ప్రేమాయణం నడిపాడు. సుమారు 13 ఏళ్ల క్రితం గోవాలో పనిచేస్తున్నప్పుడు షిఫా అనే యువతితో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. ఆ తర్వాత ఏడేళ్ల క్రితం చిత్రదుర్గకు చెందిన జన్నత్ అనే యువతితో కూడా వసీంకు పరిచయమై, ఆమెతోనూ ప్రేమలో పడ్డాడు. ఇద్దరినీ ఇష్టపడిన వసీం, ఎవరినీ వదులుకోలేకపోయాడు. ఈ క్రమంలో ఇద్దరినీ వివాహం చేసుకోవాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడు. తన మనసులోని మాటను ఇరువైపులా కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. మొదట ఆశ్చర్యపోయినా, ఆ తర్వాత మూడు కుటుంబాల పెద్దలు కూర్చుని చర్చించుకుని ఈ పెళ్లికి అంగీకారం తెలిపారు.

### బయలుదేరే ముందు సర్వీసు రద్దుచేసిన ఎయిరిండియా

**మిలాన్, అక్టోబరు 19:** స్వదేశానికి వెళ్లి తమ వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని అంతా అనుకుకుంటున్న కొన్ని గంటలకే భారత్ వెళ్లే విమాన సర్వీస్ రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా సంస్థ ప్రకటించింది. ఈనెల 17వ తేదీన ఇటలీలోని మిలాన్ నగరం నుంచి 256 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బందితో ఏఐ 138 విమాన సర్వీసు న్యూఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. చివరి నిమిషంలో ఈ విమాన సర్వీసును రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. దీనిపై ఎయిర్ ఇండియా స్పందించింది. విమానంలో సాంకేతిక సమస్య ఏర్పడిందని తెలిపింది. ప్రయాణికులు, విమాన సంస్థ సిబ్బందికి భద్రత కల్పించడానికే తాము తొలి ప్రాధాన్యత ఇస్తామని అందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.

# బెయిల్ బాండ్లు సమర్పించలేని ఖైదీలకు సుప్రీం కొత్త ఉత్తర్వులు

## జిల్లా న్యాయసేవాధికార సంస్థద్వారా ప్రభుత్వమే వారికి జమచేయాలన్న సూచన

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశంలో జైళ్లలో మగ్గిపోతున్న విచారణలో ఉన్న పేద ఖైదీలకు సుప్రీం కోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిందితులు బెయిల్ మంజూరు అయినప్పటికీ డబ్బులు లేక బెయిల్ బాండ్లు సమర్పించలేకపోవడంతో జైలులోనే ఉండిపోతున్న నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కొత్త నిర్ణయం ప్రకటించింది. ఏదైనా నేరం చేసి ఒక పేద వ్యక్తి అరెస్ట్ అయి, విచారణ ఖైదీగా జైలులో ఉండి బెయిల్ కోసం ష్యూరిటీ మొత్తం సమర్పించలేని పరిస్థితిలో ఉంటే సంబంధిత ప్రభుత్వం జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా విడుదలకు అవసరమైన మొత్తాన్ని అందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రత్యేకమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌వోపీ)రూపొందించింది. అమికస్ క్యూరీ సూచనలను చేర్చిన తర్వాత సుప్రీంకోర్టు కొత్త ఎస్‌వోపీ రూపొందించింది. వేలాది మంది విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీ బెయిల్ బాండ్లను సమర్పించకపోవడం (ష్యూరిటీతో కూడిన, షూరిటీ లేకపోయిన) వల్లే జైలులో మగ్గుతున్నారని తెలుసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుంది. అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సూచనలను చేర్చిన తర్వాత న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌సీ శర్మల ధర్మాసనం కొత్త ఈ కొత్త ఎస్‌వోపీని సిద్ధంచేసింది. జిల్లా న్యాయ సేవల సంస్థ (డీఎల్ ఎస్ఏ) రూ.లక్ష వరకు పూచీకత్తు మొత్తాన్ని సమర్పించవచ్చని అయితే ట్రయల్ కోర్టు సమర్పించాల్సిన ష్యూరిటీ రూ. 1 లక్ష కంటే ఎక్కువగా నిర్ణయించినట్లయితే, ఆ మొత్తాన్ని తగ్గించడానికి దరఖాస్తును దాఖలు చేయాలని ధర్మాసనంపేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా విచారణలో ఉన్న ఖైదీకి బెయిల్ మంజూరు అయినప్పటికీ ఏడు రోజుల్లోపు జైలు నుండి విడుదల కాకపోతే, జైలు అధికారులు డీఎల్ఎస్ఏ కార్యదర్శికి తెలియజేయాల్సి ఉంటుంది. దీంతో డీఎల్ఎస్ఏ కార్యదర్శి వెంటనే ఆ ఖైదీ సేవింగ్స్ అకౌంట్‌లో నిధులు ఉన్నాయో లేదో ధ్రువీకరించడానికి ఒక వ్యక్తిని నియమిస్తారు. అయితే నిందితుడి వద్ద డబ్బు లేనట్టుగా తేలితే జిల్లా స్థాయి సాధికార కమిటీ నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజుల వ్యవధిలోపు డీఎల్ఎస్ఏ సిఫార్సుపై పూచీకత్తు కోసం నిధులను విడుదల చేయమని నిర్దేశిస్తుంది. విచారణలో ఉన్న ఖైదీకి పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం ప్రయోజనాన్ని అందించాని సాధికార కమిటీ సిఫార్సు చేసిన కేసులకు, ఒక ఖైదీకి రూ. 50,000 వరకు అవసరమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా ఏదైనా ఇతర సూచించిన పద్ధతి ద్వారా డ్రాచేసి సంబంధితకోర్టుకు అందుబాటులో ఉంచాలని ఆదేశించవచ్చని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

20-10pg6exHMNWJQE.qxd:20-10pg6exHMNWJQE.qxd 1/1/02 8:03 AM Page 1



## సిఎంకు విఆర్ఓ అసోసియేషన్ కృతజ్ఞతలు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు స్వాగతించి, హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రుల కమిటీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం కనీసం నాలుగు డిఏలలో రెండు డిఏలను ప్రకటించి, పిఆర్సీ పై కమిటీ వేస్తారని ఆశించామని, కానీ కేవలం ఒక డిఏ, ప్రకటించడం పట్ల ఉద్యోగులు అనుకున్నంత సంతృప్తిగా లేరని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల ఇతర సమస్యలు పరిష్కరించాలని, పిఆర్సి కమిషన్ ప్రకటన, పాతబకాయలు విడుదల చేయాలని కోరారు.



దియా మేకింగ్ దీపావళి సంబరాల్లో దీపాలతో ఓ బాలిక

## విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో దీపావళి సంబరాలు

**విజయవాడ, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ గ్రంథాలయ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో ప్రతి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా దియా మేకింగ్ దీపావళి సంబరాలు నిర్వహించారు. చిన్నారులకు దీపావళి దాని ప్రాముఖ్యతను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవి పూర్ణచందు మాట్లాడుతూ దీపావళి మహిళా శక్తికి, స్వేచ్ఛకు ప్రతీక దుష్ట శిక్షణ చేసేది భగవంతుడు అంటే పురుష వాచకంగా ఉంది. అందుకనే స్త్రీలు కూడా శక్తివంతులే దుఃఖ శిక్షణ చేయగలరు అని నిరూపించడానికి సత్యభామను సృష్టించారు నిజమైన మహిళా దినోత్సవంగా దీపావళిని జరుపుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి రమాదేవి మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలిగితేయటం కోసం పండగల ప్రాముఖ్యత కలవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎంతో క్రియేటివిటీగా కొబ్బరి చిప్పలతో, పిండితో, స్పూన్స్ తో వివిధ ఆకృతులతో దీపాలను తయారుచేసి అందరిని అబ్బురపరిచారు. విజేతలకు పూర్ణచంద్ బహుమతులు అందజేశారు.

# కుప్పానికి 'సుర్బానా'చే మాస్టర్ ప్లాన్



- పట్టణ సుందరీకరణ, రోడ్లు, మౌలిక వసతుల కల్పనపై ఫోకస్
- ఇప్పటికే రూ.92 కోట్ల నిధులు మంజూరు

**కుప్పం, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గ కేంద్ర ం అయిన కుప ్పం మున్సి పాలిటీని దేశంలోనే ఓ మోడల్ మున్సిపాలిటీగా మార్చుతామని ఇదివరకే ప్రకటించిన విషయం విదితమే. ఈనేపథ్యంలో కుప్పం పట్టణాన్ని ఓ సుందర పట్టణంగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. కుప్పం మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేందుకు సింగపూర్ దేశంకు చెందిన ప్రముఖ సంస్థ 'సుర్బానా జురాంగ్' ముందుకు వచ్చింది. ఈ సంస్థ మున్సిపాలిటీ అభివృద్ధికి తగు మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇటీవలే సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధుల బృందం కుప్పంలో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌తో కలిసి పట్టణాన్ని పరిశీలించింది. సుర్బానా సంస్థ నగరాలు, పట్టణాల్లో ప్రజలకు అనుగుణంగా వారు నివశించే ప్రాంతాలను పర్యావరణ సంహితంగా కార్యాచరణ రూపొం దిస్తుంది. ఈ సంస్థ సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజి లాండ్, చైనా, హాంకాంగ్, యుకె, యుఎస్ఎ, ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల్లో వివిధ నగరాల అభి వృద్ధికి ప్రణాళికలు రూపొంది ంచడంతో పాటు ఫ్యూచర్ సిటీల నిర్మాణంలో భాగస్వామ్యం వహించింది. నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణ అభివృద్ధికి సుర ్బనా సంస్థ మాస్టర్ ప్లాన్ రూపొందించనుంది. పట్టణ సుందరీకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు, పట్టణంలో 12 సర్కిళ్ల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నారు. వీటితో పాటు పట్టణంలో మాల్ స్ట్రీట్ ఏర్పాటుకు కూడా ఈ ప్లాన్‌లో చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. పట్టణ జనాభా సుమారు 40-45వేలు ఉండగా భవిష్యత్తులో జనాభా పెరుగుదల, ఇతర భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణాన్ని ఓ సమగ్ర ప్లాన్‌తో అభివృద్ధి చేసేలా ఈసంస్థ డిజైన్ చేయనుంది. తద్వారా కుప్పం మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో కీలకం కానుంది.

కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు దాదాపు 92.20 కోట్ల రూపాయల నిధులు ఇదివరకే మంజూరు చేశారు. ఈనిధులతో సుమారు రూ.22 కోట్లతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్, రూ.3 కోట్లతో ఎల్‌పిజి బర్నింగ్ యూనిట్ పనులు మొదలయ్యాయి. త్వరలోనే పట్టణంలోని సెంట్రల్ పార్క్ రూ.10 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. అలాగే డికెపల్లి పార్క్, రోడ్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులు మొదలుకానునా ్నయి. కుప్పంలో రూ.70 కోట్లతో అత్యాధునిక బస్‌స్టేషన్ నిర్మాణం సైతం అతి త్వరలో జరగనుంది. మున్ముందు సిఎం చొరవతో ఓ కొత్త కుప్పాన్ని చూస్తామనడం అతిశయోక్తి కాదు.



# నేటి నుంచి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయల సీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాలకు నేటినుంచి మరిన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06207 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 20న సోమవారం సాయంత్రం 07:40 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం ఉదయం 07:30 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 06208 ఎక్స్‌ప్రెస్ గుల్బర్గా నుంచి ఈనెల 21న మంగళవారం ఉదయం 08:35 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 08:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. అలాగే ఈనెల 21న మంగళవారం రాత్రి బెంగళూరు కంటోన్మెంట్ నుంచి రాత్రి 10:10 గంటలకు బయలుదేరి బుధవారం ఉదయం 09:00 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈనెల 22న బుధవారం ఉదయం 10:45 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 10:30 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, షాహా బాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

### విశాఖ- చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్ళే నెంబర్ 08541 ప్రత్యేక రైలు ఈనెల 21 మంగళవారం సాయంత్రం 05:30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి బుధవారం ఉదయం 08:00 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 08542 ప్రత్యేక రైలు ఈనెల 22న బుధవారం మధ్యాహ్నం 03:30 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి గురువారం ఉదయం 07:00 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తాయి.

### దర్భాంగ- యశ్వంతపూర్ ప్రత్యేక రైళ్లు

ఈనెల 20 నుంచి నవంబర్ 17 వరకు సోమవారాల్లో దర్భాంగ నుంచి యశ్వంతపూర్‌కు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. 05541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ దర్భాంగ నుంచి సోమవారం మధ్యాహ్నం 03:35 గంటలకు బయలుదేరి, గురువారం తెల్లవారు జామున 03:30 గంటలకు యశ్వంతపూర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 05542 ప్రత్యేక రైలు ఈనెల 23 నుంచి నవంబర్ 20 వరకు గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి మధ్యాహ్నం 02:15 గంటలకు బయలుదేరి ఆదివారాల్లో తెల్లవారుజామున 04:30 గంటలకు దర్భాంగ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు రామగుండం, కాజీపేట, కాచిగూడ, మహబూబ్‌నగర్, డోన్, ధర్మవరం, హిందూపురం, యలహంక స్టేషన్‌లతోపాటు బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

# దేవుడి మాన్యం భూములను వేలం వేస్తే ఊరుకోం

- వాకాడులో రైతులకు నేదురుమల్లి భరోసా

**వాకాడు, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దేవుడి మాన్యం భూములను ప్రభుత్వం ఇష్టానుసారంగా వేలం వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. భూముల వేలంపాటలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదని తీవ్రంగా తప్పుపట్టారు. వాకాడులో నేదురుమల్లి నివాసంలో దేవుడు మాన్యం భూములను చేసుకుంటున్న దళిత రైతులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవుడు మన్యం ఎన్నో సంవత్సరాలు నుండి లీజుకు చేస్తున్నామని పండించిన పంటల్లో దేవాలయాలకు పన్ను కడుతున్నామని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మమ్మల్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. అనంతరం రామ్‌కుమార్ రెడ్డి రైతులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శ్రీనాగేశ్వరస్వామి, శ్రీఅళఘనాథస్వామి, కోదండ రామస్వామి వార్ల భూములను వాకాడు గ్రామపంచాయతీ చెందిన దళిత రైతులు కొన్ని సంవత్సరాల నుండి ఆ భూములను నిబంధన ప్రకారం కష్టమొచ్చిన, నష్టం వచ్చిన లీజు కడుతూ భూమిని సాగు చేసుకుంటూ ఉన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా లీజు కట్టి రసీదులు కూడా తీసుకున్నారు. అయితే 6వ తేదీన 24 ఎకరాల భూమికి వేలంపాట వేస్తామని నోటీసు ఇచ్చారు. దాని ప్రకారం లీజు చేస్తున్న దళిత రైతులందరూ ఆ వేలంపాటలో పాల్గొన్నారు. ఆ వేలంపాటలో 8000 రూపాయలు లీజుగా నిర్ణయించారు. అయితే వేలంపాట ఆపేశారు, భూమి అయితే ఇవ్వలేదు, అయితే ఏ కారణం లేకుండా 6వ తేదీన వేలంపాట ఆపేశారు. తాను ఆరోజు వేలంపాట వేసేటప్పుడు పద్ధతి ప్రకారం వేయాలని తెలియజేశాను. కానీ



మరల మరుసటి రోజే 7వ తేదీన 65 ఎకరాలు భూమిని వేలం వేస్తామని అన్నారు. అప్పుడేమో 24 ఎకరాలు అన్నారు. ఇప్పుడు 65 ఎకరాలు అన్నారు. అప్పుడు లేని భూమి ఇప్పుడు ఎలా వచ్చింది అని అన్నారు. దీన్నిబట్టి ఎక్కడ పారదర్శకంగా వేలం వేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. 14 రోజులవుతున్న ఇంతవరకు ఏ కారణం చేత వేలంపాట ఆపినారో ప్రజలకు తెలియజేయలేదని అన్నారు. దళిత రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న గూడూరు ఎమ్మెల్యే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వేలంపాట గురించి కోర్టుకు కూడా వెళ్లారు. ఈనెల 27న వాయిదా కూడా ఉందని అన్నారు. పద్ధతి ప్రకారం చేయకుండా ఉంటే గెలవబోయేది వైయస్సార్సీపీ పార్టీ అన్యాయం చేసిన అధికారులకు చిక్కులు తప్పని హెచ్చరించారు.



శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలలో కవిత దంపతులు

## తెలంగాణాకు కెసిఆర్ పాలన స్వర్ణయుగం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** పదేళ్ళ కెసిఆర్ పాలన తెలంగాణాకు స్వర్ణయుగం అని ఎమ్మెల్సీ కల్వకుంట కవిత అన్నారు. ఆదివారం శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత కుటుంబ సమేతంగా జరిపించుకున్నారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక రాహుకేతు దోష నివారణ పూజలను ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత మృత్యుంజయ ఆలయం వద్ద వేదపండి తులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ళ పాలన స్వర్ణయుగంగా మారిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాజకీయం గాను తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో యాత్ర చేపట్ట బోతున్నట్లు కవిత ప్రకటించారు. యాత్రలో ప్రజలతో మమేకమౌతున్నట్లు వివరించారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని యాత్రను కొనసాగించనున్నట్లు ప్రకటించారు. తాను ఏర్పాటు చేసిన పార్టీ నిర్మాణాన్ని రానున్న రోజుల్లో ప్రజలే నిర్ణయిస్తారని కవిత అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కెసిఆర్ కుమార్తె కల్వకుంట కవిత కుటుంబసభ్యులతో రాగా ఆమెకు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మైనారిటి నాయకులు పఠాన్ ఫరీద్‌ఖాన్, అస్లాం, సాగిరాబీ, షర్మిలాఠాగూర్ తదితరులు స్వాగతం పలికారు.

# ఈతల పోటీల్లో జగ్గయ్యపేట బాలలు భళా

- స్వర్ణ, రజతం, కాంస్యం పతకాలు కైవసం

**జగ్గయ్యపేట, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ ్స అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ఎలైట్ స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం పలు కేటగిరీల్లో నిర్వహించిన ఈతల పోటీల్లో బాలలు తమ ప్రతిభ ప్రదర్శించి విజయదుంధుభి మోగించారు. యువ కోచ్ పొట్టాబత్తిన సందీప్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బాలలు మొత్తం ఆరు పతకాలు సొంతం చేసుకున్నారు. బూదవాడ ఆదిత్యబిర్లా పబ్లిక్ స్కూలు విద్యార్థిని సామినేని కార్తీక 12 సంవత్సరాల పైబడిన కేటగిరిలో 50, 100 మీటర్ల పోటీల్లో స్వర్ణ పతకాలు, 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో 1 రజితం సాధించింది. అలాగే స్థానిక చేగు విద్యాలయ విద్యార్థి కూచిపూడి రేవంత్‌రామ్ 50, 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రెండు కాంస్య పతకాలు సాధించాడు. వీర్ల హేమశ్రీసాయి 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో 1 కాంస్యం సాధించింది. ఈసందర్భంగా విజేతలను వారి తలిదండ్రులను స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ ్స వ్యవస్థాపకులు కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మీ, అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, స్విమ్మర్స్ కో-కన్వీనర్- సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు అభినందించారు.



పతకాలు సాధించిన చిన్నారులు, కోచ్ సందీప్

# దారుణంగా పడిపోయిన నిమ్మ

## గిట్టుబాటు ధర అందట్లేదని రైతాంగం ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** నిమ్మ రైతులు కనీవినీ ఎరుగని రీతిలో నష్టాలను చవిచూస్తున్నారు. గతేడాది ఇదే సమయంలో కిలో వంద రూపాయలకు పైగా పలికిన నిమ్మ ధర ప్రస్తుతం దారుణంగా పతనమై కిలో 15 నుంచి 20 రూపాయలకే పరిమితమైంది. ఈ ఊహించని ధరల పతనంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఏడాదిన్నర పాటు మార్కెట్లో నిమ్మ ధరలు ఆశా జనకంగా ఉండటంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ప్రస్తుతం ఒక్కసారిగా ధరలు తగ్గడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఇదే సమయంలో కిలో 100 రూపాయల నుంచి 200 రూపాయల వరకూ పలికిన ధర ఇప్పుడు 20 రూపాయల కంటే తక్కువగా ఉండటం రైతులను ఆందోళనలకు గురి చేస్తోంది. రాష్ట్రంలో పండే 90 శాతం నిమ్మ ఒక్క ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే సాగవుతోంది. ఇక్కడి నుంచే ఢిల్లీ, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు నిమ్మ ఎగుమతి జరుగుతుంది. ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి జిల్లాలో సుమారు 35 వేల ఎకరాల్లో నిమ్మ సాగు చేస్తూ లక్షల రూపాయల్లో ఖర్చు చేసిన రైతాంగం పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుతం ఒక బస్తా కాయలు రూ.50 నుంచి రూ.100 ఉండగా, పచ్చివి రూ.100 నుంచి రూ.200లకు మించి పలకడం లేదు. కూలీలు, ఆటో కిరాయిలు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో చాలా తోటల్లో కాయలు కోయకుండానే చెట్లకే వది లేస్తున్న దుస్థితి నెలకొంది. లక్షలు వెచ్చించి తోటలు కొన్నవారు, అధిక మొ త్తంలో కౌలుకు తీసుకున్నవారు అప్పులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. పెట్టిన పెట్టుబడిలో సగం కూడా దక్కడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు, దళారులు కుమ్మక్కై కృత్రిమంగా ధరలు తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు అకాలవర్షాలు కూడా పంటదిగుబడి, నాణ్యతపై ప్రభావం చూపా యని, ఇది కూడా ధరల పతనానికి కొంత కారణమని చెబుతున్నారు.

## కానిస్టేబుల్ హత్య కేసు నిందితుడు

# రియాజ్ బతికే ఉన్నాడు

### ఎన్‌కౌంటర్ వార్త అవాస్తవం : నిజామాబాద్ సిపి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19, నిజామాబాద్:** కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో ట్విస్ట్ నెలకొంది. నిందితుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేసి నట్లు వార్తలు గుప్పు మన్నాయి. సారంగపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులు అతన్ని ఎన్ కౌంటర్ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే, ఎన్‌కౌంటర్ ఘటనపై నిజామా బాద్ సీపీ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా నిందితుడు రియాజ్‌పై ఎలాంటి కాల్పులు జరపలేదని స్పష్టం చేశారు. రియాజ్ ప్రాణాలతోనే ఉన్నాడని తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తుండగా పట్టుపడ్డాడని, అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అయితే ఓ వ్యక్తితో జరిగిన ఘర్షణలో రియాజ్‌కు గాయాలయ్యాయని సీపీ పేర్కొన్నారు. రియాజ్‌కు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని, అతని ప్రాణాలతోనే ఉన్నారని తేల్చి చెప్పారు. నిజామాబాద్‌లోని సారంగపూర్ సమీపంలో ఎప్పుడో రోడ్డు ప్రమాదానికి గురై నిరుపయోగంలో ఉన్న ఒక లారీలో నిందితుడు రియాజ్ దాక్కున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి నుంచి 9 బృందాలతో పోలీసులు రియాజ్ కోసం గాలించారు. ఎట్టకేలకు రియాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడు తప్పించుకునే క్రమంలో రియాజ్, మరో యువకుడికి ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో రియాజ్‌కు గాయాలైనట్లు సమాచారం.

## జెఇఇ మెయిన్ పరీక్షల

# షెడ్యూల్ విడుదల

### జనవరి 21 నుంచి 30 వరకు మొదటి సెషన్

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఎన్‌టిఎ నోటిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటిలు, ఎన్ఐటీల్లో ఇంజి నీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) జాతీయ స్థాయిలో జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఈఈ) (మెయిన్) పరీక్షను నిర్వహి స్తున్న సంగతి తెలిసిందే. ప్రతి ఏడాది రెండు విడతలుగా జెఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా జెఈఈ మెయిన్- 2026 మొదటి సెషన్ పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తులను శనివారం నుంచే స్వీకరించడం ప్రారంభించినట్టు ఎన్‌టిఏ ప్రకటించింది. సిబిటి విధానంలో జెఇఇ మెయిన్-2026ను రెండు సెషన్‌లలో (జనవరి, ఏప్రిల్ 2026) నిర్వహించనుంది. ఇందుకు సంబంధించి సెషన్1 కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ ఎన్‌టిఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు ఎన్‌టిఏ డైరక్టర్ ఎగ్జామ్స్ ప్రకటించారు. రెండో సెషన్‌కి సంబంధించిన పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 10 వరకు నిర్వహంచనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి చివరి వారం నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. ఆధార్‌తోపాటు, మెమో ఆధారంగా ఉన్న పేర్లను నమోదు చేసుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శ్రీ మహాలక్ష్మి యాగం



రద్దీగా వున్న క్యూలైన్లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగాన్ని వేదోక్తంగా నిర్వహించారు. వేదపండితులు వేదనాదాలు పఠిస్తూ పూర్ణాహుతులు సమర్పించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ దంపతులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సకల లోకాల రక్షణార్ధం ఆదివారం దుర్గమ్మవారి ఆలయంలో సూర్యోపాసన సేవను నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

### నిత్యాన్నదానానికి విరాళాలు:

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన బి ప్రసాద్ తమ కుటుంబంతో కలిసి రూ.2,01,116ల విరాళాన్ని నాగసాయి మోక్షిత్ పేరిట ఆదివారం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.



సూర్యోపాసన నిర్వహిస్తున్న దృశ్యం

20 -10pg 9 chel.qxd:20 -10pg 9 chel.qxd 1/1/02 7:50 AM Page 1



# జిలుగు వెలుగుల దివ్వెల దీపావళి



దీపం జ్యోతి పరబ్రహ్మ,
దీపం జ్యోతి జనార్ధన ! దీపో
హరతుమే పాపం,
దీపం జ్యోతి నమోస్తుతే !!

ఆశ్వీయుజ శుక్ల త్రయోదశి మొదలు దీపావళి ఉత్సవం ప్రారంభం అవుతుంది. నరకాసుర వధానంతరం సత్యభామ సాధించిన విజయానికి లోకంలో చీకట్లు పోయి వెలుగులు ప్రారంభం కాబడ్డాయి. అజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని వెలుగులతో నింపే సాంప్రదాయమే దీపావళి ఉత్సవం లేదా పండుగగా మనం జరుపుకుంటున్నాము. వళి అనగా వరుస క్రమం, దీపావళి అనగా దీపముల వరుస.

పండుగ అంటే ఆనందం, సంబరం. పండుగ అంటే ఆనందం, ఉత్సాహం. పండుగ అంటే సంస్కృతి, సంప్రదాయం, ఘన వారసత్వం. అలాంటి అన్ని అంశాల సమాహారమే నేటి దీపావళి పర్వదినం. ప్రతి పండుగ ఆనందార్ణవమే, ఆనందమే రూపు దాలిస్తే అది దీపావళి పర్వదినం అవుతుంది. ఎప్పటికప్పుడు జీవితం అనే అలుపెరుగని ప్రయాణానికి ఇందనంగా తోడ్పడుతూ మనల్ని నవ్య ఉషస్సుల వైపు నడిపించడానికి మన పండుగలు దోహదపడుతున్నాయి. ఆ పరంపరలోని జిలుగు వెలుగుల పర్వం దీపావళి. మన పండుగలలో ఎంతో సందడి నింపిన పండుగ దీపావళి. దీపావళి పర్వదినం నేపద్యంగా ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ఆ సంప్రదాయాలు, సంస్కృతులు ఎన్నో సామాజిక, జీవన ఉపయుక్త కరమైన సందేశాలను అందిస్తాయి.



మన భారతీయ సంస్కృతికి, దీపావళికి ఉన్న సంబంధం గురించి తెలుసుకుందాం. భారతీయ సంస్కృతి విధానంలోనైనా, జీవన విధానంలోనైనా వేడుక, వినోదాలు తర్వాత లోతైనటువంటి ఆధ్యాత్మికత తరువాత సామాజిక పరమైనటువంటి ఏకత్వం ఈ మూడు కూడా ప్రతి పండుగలోనూ మనకి కనిపిస్తాయి. అలాగే దీపావళిలోను మనకి కనిపిస్తాయి. పండుగ వచ్చింది అంటే పిండి వంటలు చేసుకుని మనమే తినం, బంధుమిత్రులను పిలుస్తాం, అందర్నీ కలుస్తాం. ఇలా సామాజికపరమైనటువంటి ఏకత్వానికి దీపావళి పండుగ దోహదం చేస్తుంది. రెండవది వేడుకలు, వినోదం. ప్రతి పండుగకి ఏదో ఒక వేడుక, వినోదం అందులో ఉంటాయి. పిండి వంటలు చేసుకుంటాం, చక్కగా తింటాం. అలాగే వినోదంగా టపాకాయలు కాల్చుకుంటాం. ఇలా చేస్తే పర్యావరణం శుభ్రం అయిపోతుంది. ఆపై వేడుకలు, వినోదాలు, విందులు అందరితో కలిసి ఉండటం. దీని తర్వాత ఆధ్యాత్మిక చింతనతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తాం. దీపావళి పండుగలో అత్యంత ముఖ్యమైన నరకాసురుడి చరిత్రను హిందూ పురాణల ఆధారంగా తెలుసుకుందాం. పూర్వం హిరణ్యకక్షుడనే రాక్షసుడు ఉండేవాడు. అతను రాక్షసులకు రాజులా ఉండేవాడు. పుట్టుకతోనే మహాబలశాలి. అతను బ్రహ్మదేవుని కోసం ఘోర తపస్సు చేసి ఒక శక్తివంతమైన వరం పొందాడు. దేవతలు, దానవులు, యక్షులు, మనుషులు, మరియు క్రూర మృగాలైన సింహం, పులి వంటి జంతువుల చేతిలో తనకు మరణం లేకుండా వరం కోరుకున్నాడు. అయితే గర్వంతో ఒక పంది అంటే వరాహం వంటి అల్ప జంతువు తనని ఏమి చేయగలదని భావించి దాని పేరును తన జాబితాలో చేర్చడం మర్చి పోయాడు. హిరణ్యాక్షుడు ఆ గర్వంతోనే దేవతలను ఓడించి స్వర్గాన్ని ఆక్రమించాడు. ఇలా అతని అరాచకాలకు హద్దు లేకుండా పోయింది. ఇలా అతను అహంకారంతో సహనానికి, ఓర్పుకి ప్రతీక అయిన భూదేవిని, భూలోకాన్ని తీసుకువెళ్లి పాలసముద్రంలో దాచేస్తాడు. దాంతో భూదేవి "రాక్షసుడి భారీ నుండి నన్ను కాపాడండి" అని మహావిష్ణువుని ప్రార్థిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న విష్ణు ప్రత్యేక అవతారం ఎత్తాలని నిర్ణయించుకున్నాడు. హిరణ్యాక్షుడు తను వరం కోరుకునేటప్పుడు మర్చిపోయిన వరాహరూపాన్ని ధరించాడు. ఆ రూపంతో పాలసముద్రంలోకి దూకి వెయ్యి సంవత్సరాలు తపస్సు చేసి హత మారుస్తాడు. ఆపై పాలసముద్రంలోకి దూకి భూదేవిని కనిపెట్టి భూలోకాన్ని తన దంతాల మీద పెట్టుకొని ముందు భూదేవి ఎక్కడ ఏ స్థానంలో ఉందో అక్కడ పెట్టేస్తాడు. ఆ సమయంలో శ్రీమహావిష్ణువు యొక్క దివ్యమైన వరాహావతారం స్పర్శకు భూదేవి పులకరించి పోయింది. ఆ సందర్భంలో భూదేవికి నరకాసురుడనే రాక్షసుడు జన్మిస్తాడు. అయినా భూదేవి ప్రేమగా పెంచుతుంది. ఆ ప్రేమతో విష్ణువును వేడుకుంటుంది. మీరు రాక్షసులను సంహరిస్తారు కదా మన కొడుకుని మాత్రం ఎప్పటికీ చంపకూడదని వరం కోరుకుంటుంది. నేను మాత్రం ఎప్పటికీ చంపను. కానీ మన కొడుకు చావు మాత్రం ఒక స్త్రీ చేతిలో ఉంది అంటాడు. అది విని భూదేవి సంతోషిస్తుంది తండ్రి చేతిలో చావు లేనందుకు. నరకాసురుడు పెరిగి పెద్దయ్యేకొద్దీ రాక్షస క్రీడలు ఎక్కువ అవుతాయి. దాంతో సత్యభామ చేతిలో నరకాసురుడు హాతమవుతాడు. కన్నయ్య తన భార్య సత్యభామ సహాయంతో రాక్షస రాజైన నరకాసురుణ్ణి సంహరించాడు. నరకాసురుడు ఒక మహిళ చేతిలో మరణించాలని శాపానికి గురయ్యాడు. అందుకే సత్యభామ చేతిలో మరణించాడు. ఈ పవిత్రమైన రోజే ఆశ్వీజ మాసంలోని కృష్ణపక్షం చతుర్దశి తిధి. నరకాసురుడి హింస, బీభత్సం, దౌర్జన్యం నుంచి విముక్తి పొందిన ప్రజలు ఆనందంతో దీపావళి పండుగను జరుపుకుంటారు.



దీపావళి అంటే అభ్యంగన స్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి పిండివంటలు ఆరగించి, జ్యోతిర్మయమై ప్రకాశిస్తే అదే దీప కాంతులతో కూడిన సరికొత్త దీపావళి. ఈ రోజు విజయానికి గుర్తుగా అమావాస్య చీకట్లను పారద్రోలుతూ అందరూ తలస్నానం చేసే కొత్త బట్టలు ధరిస్తారు. మామిడితోరణాలతో గుమ్మాలను అలంకరస్తారు. రంగవల్లులు తీరినచద్దుతారు. తీపి పిండి వంట తింటారు. లక్ష్మీదేవి పూజ చేస్తారు. వ్యాపారస్తులందరూ సాయంత్రం పూట లక్ష్మీ పూజ చేసి ఎకౌంటు బుక్స్ కూడా అమ్మవారి ముందు పెట్టి పూజ చేస్తారు. ఇది అన్ని పండుగల్లోకి చాలా ఆకర్షణ ఏమైనటువంటి పండుగ. ఈ దీపావళిని జరుపుకునేటప్పుడు దీపాలు వెలిగిస్తాం. "తమ సోమా జ్యోతిర్గమయా" అనేది వేదవాక్కు. చీకటిలో నుంచి నన్ను వెలుగులోకి నడిపించు అనే ప్రగతిశీల దృక్పథాన్ని వేదవాక్కు ప్రతిఫలిస్తుంది. చీకటి నుంచి వెలుగుల్ని విరజిమ్మే పండుగ దీపావళి. చెడుపై మంచిని సాధించిన గుర్తుకు ఘన విజయ గాధ దీప కాంతుల పండుగ దీపావళి. వెలుగులు ప్రవాహంగా నవ్య కాంతుల్ని దీపాలు ఎన్నో ఆధ్యాత్మిక, పారమార్థిక, సామాజిక సందేశాల సమాహారమే ఈ దీపావళి. దీపాలు వెలిగించేటప్పుడు ఈ క్రింది శ్లోకం చదివి దీపాలు వెలిగిస్తారు. "దీపం జ్యోతి పరబ్రహ్మం దీపం/ సర్వతమోపహారం/ దీపేన సాధ్యతే సర్వం/ దీప లక్ష్మీ ్మ నమోస్తుతే"! అంటూ దీపాలు వెలిగించి టపాసులు కాలుస్తూ పిల్లలు పెద్దలు అందరూ ఆనందోత్సాహాలతో, కేరింతలతో దీపావళి పండగకు సరికొత్త శోభ తేవాలని కోరుకుంటూ... అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# నరకాసురుని వధ



దీపావళి అనగానే నరకాసుర వధ, సత్యభామ కథలు మనసులో మెదులు తాయి. శ్రీకృష్ణునితో కలిసి ఆమె ప్రదర్శించిన శౌర్యప్రతాపాలు స్ఫురిస్తాయి. సత్య ద్వాపరయుగంలోని పాత్రే అయినా ఆధునిక వనితల స్వభావాలన్నీ ఆమెలో కనిపిస్తాయి. కంప్యూటర్ కాలంలోని వనితల మనోభావాలకు సమీపంగా తోస్తాయి. నరక చతుర్దశి సందర్భంగా సత్యభామ శక్తిసామర్థ్యాలను సుగుణ స్వభావాలను తరచిచూద్దాం.
సత్యభామ తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలనే తత్త్వం ఆమెది అందుకే మిగతా యువతుల కంటే భిన్నంగా సంగీత, నృత్య కళలతోపాటు యుద్ధ నైపుణ్యాన్నీ సంపాదించింది. నేటితరం మగువలు ఆమెను చూసి అలవరచుకోవాల్సిన మంచి లక్షణమిది. అందం, అనురాగం, సకల కళానైపుణ్యం, రాజనీతిజ్ఞత, వీరత్వం సమపాళ్లలో కలిసిన స్త్రీమూర్తి సత్య. మన వ్యక్తిత్వం గొప్పదైనప్పుడే మన మాటకు విలువ ఇస్తారన్న సత్యానికి నిదర్శనం. సాక్షాత్తూ శ్రీకృష్ణుడినే 'మీర జాలగలడా నాయానతి సత్యాపతి' అని ధీమాగా అనగలిగింది. సత్యభామ కథలు మనసులో మెదులుతాయి. శ్రీకృష్ణునితో కలిసి ఆమె ప్రదర్శించిన శౌర్యప్రతాపాలు స్ఫురిస్తాయి. సత్య ద్వాపరయుగంలోని పాత్రే అయినా ఆధునిక వనితల స్వభావాలన్నీ ఆమెలో కనిపిస్తాయి. కంప్యూటర్ కాలంలోని వనితల మనోభావాలకు సమీపంగా తోస్తాయి. నరక చతుర్దశి సందర్భంగా సత్యభామ శక్తిసామర్థ్యాలను సుగుణ స్వభావాలను తరచిచూద్దాం. ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్థశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడునే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికి నరకాసుడు లోక కంటకుడై చేస్తున్న ఆధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలివెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు. పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డాయి. ధర్మం సుప్రతిష్ఠమైంది. నరకాసుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరు సటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

## దీపావళి నేర్పిస్తుంది..



ఇక్కడ
కుళ్ళుతో కాలే మతాబులు
ఇక్కడ
ఈర్ష్యతో పేలే టపాసులు
ఇక్కడ
కక్షతో రగిలే కాకరొత్తులు
పేలుతూనే ఉంటాయి
ఇక్కడ
మాటల తూటాలు
చమత్కార చమక్కులు
ఇంద్రజాల జిమ్మిక్కులు
జరుగుతూనే ఉంటాయి
దీపావళి సందర్భంలేకుండా
దీనత్వం తెల్లబోతుంటే
మంచితనమెసపోతుంటే
మానవత్వం మసకబారుతుంది
అలంకారంముందు
ఆకారం తెల్లబోతుంది
ఆహాకారం ముందు
దీపాల సమాహారం చినబోతుంది
కానీ
దీపావళి నేర్పిస్తుంది
అందరికి వెలుగునివ్వమని
కష్టంలో చేయందిచమని

- బాలాజీ దీక్షితులు పి.వి.

## రంగుల్లో రెజిన్ దీపాలు..






వత్తులు వెలిగించడంతోనే సరిపెట్టుకోవడం లేదు ఈతరం. ఇంటిని వైవిధ్యంగానూ అలంకరించాలనుకుంటున్నారు. అలాగని ఏ ఎల్ఇడి సీరియల్ లైట్‌తోనో నింపేత్తే పోలా అనీ అనుకోవడం లేదు. తమ సృజననూ జోడించాలనుకుంటున్నారు. అందుకోసం వచ్చేశాయి రెజిన్ దియాస్. క్యాండిల్ టీహోల్డర్ తరహాలో కనిపించే వీటిని ఎక్కడైనా పెట్టుకోవచ్చు. రంగవల్లులనూ, ఉర్లీలనూ, మైమరిపించేలా పూలనూ, చక్కటి ఛాయలను పులుముకుని పారదర్శకంగా కనినిందు చేస్తున్నాయివి. దీపకాంతులకు తళుక్కున మెరుస్తూ వర్ణ సౌరభాలను వెదజల్లుతున్నాయి. వివిధ ఆకృతుల్లోనూ ఆకట్టుకుంటున్నాయి. మరి ఇంకెందుకాలస్యం నచ్చినవి








## మోతీచూర్ లడ్డూ..



**కావాల్సినవి :** శనగపిండి, చక్కెర-రెండు కప్పుల చొప్పున, ఆరెంజ్ ఫుడ్ కలర్-పావు చెంచా, ఇలాచీ పొడి-చెంచా, నెయ్యి-పెద్ద చెంచా, బాదం, కాజు తరుగు-చెంచా చొప్పున, నూనె- సరిపడా, ఉప్పు-చిటికెడు.

**తయారీ :** గిన్నెలో శనగపిండి, ఉప్పు, ఫుడ్ కలర్ వేసి తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో పంచదార వేసి, నీళ్లు పోసి చిన్న మంటపై తీగపాకం వచ్చేలా కలుపుతూ ఉండాలి. మరో పొయ్యి మీద కడాయి పెట్టి నూనె వేడి చేయాలి. ఇప్పుడు చిల్లుల గరిటెలో పిండి పోసి నూనెలో బూందీలా వేస్తూ మంటను మధ్యస్థంగా పెట్టి చక్కగా వేయించాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న బూందీలా మిశ్రమాన్ని వెడల్పాంటి గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో ఇలాచీ పొడి, సన్నగా తరిగిన కాజు, బాదం పలుకులను వేసుకోవాలి. నెయ్యినీ జత చేయాలి. ఇప్పుడు వేడి వేడి పంచాదార పాకాన్ని పోసి వేడి తగ్గకముందే చక్కగా కలిపి చేతులతో లడ్డూల్లా చేసుకోవాలి. అంతే తియ్యటి నోరూరించే మోతీచూర్ లడ్డూలు సిద్ధం.

## ఇల్లంతా వెలుగులు



ఇల్లూ.. వాకిలీ వెలుగులతో నిండిపోతూ దీపావళి చూడముచ్చటగా ఉంటుంది కదా! కానీ ఆ ఆలంకరణకే మనేం చాలా కష్టపాడల్సి ఉంటుంది. పండగ శ్రమలా ఉండొద్దు. ఇల్లూ కళకళలాడాలా? అయితే ఈ చిట్కాలు ప్రయత్నం చేయాండి.

❖ ఫర్నిచర్ ఒక చోట నుంచి మరో పక్కకి మార్చేయండి. ఆపై కిటికీలకు కాస్త ముదురు రంగు కర్టెన్లు వేశారంటే చాలు. కొత్త కళ వచ్చేస్తుంది. ఇక సోఫాల్లోని దిండ్లకు కాంతిమతమైన రంగుల కవర్లు వేశారంటే లుక్కే మారిపోతుంది.

❖ మూలల్లో పచ్చని కుండీలు ఉంచి, చుట్టూ పూలనూ సర్దితే చాలు. అక్కడక్కడా దీపాలు పెట్టండి చూడముచ్చటగా ఉంటుంది.

❖ గోడలకి రంగు రంగుల చున్నీలను ఎగుడు దిగుడుగానో.. భిన్న ఆకారాల్లోనో వేలాడదీసినా కొత్తగా ఉంటుంది. లేదంటే హాలు గోడంతా భిన్న రంగుల పూలను అంటించుకుంటూ ఏ వెళ్లండి అదీ కొత్తగానే ఉంటుంది.

❖ ముగ్గు కోసమంటూ నానా తిప్పలు పడొద్దు. రెడీమేడ్ ముగ్గు స్టిక్కర్లనో, పూలనే ముగ్గులా అమర్చి దీపాలను ఉంచినా చక్కగా ఉంటుంది. ఇక మెట్లకు ఇరు వైపులా దీపాలను ఉంచి చుట్టూ పూల రెక్కలను వేయండి. ప్రత్యేకంగా కనిపిస్తాయి.

❖ ఎక్కువ స్థలం లేకపోతే హాలు మధ్యలో చిన్న టేబుల్ వేయండి. ఒక రాగి పాత్రలో నీళ్లు పోసి పూలరెక్కలు, నీటిలో తేలే క్యాండిళ్లను వెలిగించి ఉంచండి అక్కడక్కడా సెంటెడ్ క్యాండిళ్లను వెలిగిస్తేపరిమళాలతో నిండిపోతుంది. తాజాగానూ అనిపిస్తుంది.

## కుటుంబ శ్రేయస్సు కోసం..

భర్త, కుటుంబ క్షేమాన్ని కోరుతూ మహిళలు ఎన్నో వ్రతాలు, పూజలు చేస్తారు. కర్వాచౌత్ కూడా అలాంటిదే! ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే ఈ పండగను ఇప్పుడు దక్షిణాదిన కూడా కొందరు జరుపకుంటున్నారు. రోజంతా ఉపవాసం చేసి.. సాయంత్రం జల్లెడలో చంద్రుడిని చూసి.. ఆపై భర్త ముఖాన్ని చూసి దీక్ష విరమిస్తారు. ఇటు ఆనందాన్ని, అటు ఆధ్యాత్మికతను పంచే ఈ పండగ.. అలుమగల మధ్య అనుబంధాన్ని దృఢపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..!

ఆ నిబద్ధతే జీవితాంతం..! కర్వాచౌత్ పండగలో భాగంగా మహిళలు తమ భర్త క్షేమాన్ని, కుటుంబ శ్రేయస్సును కాంక్షించి రోజంతా ఉపవాస దీక్ష చేస్తున్నారు. ఇక భార్యలు తమ కోసం అంత చేస్తున్నప్పుడు.. వారికోసం మేమూ ఉపవాసం ఉంటామంటూ ఈ రోజుల్లో చాలామంది భర్తలు కూడా ఆ రోజు ఉపవాసం చేయడం చూస్తున్నాం. ఇక సాయంత్రం వెన్నెల వెలుగుల్లో ఇద్దరూ జల్లెడలో ఒకరినొకరు చూసుకొని.. ఒకరి చేతుల మీదుగా మరొకరు ఉపవాస దీక్ష విరమిస్తున్నారు. నిజానికి ఇలా ఈ రోజు ఒకరి కోసం మరొకరు పడే ఆరాటం ఆలుమగలిద్దరి మధ్య ప్రేమను, అనుబంధాన్ని పెంచుతుందని నిపుణులుభావిస్తున్నారు. అలాగని ఈ ఒక్కరోజుతోనే వదిలేయకుండా.. ప్రతి విషయంలోనూ ఈ నిబద్ధతను దంపతులిద్దరూ జీవితాంతం కొన సాగిస్తే అనుబంధాన్ని నిత్య నూతనం చేసుకోవచ్చుంటున్నారు..



వృత్తి ఉద్యోగ బాధ్యతలను భార్యాభర్తలిద్దరూ సమానంగా పంచుకుంటోన్న ఈ రోజుల్లో ఇంటి పనులు కలిసే సర్వసాధారణమై పోయింది. ముఖ్యంగా పండగలు, ప్రత్యేక సందర్భాలలో ఒకరికి ఇష్టమైన వంటకాలను మరొకరు తయారు చేసి సర్ప్రైజ్ చేయడం పరిపాటిగా మారిపోయింది. కర్వాచౌత్ కూడా దంపతులకు అలాంటి అవకాశం ఉంది. ఈ రోజున ఉపవాస దీక్ష విరమణ కోసం.. తయారు చేసుకునే ప్రత్యేక వంటకాల్లో మీ పాకశాస్త్ర నైపుణ్యాలను ప్రదర్శిస్తుంది.. వంటకాలు సిద్ధమయ్యాక.. జల్లెడలో చంద్రుని చూసి.. ఒకరి ముఖం మరొకరు చూసుకున్నాక.. ఆ వెన్నెల వెలుగుల్లోనే క్యాండిల్ లైట్ డిన్నర్ ఏర్పాటు చేసుకుంటే. ఇష్టంగా తయారుచేసిన వంటకాలను ఒకరికొకరు ప్రేమగాతిని పించు కుంటే..? భలే ఉంది కదా.. ఈ ఐడియా! ఆలస్యమెందుకు? అమలు చేసేయండి..! ఇలా గడిపిన ఏకాంత సమయం మీకు జీవితాంతం గుర్తుండిపోతుంది.

**ఓ సారీ.. ఓ థ్యాంక్యూ!** భార్యాభర్తల మధ్య ప్రేమే కాదు..అప్పుడప్పుడూ చిన్న చిన్న తగాదాలు చోటుచేసుకోవడం.. తిరిగి కలిసిపోవడం. చిన్న చిన్న మాట పట్టింపులతో అప్పటిదాకా ఎడమొహం మొహంగా ఉన్న పండగలు, ప్రత్యేక సందర్భాల్లో తిరిగి కలిసిపోవడం మామూలే. కర్వాచౌత్ పండగ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. ఈ విధంగా మధ్య ఉన్న బేదాభిప్రాయాల్ని పరిష్కరించుకోవడానికి.. తప్పైతే ఓ సారీ, ఓ థ్యాంక్యూ చెప్పి దూరాన్ని దగ్గర చేసుకోవాల నుకుంటే నిపుణులు. నిజానికి సాధారణ సమయాల్లో కంటే ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో భార్యాభర్త లిద్దరూ తమ సమస్యలను పరిష్కరించు కుంటే అది వారికి ప్రత్యేక జ్ఞాపకంగా మిగిలి పోతుంది. ఇక ఈ రోజు ఇద్దరూ కలిసి గడిపే సమయం.. అప్పటి దాకా ఒకరినొకరు మిస్సయిన ఫీలింగ్‌ని దూరం చేస్తుంది. కాబట్టి అనుబందమూ దృఢమవుతుంది.

**అత్తా కోడళ్ల అనుబంధానికి..!** కర్వాచౌత్ పండగ ఆలుమగల మధ్య ప్రేమను పెంచడమే కాదు.. కోడలికి అత్తింటి వారికీ మధ్య ఉన్న అనురాగాన్నీ, అందులోనూ అత్తాకోడళ్ల మధ్య అనుబంధాన్ని దృఢపరుస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే ఈ పండగ సందర్భంగా కోడలికి అత్తగారు ప్రత్యేకంగా 'సర్గి' తయారుచేసి అందించడం ఆనవాయితీ దక్షిణాదిలో మనం జరుపుకునే అట్లతద్దిలో కర్వాచౌత్ రోజున ఉపవాస దీక్ష తీసుకోబోయే కొన్ని గంటల ముందు ఆహారంగా తీసుకునే ప్రత్యేక థాలీ ఇది. స్వీట్లు, పండ్లు, పాలు, పెరుగు, డ్రైఫ్రూట్స్,, వంటి ప్రత్యేక పదార్థాలతో తయారుచేసిన ఈ సర్గిని అత్తగారి ఆశీర్వాదంతో పండగ రోజున సూర్యోదయానికి ముందే తీసుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల ఆ రోజంతా ఉపవాస దీక్ష చేసినా అలసిపోకుండా ఉండచ్చు. ఇదేవిధంగా ఈ రోజున అత్తాకోడళ్లు పరస్పరం కొన్ని బహుమతులు కూడా ఇచ్చిపుచ్చుకుంటారు. వీటన్నిటివల్ల ఇద్దరి మధ్య అనుబంధం మరింత దృఢమవుతుంది.

## టపాసులతో జాగ్రత్త



**కొన్ని పండగల్లో సందడంతా !** ఇక దీపావళి అంటే చెపేది ఏముంది. వారం రోజుల ముందు నుంచే పిల్లలు టపాసులు కాల్చి హడావుడి చేస్తుంటారు. ఈ సంతోషాలు మనకి చేదు జ్ఞాపకాలుగా మిగలకూడదంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. దీపాలు, కొవ్వొత్తులు, విద్యుత్తు లైట్లతో ఇంటిని అందంగా అలంకరిస్తాం. వీటితో పొంచి ఉండే ప్రమాదం గురించి పిల్లలకి తగిన జాగ్రత్తలు చెప్పాకే వాళ్లని బయటకు వదలాలి. అలాగే చిన్నారులకు వదులుగా ఉండే కాటన్ దుస్తుల్లే వేయండి. జుట్టుని వదిలేయకుండా జడ అల్లేయండి. అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

- టపాసులు కాల్చడం సరదాగానే ఉంటుంది. కానీ కాలుష్యం మాటేంటి. శబ్ద, వాయు కాలుష్యాన్ని నివారించే దిశగా ఈ తరాన్ని సిద్ధం చేద్దాం. విలునంతవరకూ కాలుష్య రహిత దీపవళిని చేసుకొనేలా ప్రోత్సమిద్దాం. పెంపుడు జంతువులకీ, పెద్దవాళ్లకి ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్దం చేసేవి. పొగ వెదజల్లని టపాసులనే ఎంచుకొమ్మని పిల్లలకి నచ్చ చెప్పాలి. వారు మీ పర్యవేక్షణలోనే టపాసులు వెలిగించేలా కనిపెట్టుకుని ఉండండి. చిన్న చిన్న గాయాలైతే ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని ఉపశమనం కోసం బర్నాల్ వంటివాటిని అందుబాటులో ఉంచుకోవడం చాలా అవసరం.
- నాలుగు టపాసులు కాల్చడం ఆ రసాయనాలు అంటిన చేతులతోనే స్వీట్లు తినడం చేస్తుంటారు పిల్లలు. తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకున్నాకే తినేలా వాళ్లని సిద్ధం చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే పండగ ఆనందం రెట్టింపు అవ్వదూ!


20-10pg10.qxd:20-10pg10.qxd 1/1/02 7:55 AM Page 1



## ఆసియా ఛాంపియన్‌షిప్..
# భారత్‌కు తొలి డబుల్స్ మెడల్స్



**న్యూఢిల్లీ:** ఆసియా పారా టిటి ఛాంపియన్‌షిప్-2025లో సోనాల్‌బెన్-రాజలక్ష్మి భారత్‌కు తొలి డబుల్స్ పతకాన్ని సాధించారు. చైనాలోని బీజింగ్‌లో ఆదివారం జరిగిన ఈ పారా ఛాంపియన్‌షిప్‌లో సోనాల్‌బెన్ పటేల్ మరియు రాజలక్ష్మి శంకర్ జనార్ధనమూర్తి జంట అద్భుత ప్రదర్శన చేశారు. మహిళల డబుల్స్ క్లాస్ డబ్ల్యూడి5 లో ఈ జంట వారి సింగిల్ రౌండ్ రాబిన్ గ్రూప్‌లో 2 విజయాలు, 2 ఓటములతో మూడవ స్థానంలో నిలిచిన తర్వాత కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ వారం ప్రారంభంలో మహిళల సింగిల్స్ క్లాస్ 3 విభాగంలో కాంస్య పతకం గెలిచిన తర్వాత ఇదే ఈవెంట్‌లో సోనాల్బెన్ సాధించిన రెండవ పతకం ఇది. ఈ జంట టోర్నమెంట్‌లో 4వ స్థానంలో నిలిచిన తోటి భారత జంట ఏక్తా భ్యాన్ మరియు ఉషాబాహెన్ రామ్‌జీభాయ్ రాథోడ్‌లపై 3-1 తేడాతో విజయం సాధించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అయితే, వారు ఆ ఫామ్‌ను నిలబెట్టుకోలేకపోయారు. దక్షిణ కొరియా-థాయ్ ద్వయంతో జరిగిన వరుస గేమ్‌లలో వారి తదుపరి రెండు మ్యాచ్‌లను ఓడిపోయారు. కానీ, వారు తిరిగి విజేత ఫామ్‌లోకి వచ్చి, పతకాన్ని నిర్ధారించడానికి తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో కజకిస్తాన్ జోడీ అలెగ్జాండ్రా స్టెపనోవా-యకటెరినా ఫెడోరెంకోను ఓడించారు. దీనితో, భారత బృందం ఐదు కాంస్య పతకాలతో టోర్నమెంట్‌ను ముగించింది, ఇది భారతదేశం ఒకే ఎడిషన్‌లో ఇప్పటివరకు గెలుచుకున్న అత్యధిక పతకాలు కూడా.




# జపాన్ ఓపెన్ గెలుచుకున్న రాణిగా లేలా

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025 కిరీటాన్నిలేలా ఫెర్నా ఒడెజ్ దక్కించుకుంది. టెరెజా వాలెంటోవాను ఓడించి లేలా ఈ టైటిల్ గెలుచుకుంది. ఆదివారం జరిగిన జపాన్ ఓపెన్ ఫైనల్లో కెనడాకు చెందిన లేలా ఫెర్నాండెజ్ 6-0, 5-7, 6-3 తేడాతో చెక్ టీనేజర్ టెరెజా వాలెంటోవాను ఓడించి ఈ ఏడాది తన రెండో టైటిల్‌ను గెలుచుకుంది. రెండవ సెట్ కు ముందు జరిగిన మార్పు చూసి వాలెంటోవా షాక్ కు గురైనట్లు అనిపించింది. కానీ ఆమె ముందుకు వచ్చి మ్యాచ్ ను సమం చేసింది. మూడో సెట్‌లో ఫెర్నాండెజ్ తిరిగి పైచేయి సాధించింది, ఆమె ప్రత్యర్థి నెట్‌లోకి సర్వీస్ రిటర్న్ కొట్టడంతో విజయాన్ని ఖాయం చేసు కుంది. ఇక ప్రపంచ 27వ ర్యాంక్ క్రీడాకారిణి లేలా జులైలో వాషింగ్టన్‌లో జరిగిన డిసి ఓపెన్‌లో తన విజయాన్ని కొనసాగించింది. ఒసాకాలో క్వాలిఫైయర్ వాలెంటోవాను ఓడిం చిన తర్వాత మరో టోర్నమెంట్ విజయంతో తన సత్తా చాటింది. 23 ఏళ్ల ఫెర్నాండెజ్ కెరీర్ లో ఇది ఐదవటైటిల్ మరియు ఒకే సంవత్స రంలో రెండుసార్లు గెలవడం ఇదే మొదటిసారి. ఫెర్నాండెజ్ వచ్చే వారం టోక్యోలో జరిగే పాన్ పసిఫిక్ ఓపెన్‌లో పోటీ పడనుంది, అక్కడ ఆమె తొలి రౌండ్‌లో తోటి కెనడియన్ విక్టోరియా ఎంబోకోతో తలపడనుంది. కాగా జపాన్ ఓపెన్‌లో టాప్ సీడ్, మాజీ ప్రపంచ నంబర్ వన్ నవోమి ఒసాకా, కాలి గాయం నుంచి కోలుకోకపోవడంతో క్వార్టర్ ఫైనల్‌కు ముందే నిష్క్రమించింది.

# భారత్ స్టార్ తన్వీ ఓటమి.. రన్నరప్‌తో సరి



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ బ్యాడ్మింటన్ స్టార్ తన్వి శర్మ ఓటమి చవిచూసింది. తన్వీ శర్మ థాయ్‌లాండ్‌కు చెందిన అన్యపత్ ఫిచిత్‌ప్రీచాసక్ చేతిలో ఓడి 17 ఏళ్ల తర్వాత బాలికల సింగిల్స్‌లో రన్నరప్‌కే పరిమితమైంది. గౌహతిలో ఆదివారం జరిగిన ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో తన్వి శర్మ చివరిలో తడబడింది. కేవలం 28 నిమిషాలు మాత్రమే జరిగిన ఈ మ్యాచ్‌లో 16 ఏళ్ల టాప్ సీడ్ థాయిలాండ్‌కు చెందిన అన్యాపట్ ఫిచిట్ప్రీచాసక్ చేతిలో 7-15, 12-15 స్కోరుతో పరాజయం పాలయింది. అయితే సైనా నెహ్వాల్, అపర్ణ పోపట్ తర్వాత బాలికల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకున్న మూడవ భారతీయ మహిళగా తన్వి నిలిచింది. మొదటి సెట్‌ను 7-15తో కోల్పోయిన తర్వాత, తన్వి రెండవ గేమ్‌లో నియంత్రణ సాధించి, 8-5తో మూడు పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగించింది. కానీ ప్రత్యర్థి నుండి అనవసర తప్పిదాలతో స్కోరును 8 ఆల్ తో సమం చేసింది. అంతకుముందు, తన్వి సెమీఫైనల్లో చైనాకు చెందిన లియు సి యాను 15-11, 15-9 తేడాతో ఓడించి అసాధారణ ప్రదర్శనను ప్రదర్శించింది. తన్వి రజత పతకం సాధించడం ద్వారా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో మహిళల సింగిల్స్‌లో భారత్ 17 సంవత్సరాల పతకాల కరువుకు ముగింపు పలికింది. కాగా చైనాకు చెందిన టాన్ కే జువాన్ 15-13, 19-17 తేడాతో మలేషియాకు చెందిన నోరాకిలా మైసారాపై విజయం సాధించి బాలికల డబుల్స్ కిరీటాన్ని గెలుచుకుంది.




# వన్డే విజేతల్లోటాప్ ఆస్ట్రేలియా

### నంబర్ టుగా టీమిండియా

**న్యూఢిల్లీ:** వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన దేశాల జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. భారత్ ఈ జాబితాలో 2వ స్థానంలో, పాకిస్థాన్ 3వ స్థానంలో ఉన్నాయి. వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన టాప్-5 దేశాల జాబితాలో ఆస్ట్రేలియా మొదటి స్థానంలో ఉంది. 2000వ దశకంలో ఆస్ట్రేలియా వన్డే క్రికెట్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యాన్ని చెలాయించింది. ఆస్ట్రేలియా ఇప్పటివరకు 1,016 వన్డేలు ఆడగా, వాటిలో 615 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మరో 357 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌లను అత్యధికంగా గెలిచిన రికార్డు కూడా ఆస్ట్రేలియా పేరు మీదే ఉంది. ఇప్పటివరకు ఆ జట్టు 6 సార్లు వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. ఇక వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధిక మ్యాచ్‌లు 567 విజయాలతో టీమిండియా 2వ స్థానంలో ఉంది. భారత్ ఇప్పటివరకు 1,066 వన్డే మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 567 మ్యాచ్‌లలో విజయం సాధించగా, 445 మ్యాచ్‌లలో ఓటమి చవిచూసింది. భరత్ 2 సార్లు వన్డే వరల్డ్ కప్‌లను (1983, 2011లో) గెలుచుకుంది. అలాగే 521 వన్డేలు గెలిచి పాకిస్థాన్ 3వ స్థానంలో ఉంది. పాక్ ఇప్పటివరకు 990 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 521 మ్యాచ్‌లలో విజయం సాధించి, 439 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. పాకిస్థాన్ 1992లో ఒకసారి వన్డే వరల్డ్ కప్‌ను గెలుచుకుంది. వన్డే ఇంటర్నేషనల్‌లో అత్యధికంగా 434 విజయాలతో శ్రీలంక 4వ స్థానంలో ఉంది. లంక ఇప్పటివరకు 937 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 434 మ్యాచ్‌ల్లో విజయం సాధించి, మరో 456 మ్యాచ్‌లలో ఓటమి ఎదుర్కొంది. శ్రీలంక 1996లో తమ మొదటి, ఏకైక వన్డే వరల్డ్ కప్ ట్రోఫీని గెలుచుకుంది. టాప్ 5 జాబితాలో చివరిగా 429 వన్డే విజయాలతో వెస్టిండీస్ 5వ స్థానంలో ఉంది. ఈ జట్టు ఇప్పటివరకు 891 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 429 మ్యాచ్‌లలో విజయం సాధించి, 420 మ్యాచ్‌లలో ఓటమి చెందింది. వెస్టిండీస్ వన్డే వరల్డ్ కప్ మొదటి రెండు ఎడిషన్‌లు అయిన 1975, 1979లలో వరల్డ్ కప్‌లను గెలుచుకుంది.




# తొలి వన్డేలో భారత్ ఫ్లాప్

### శుభమన్, రోహిత్. కోహ్లీ విఫలం.. ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారీ అంచనాలతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన టీమిండియా ఓటమితో ప్రారంభించింది. వర్షం అంతరాయం నడుమ పెర్త్‌లో ఆదివారం జరిగిన తొలి వన్డేలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆసీస్ 7 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. ఈ విజయంతో మూడువన్డేల సిరీస్‌లో 1-0తో కంగారూ టీమ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ వర్షం అంతరాయాల నడుమ జరుగుతున్న తొలి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ తడబడుతూ మొదలైంది. ఆరంభంలోనే హేజిల్‌వుడ్ రోహిత్ శర్మ(8)ను ఔట్ చేసి ఆసీస్‌కు బ్రేకిచ్చాడు. క్రీజులో కుదురుకునేలా కనిపించిన విరాట్ కోహ్లీ(0)ని మిచెల్ స్టార్క్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(10) శ్రేయాస్ అయ్యార్(11)లు సైతం విఫలమయ్యారు. 45 కే నాలుగు వికెట్లు పడిన దశలో కేఎల్ రాహుల్(38), అక్షర్ పటేల్(31) ఆపద్భాదంవుల పాత్ర పోషించారు. కంగారూ పేస్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్న అక్షర్‌ను కుహ్నేమాన్ ఔట్ చేయగా భారత్ మరింత కష్టాల్లో పడింది. అయితే. వాషింగ్టన్ సుందర్(10), నితీశ్ కుమార్ (19 నాటౌట్)ల జతగా జట్టు స్కోర్ 120 దాటించారు. రాహుల్. టెయిలెండర్లు విఫలమవ్వడంతో 26 ఓవర్లలో భారత్ 9 వికెట్లు కోల్పోయి 131 రన్స్ కొట్టింది. ఇక వర్షం అంతరాయంతో డక్‌వర్త్ పద్ధతిన ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 26 ఓవర్లలో 131గా నిర్ణయించారు. స్వల్ప ఛేదనలో బరిలోకి దిగిన డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను (8) రెండో ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేశాడు. దాంతో 10 పరుగులకే ఆసీస్ తొలి వికెట్ పడింది. అనంతరం కెప్టెన్ మిచెల్ మార్ష్(46 నాటౌట్), మాథ్యూ షార్ట్(8) ఇన్నింగ్స్ నిర్మించి జట్టు స్కోర్ 40 దాటించారు. థర్డ్ మ్యాన్‌లో రోహిత్ చేతికి సులువైన క్యాచ్ ఇచ్చాడు. దాంతో 44 వద్ద కంగారూ టీమ్ రెండో వికెట్ కోల్పోయింది. మార్ష్ జతగా ఫిలిప్పే బౌండరీలతో చెలరేగాడు. దాంతో ఆసీస్ స్కోర్‌బోర్డు పరుగులు తీసింది. మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని సుందర్ విడదీశాడు. అప్పటికే ఆస్ట్రేలియా పటిష్ట స్థితిలోనే ఉంది. ఆ తర్వాత వచ్చిన మ్యాట్ రెన్‌షా (21 నాటౌట్) సైతం దంచగా, 21.1 ఓవర్లోనే ఆసీస్ విజయం సాధించింది.




## 186 లగ్జరీ కార్లు..
# రూ.21కోట్ల డిస్కొంట్లు

### జైన్ సామాజికవర్గ 'జీటో' బృహత్తర కార్యాచరణ



**అహ్మదాబాద్, అక్టోబరు 19:** వ్యాపార మెళకువల్లో ఆరితేరిన వారుగా పేరున్న జైన సామాజిక వర్గం ఒకేసారి 186 లగ్జరీ కార్లు కొనుగోలుచేసి 21 కోట్ల డిస్కొంట్‌ను కూడా సొంతంచేసుకుంది. జీటోగా పిలుచుకునే జైన్ ఇంటర్నేషనల్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంఘంలోని 65 వేలమంది సభ్యులకు ఈ కార్లను డెలివరీచేసింది. జీటో ఉపాధ్యక్షుడు హిమాంశు షా మాట్లాడుతూ తమ సంఘ చరిత్రలో ఇదే అతిపెద్ద డీల్ అని లగ్జరీ బ్రాండ్లలో బిఎం డబ్ల్యు, మెరిస్సిడిస్ బెంజ్ వంటి కంపెనీల డీలర్లతోకూడా సంప్రదింపులు జరిపి డిస్కౌంట్ సాధించగలిగామని చెప్పారు. గుజరాత్‌లోని జైనులే లగ్జరీ కార్లు ఎక్కువ కొనుగోలుచేసినట్లు హిమాంశు చెప్పారు. కార్లు అన్నీ కూడా 60 లక్షలనుంచి 1.3 కోట్లఖరీదుతో ఉన్నాయన్నారు. జనవరి జూన్‌మధ్యకాలంలోనే ఈ కార్లను అందరికీ అప్పగించామన్నారు. ఈ డీల్‌ద్వారా తమ సభ్యులందరికీ 21 కోట్ల రూపాయల విలువైన డిస్కొంట్లు అందాయన్నారు. సంఘ సభ్యుడు నితిన్‌జైన్ మాట్లాడుతూ జీటో సభ్యులంతా ఈ డీల్‌ను చెప్పినపుడు ఈ ప్రతిపాదనలు తెచ్చామన్నారు. వెనువెంటనే డిస్కొంట్లను కూడా కంపెనీలు ఆఫర్‌చేయడంతో జీటో సభ్యులు కొనుగోళ్లుప్రారంభించారన్నారు. మొత్తం 186 కార్లు కొనుగోలుచేసి 21 కోట్లు ఆదాచేసామన్నారు. ప్రతిసభ్యుడు సగటున 8 లక్షలనుంచి 17 లక్షల రూపాయలవరకూ ఆదాచేసుకోగలిగారని చెపుతున్నారు. ఆటోమొబైల్‌లోమెగా డీల్‌చేసిన జీటో ఇపుడు ఆభరణాల కొనుగోళ్లలో కూడా తమ సంఘ సభ్యులకు ఇదేవిధమైన సాయం అందించాలనినిర్ణయించింది. జ్యూయెలరీ, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లోకూడా కొత్త కార్యాచరణను 'ఉత్సవ్' పేరిట ప్రారంభిస్తున్నట్లు హిమాంశుషా చెప్పారు.

## ఆర్బీఎల్ బ్యాంకులో
# ఎమిరేట్స్ ఎన్బీడీకి 60% వాటా

**ముంబయి, అక్టోబరు 19:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌బిడి పిజెఎస్‌సి ఆర్బీఎల్ బ్యాంకులో 60శాతం వాటాను కొనుగోలుచేస్తుండటంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టి ఈసారి మరింతపెరుగుతుందన్న అంచనాలున్నాయి. మిడ్‌సైజ్ బ్యాంకరు ఇపుడు దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో




ఒకటిగా నిలుస్తోంది. ఈ నిధుల సమీకరణతో ఆర్బీఎల్‌బ్యాంకు కార్పొరేట్ రుణపరపతిపైనా దృష్టిపెడుతోంది. ఇపుడు తాజాగా వెల్త్‌మేనేజ్‌మెంట్ బిజినెస్ లోకి కూడా వస్తోంది. అలాగే రిటైల్‌రుణపరపతిని మరింత పెంచుకోవాలనిచూస్తోంది. అలాగే మధ్యప్రాచ్య మార్కెట్‌ను కూడా రాబట్టుకునేదిశగా డిజిటల్‌టెక్నాలజీని అప్‌గ్రేడ్‌చేస్తోంది. ప్రస్తుతం మిడ్‌సైజ్‌బ్యాంక్‌గా ఉన్న తాము రానున్న కాలంలో మెగాబ్యాంకుల్లో ఒకటిగా అవతరిస్తామని ఎండిసిఇఒ సుబ్రమ్మణియకుమార్ అన్నారు. బ్యాంకు పంపిణీకేంద్రాలుకూడా ఇపుడు రెట్టింపు అవుతాయని డిపాజిట్లసేకరణను కూడా పెంచుకోగలుగుతామని అన్నారు. ఇప్పటివరకూ బ్యాంకుశాఖలు లేని ప్రాంతాలకుసైతం విస్తరించాలన్నప్రణాళిక ఉందని డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా వృద్ధిచేసి వెల్త్‌మేనేజ్‌మెంట్ విభాగంలో కూడా వృద్ధిచెందేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఇపుడు ఎన్‌బిడి ఎమిరేట్స్‌సంస్థ పెట్టుబడులతో బ్యాంకు కార్పొరేట్ బ్యాంకింగ్ ఉనికి మరింత విస్తరించగలదన్నారు. అంతేకాకుండా హైరేటెడ్ కార్పొరేట్స్‌కు రుణపరపతిని అందించగలమన్న ధీమాను వ్యక్తంచేసారు.

## వాణిజ్యం



### ట్యారిఫ్‌ల కారణంగా ఇతర 24 దేశాలపై
# 'భారత్' ఫోకస్

### 6నెలల్లోనే 129.3 బిలియన్ డాలర్ల ఎగుమతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** భారత్ ఎగుమతిదారులు 24 దేశాల్లో తమతమ ఎగుమతులను పెంచుకోగలిగారు. మొదటి ఆరునెలల కాలంలో ఈ ఏడాది అమెరికాకు షిప్‌మెంట్లు తగ్గినప్పటికీ ఇతర దేశాలపై దృష్టిపెట్టారు. దీనితో కొరియా, యుఎఇ, జర్మనీ, టోగో, ఈజిప్టు, వియత్నం, ఇరాక్, మెక్సికో, రష్యా, కెన్యా, నైజీరియా, కెనడా, పోలండ్, శ్రీలంక, ఓమన్, థాయిలాండ్, బంగ్లాదేశ్, బ్రెజిల్, బెల్జియం, ఇటలీ, టాంజానియా దేశాలకు ఎగుమతులు పెరిగాయి. ఈ 24దేశాలకు 129.3 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఏప్రిల్‌సెప్టెంబరు మధ్యకాలంలనే గత ఏడాదితోపోలిస్తే 59శాతం వాటాతో ఎగుమతులుజరిగినట్లు వాణిజ్యశాఖ అధికారులు చెపుతున్నారు. 30.2శాతం పెరిగి ఈ ఏడాది 220.12 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. దిగుమతులు కూడా 4.53శాతంపెరిగి 375.11 బిలియన్ డాలర్లకు చేరింది. దీనితో వాణిజ్యటోటు కూడా 154.99 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆరుదేశాలకు ఎగుమతులు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. ఈ దేశాల్లో 27శాతం వాటాతో ఎగుమతులుంటాయి. అంటే 60.3బిలియన్ డాలర్లవరకూ ఉంటాయని వాణిజ్య గణాంకాలు చెపుతున్నాయి. సుంకాల దెబ్బకు అమెరికా ఎగుమతులు భారీగా తగ్గిపోయాయి. ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యదేశాలవైపు ఇపుడు ఫోకస్ పెరుగుతోంది. భారత వాణిజ్య ఎగుమతులు అమెరికాకు 11.93శాతం క్షీణించి 5.46 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 50శాతం ట్యారిఫ్‌లవల్లనే ప్రతికూల వృద్ధి ఉంది. అమెరికా విధించిన సుంకాలపై రెండుదేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం కృషిచేస్తున్న భారత్ రెండువైపులా వాణిజ్యం పెరగాలన్న లక్ష్యంతో ఉంది. 2024-25నుంచి కూడా అమెరికా భారత్‌కు అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా ఉంది.

# 800 మిలియన్ డాలర్ల సమీకరణకు మీషో




**ముంబయి, అక్టోబరు 19:** ఈకామర్స్‌సంస్థ మీషో సవరించిన ఐపిఒ ముసాయిదాను సెబీకీ మళ్లీ దరఖాస్తుచేసింది. డిసెంబరులో పబ్లిక్ లిస్టింగ్‌కు వస్తున్న కంపెనీ తాజా డిఆర్‌హెచ్‌పిని సెబీకి నివేదించింది. 700 మిలియన్ డాలర్లనుంచి 800 మిలియన్ డాలర్లను సేకరించాలని నిర్ణఇంచింది. వీటిలోప్రైమరీ సేల్ 500 మిలియన్ డాలర్లుగా ఉంది. కంపెనీ ఈక్విటీ నిర్మాణక్రమం, వివరాలు, ప్రస్తుత వాటాదారుల పాల్గొంటున్న వైనం వారి వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్‌లో విక్రయం వంటి పూర్తి వివరాలనునివేదించింది. మీషోలో ఎలివేషన్ క్యాపిటల్; పీక్ ఎక్స్‌వి పార్టనర్స్, వెంచర్ హైవేలు భాగస్వాములుగా ఉన్నాయి. మీషో సహభాగస్వాములు విదిత్ ఆత్రే, సంజీవ్ బర్న్‌వాల్ ప్రమోటర్లుగా ఉన్నారు. ఈ ఐపిఒతో వారి వాటాలను కూడా తగ్గించుకోనున్నారు. జులైలో రహస్యపద్దతిలో ఫైలింగ్‌చేసిన దరఖాస్తును ప్రైమరి ఇష్యూలో కేవలం 500 మిలియన్ డాలర్లుగాపేర్కొన్నారు. మళ్లీ రివైజ్‌చేసిన డిఆర్‌హెచ్‌పిలో మొత్తం 800 మిలియన్ డాలర్లవరకూ సమీకరించాలనినిర్ణయించారు. ఎలివేషన్ క్యాపిటల్‌కు 14శాతం వాటా ఉంది. పీక్ ఎక్స్‌వి పార్టనర్‌స 13.2శాతం వాటా ఉంది. ఇతరత్రా టాప్ ఇన్వెస్టర్లు సాఫ్ట్‌బ్యాంక్, ప్రోసస్, వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్, ఫిడిలిటీ వంటివికూడా పెట్టుబడులుపెట్టాయి.



## ధన్‌తేరాస్ రోజున లక్షకుపైగా
# చిన్నకార్ల డెలివరీలు!

**ముంబయి, అక్టోబరు 19:** ధన్‌తేరస్ పుణ్యమా అని ఒక్కరోజులోనే ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు పంపిణీదారులు డీలర్లు లక్షకుపైగా కార్లు డెలివరీ ఇచ్చారు. జిఎస్టీ రేట్ కట్స్‌తోసహా పండుగ డిమాండ్‌పెరగడంతో చిన్నకార్ల కొనుగోళ్లు అనుకోకుండానే పెరిగాయి. ఆదివారం ఒక్కరోజే లక్షకుపైగా డెలివరీ ఇచ్చినట్లు ఆటోమొబైల్ డీలర్లు చెపుతున్నారు. పసిడి విక్రయాలు కూడా రేట్లతో భారీగాపడిపోయాయి. ధరలు 65శాతం కంటే ఎక్కువ పెరిగాయి. పదిగ్రాములు 1.35 లక్షలరూపాయలు పలికింది. దీనితో ధరలు పెరగడంతో బంగారం కంటే తేలికపాటి ఆభరణాలు, వెండి ఆభరణాల కొనుగోలుకే మొగ్గుచూపించారు. ఈ ఫోకస్ అంతా ఆటోమొబైల్‌పై పడింది. మారుతిసుజుకి అయితే 41 వేలు డెలివరీ ఇచ్చింది. మొత్తం ఈసారి ధన్‌తేరస్‌కు 51వేల యూనిట్లు డెలివరీ ఇచ్చామని చెప్పారు. ఇక హుండై మోటార్స్ కూడా ధన్‌తేరస్ రోజున 14 వేల యూనిట్లు అమ్మినట్లు చెపుతున్నది. ఇదే తరహాలో ఇతర కంపెనీల్లోకూడా డెలివరీలు ఉన్నట్లు ఆటోమొబైల్ ఉత్పత్తిదారులు చెపుతున్నారు. గత ఏడాది ధన్‌తేరస్‌తో పోలిస్తే ఈసారి అమ్మకాలు గణనీయంగా ఉన్నాయని, దీనికంతటికీ కారణం కొంత వెండిబంగారం ధరలు పెరగడమేనని డీలర్లు సైతం అంగీకరిస్తున్నారు.

# మధ్యాహ్నం 1.45 నుంచి 2.45 వరకూ ముహూర్త ట్రేడింగ్

### బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ఇన్వెస్టర్లు, ట్రేడర్లకు బిగ్ అలర్ట్



**ముంబయి, అక్టోబరు 19:** దీపావళిరోజు సెలవు దినం అయినా కూడా స్టాక్‌మార్కెట్ తెరిచే ఉంటుంది. ఈరోజే మార్కెట్‌లో సంవాత్ ట్రేడింగ్ జరుగుతుంది. దీన్నే ముహూర్తట్రేడింగ్ అనికూడా భావిస్తారు. అనేకమంది ట్రేడర్లు ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈనెల 21వ తేదీ మంగళవారం ముహూర్త ట్రేడింగ్ జరుగుతుంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు దీపావళికోసం మార్కెట్ సెలవులు, ముహూర్తట్రేడింగ్ షెడ్యూలు ప్రకటించాయి. ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం దీపావళి జరుపుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. స్టాక్ మార్కెట్‌లోప్రతి ఏటా దీపావళిరోజు ముహూర్తట్రేడింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం 1.45నుంచి 2.45 వరకూ ఈ ముహూర్తట్రేడింగ్ జరుగుతుంది. బిఎస్ఇ వివరాలప్రకారం లక్ష్మీపూజసందర్భంగా మార్కెట్ మూసివేస్తారు. 22 బుధవారం కూడా ట్రేడింగ్‌నిలిపివేస్తారు. ముహూర్తపుట్రేడింగ్ కొత్త ఆర్థికసంవత్సరం (సంవత్ 2082) ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ వేళల్లో ఇన్వెస్టర్లు కొత్తపెట్టుబడులు ప్రారంభిస్తారు. ప్రతి ఏడాది తరహాలోనే ఈక్విటీ, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమోడిటీ డెరివేటివ్స్ విభాగాల్లో ట్రేడింగ్ అనుమతించినట్లు మార్కెట్ వర్గాలుతెలిపాయి. ముహూర్తట్రేడింగ్ సెషన్‌లోజరిగే ట్రేడ్‌లు అన్నీ సర్వసాధారణంగానే జరుగుతాయి. దీపావళి పండుగ సందర్భంగా సానుకూల సెంటిమెంట్, పండుగ ఉత్సాహం మార్కెట్‌వృద్ధికి దోహదంచేస్తుందని నిపుణులు చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రూ. 7.20 కోట్లు మంజూరు

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా మాకవరపాలెం మండలంలో రెండు కీలక రహదారుల పునరుద్ధరణకు రూ.7.20 కోట్లు మంజూరు చేసిందని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఆర్అండ్బీ శాఖ ద్వారా ఈ నిధులు విడుదలయ్యాయని, ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. మంజూరైన రహదారుల వివరాలు: కోటవురట్ల మండలం కైలాసపట్నం నుంచి చౌడువాడ, నగరం, కోడూరు మీదుగా రత్నంపేట జంక్షన్ వరకు ఉన్న రహదారి పునరుద్ధరణకు రూ. 4.60 కోట్లు మంజూరయ్యాయి. మాకవరపాలెం మండలం కొండలగ్రహారం జంక్షన్ నుంచి లక్ష్మణపాలెం మీదుగా కుశర్లపూడి వరకు ఉన్న రహదారికి రూ. 2.60 కోట్లు కేటాయించారు. ఈ రెండు పనులకు కలిపి మొత్తం రూ. 7.20 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని స్పీకర్ తెలిపారు.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి వేదికగా..

# విశాఖ సీఐఐ సదస్సు

**- పెట్టుబడులే కాదు పాలసీ మేకింగ్‌పైనా చర్చ**
**- విశాఖలో వచ్చే నెల 14,15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



విశాఖ నగరంలో వచ్చే నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు.

## మానవత్వం చాటుకున్న రాష్ట్ర హోంమంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తను ప్రయాణం చేస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఒక యువకులను కాపాడేందుకు ముందుకొచ్చి హుటాహుటిన ప్రత్యేక వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత మానవత్వం చాటుకున్నారు. ఆదివారం ఉదయం నక్కపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నెల్లూరు ప్రయాణమై వెళుతున్న రాష్ట్ర హోమంతి వంగలపూడి అనిత గొడిచర్ల వద్దకు వెళ్లి సరికి రోడ్డు ప్రమాదానికి గురైన ఒక యువకుడ్ని చూశారు. తక్షణమే కాన్వయ యాపి ఆ యువకుడు యొక్క పూర్తిస్థాయి వివరాలు తెలుసుకొని తక్షణమే సెక్యూరిటీకి దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించినట్లు చూడాలని ఆదేశించారు. నేరుగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆ యువకుడు పరిస్థితి చూసి ఆగడం పట్ల జాతీయ రహదారి ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆమె స్పందించిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## పేలుతున్న ధరల బాంబు..!

**- ఊపందుకున్న బాణసంచా విక్రయాలు**

**విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



దీపావళి పండగ నేపథ్యంలో బాణసంచా ధరలు ధడధడ లాడిస్తున్నాయి. అయినా.. విక్రయాలు మాత్రం ఊపందు కున్నాయి. అయితే ఈ సారి ధరలు మాత్రం ర్యాకెట్లలా దూసుకు పోయాయి. గతం కంటే ఈ సారి 30శాతం రేట్లు అధికంగా ఉన్నాయని వినియోగదారులు చెబు తున్నారు. మరోవైపు ప్లాస్టిక్/మెటల్ బొమ్మల తుపాకీలే రాజ్యమేలు తున్నాయి. వాటిల్లోనూ రూ.50నుంచి రూ.1000వరకు వివిధ రకాలు గన్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఆదివారం నుంచి దుకాణాలకు పూర్తిస్థాయిలో మందుగుండు అనుమతులొచ్చాయి. జనావాసాల మధ్య దుకాణాలేంటంటూ గాజువాకలో గొడవలు కూడా అయ్యాయి. అనధి కార విక్రయాలపై టాస్కోర్స్ పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. ఆరిలోవ పరిధిలో స్టాక్ను స్వాధీనం చేసుకున్నారు. ఏయూలో ఏర్పాటైన దుకాణాల వద్ద ఆదివారం జన సంచారం కనిపించింది. శని వారం తెల్లవారుజాము, ఆదివారం ఉదయం నగరంలో అక్కడక్కడ వర్షం పడడంతో తొలుత వ్యాపా రులు ఆందోళన చెందారు. అయితే ఆ తర్వాత ఎండ కాయడంతో జనం ఊరట చెందారు. గోపాలపట్నంలోని బంకు సమీపంలో ఖాళీ స్థలం వద్ద 36దుకాణాలు వెలిసాయి. నాతయ్యపాలెం, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాల్లో చిరువ్యాపారులు గతేడాది మిగిలిపోయిన సరకుకు అదనంగా మరికొంత సామగ్రి పేర్చి అమ్ముతున్నారు. మొత్తానికి ఈ సారి బాంబ్లు ధడధడ పేలనున్నాయి.

# పోలీసుల ఆదేశాలు భేఖాతర్

**- గాజువాకలో విచ్చలవిడిగా బాణా సంచా అమ్మకాలు**
**- నిబంధనలకు తూట్లు..? కాన రాని అగ్నిమాపక శకటాలు.? కొరబడిన నిఘా..?**
**- సీపీ శంఖ బత్ర బ్యాగచి దృష్టి సారించాల్సిందే**





**గాజువాక,అక్టోబర్ 19,ప్రభాతవార్త**

గాజువాకలో దివాళి సందడి మొదలైంది. వీధి కొక స్టాల్ దర్శనం మవుతుంది. ఎక్కడ బడితే అక్కడ బాణా సంచా స్టాల్స్ తెరిచి అమ్మకాలు జోరు పెంచేసారు. డిస్కౌంట్ మోతతో వినియో గదారుల జేబులకు చిల్లులు పెడుతు, నిబంధనలపై నీళ్లుపోస్తు న్నారు. పోలీసుల ఆదేశాలు సైతం భేఖాతర్ చేస్తు పసుపుపార్టీ అండతో ఖాకీ మాస్టర్ కు సవాల్ విసురుతున్నారు.

విచ్చలవిడిగాస్టాల్స్.. గాజువాక, న్యూపోర్ట్, దువ్వాడ, స్టీల్ప్లాంట్, మల్కాపురం పోలిస్టేషన్ పరిధిలో పెదగంట్యాడ, కొత్త గాజువాక, పాత గాజువాక, కణితి రోడ్డు, కూర్మన్నపాలెం, నక్కవానిపాలెం, శ్రీహరిపురం, మల్కాపురం ప్రాంతాలల్లో వేల సంఖ్యలో అమ్మకం దారులు బాణా సంచా స్టాల్స్ తెరిచారు. కానీ అనుమతి లేని షాప్ ల సంఖ్య అధికంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని షాప్ లకు తప్ప, అనుమతి లేని షాపులు సంఖ్య ఎక్కువగా ఉన్నాయనే వాదన బలంగా వినబడుతుంది. కిందస్థాయి ఉద్యోగులను మేనేజ్ చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రధానంగా గాజువాక ఆదర్శ గ్రౌండ్ లో, వంటిల్లు అన్నా కాంటీన్ వెనుక, కూర్మన్న పాలెం ఫేజ్ 2, పేద గంట్యాడ, కొత్త నక్కవాని పాలెంప్రాంతాలలో ఉన్న స్టాల్స్ లో అనుమతి లేని స్టాల్స్ అధికంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది.

కొత్తసరుకుతో...పాత సరుకు కలిపి.... గత ఏడాది మిగిలిన బాణా సంచా సామాగ్రిని ఇప్పుడు ఉన్న కొత్త వాటితో కలిపి డిస్కౌంట్ ముసుగులో అధిక ధరకు అంటగడుతున్నారని వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా కాకర పువ్వొత్తులు, తారాజువ్వలు, శించుబుడ్డులు, భూచక్రాలు, లక్ష్మిబాంబ్ లు తుస్ మంటున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎవ్వరికిచెప్పుకోవాలో అర్ధం కాక తలలు పట్టుకుంటున్నట్లు గుసగుసలువినబడుతున్నాయి. అడిగితే వినియోగదారులపై రంకెలు వేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

నిబంధనలకు తూట్లు..అమ్మకం దార్లు తప్పనిసరిగా బాణా సంచా అమ్మకాల నిబంధనలు పాటించవలసి ఉన్న మచ్చుకైనా కాన రావడం లేదు. షాప్‌కి షాప్‌కి కనీస దూరం పాటించడంలేదు. ముందుస్తూ ప్రమాద నివారణ చర్యలు పాటించడం లేదని వాదన వినబడుతుంది. స్టాల్స్ కు సమీపంలో అగ్ని ప్రమాద నివారణ సామాగ్రి మచ్చుకైనా కానరావడం లేదని డ్రమ్ లలో నీరు, బకెట్ లతో ఇసుక అంతంతా మాత్రమే ఉంచారని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గాజువాక ఆదర్శ గ్రౌండ్ , కణితి రోడ్డులో శివ ఫైర్ వర్క్స్, కొత్త నక్కవాని పాలెంలో అధిక సంఖ్యలో సుమారు ఒక్కొక్క ప్రాంతంలో 100 షాప్ లు పైగా ఉన్న ,భారీ ఎత్తున అమ్మకాలు జరుగుతున్నాయి. ఇక్కడకి వినియోగదారుల తాకిడి అధికంగా ఉంది అయిన అగ్నిమాపక శకటం కూడా ఏర్పాటు చేయకపోవడం పై అగ్నిమాపక శాఖ అధికారులపై స్థానికులు మండి పడుతున్నారు. ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కొరవడిన నిఘా.. నగరంలో సీపీ శంఖ బత్ర బ్యాగచి ఆదేశాలతో అధికారులు అణువణునా జల్లెడ పడుతుంటే గాజువాక సబ్ డివిజన్ పరిధిలో అధికారులు కుర్చీ కె పరిమితం మవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అమ్మకం దారులకు కాపలాగా ఉంటున్నారే తప్ప నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడంలో మీనమీసాలు లెక్కపెడుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దింతో అమ్మకం దారులు రెచ్చిపోతున్నారు. నిబంధనలను గాలికొదిలేసి, ఇస్తానుసారంగా రేట్లు పెంచి వినియోగదార్లుల జేబులకు చిల్లులు పెడుతున్నారని, దింతో కొనుగోలు దారులు లబోదిబో మంటున్నారని విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. ఇప్పటికైనా ఏసీపీ స్థాయిలో సంబంధిత అధికారులు చొరవ చూపే లా సీపీ శంఖ బత్ర బ్యాగజి దృష్టి సారించాలని, ముందోస్తూ ప్రమాదాలకు చెక్ పెట్టాలని, అనుమతులు అమ్మకం దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన కెనరా బ్యాంక్ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ కె రవికుమార్

**విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



కెనరా బ్యాంక్ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ కె రవికుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నం లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయటం వలన రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ఐటీ రంగంలో అపార అవకాశాలు కలుగుతాయని, దీనికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.



రాజధాని అమరావతిలో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల కేంద్ర కార్యాలయాలకు స్థలం కేటా యించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.










## వసంతరావు గురుస్వామి ఇక లేరు



**విశాఖపట్నం అక్టోబర్ 19 (ప్రభాతవార్త**

మహానగర విశాఖ ఎన్ఏడి కొత్త రోడ్డు దరి సునర్త కాలనీ బుచ్చిరాజుపాలెం ప్రాంతంలో ప్రఖ్యాత రెసిడెన్సీలో నివసిస్తున్న జి వి వసంతరావు మధుమేహ వ్యాధితో విశాఖపట్నంలో గల ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 10 గంటలకు తుది శ్వాస విడిచారు . వీరికి 79 సంవత్సరాలు . వీరికి భార్య జి లక్ష్మి కలరు . వివరాల్లోకి వెళితే తూర్పు కోస్తా రైల్వే లో పిఎ టు డిఆర్ఎంగా పదవి విరమణ చేసిన ఈయన అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం విశాఖపట్నం శాఖకు కార్యదర్శి అత్యున్నతమైన సేవలు అందించారు. డిబికె రైల్వే బ్యారక్స్ లో శ్రీ లక్ష్మీ వరసిద్ధి వినాయక భవాని శంకర ఆలయం స్థాపించి ఆలయ అధ్యక్షులుగా కూడా చక్కని సేవలు అందించారు . కేరళ శబరిమలలో భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అఖిల భారత అయ్యప్ప సేవా సంఘానికి ( సి డబ్ల్యూ సి ) సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ తరఫున సేవలందించారు . 82 సార్లు సార్లు శబరిమలై అయ్యప్ప స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది అంతేగాక 41 సార్లు మకరజ్యోతి దర్శనం కూడా చేశారు. వీరి అకాల మృతికి అ ఖిలభారత అయ్యప్ప సేవా సంఘం విశాఖ శాఖ సభ్యులు చింతిస్తూ సంతాపం వ్యక్తం చేశారు . రేపు ఉదయం 10 గంటలకు చావుల మదుం వద్ద గల స్మశాన వాటికలో సాంప్రదాయ రీతిలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అలరించిన " కృష్ణప్రియ " గాత్ర కచేరి

**విశాఖపట్నం అక్టోబర్ 19 (ప్రభాతవార్త**




రామ్నగర్ రాఘవేంద్ర స్వామివారి మఠంలో ఐ వి ఎల్ శాస్త్రి సంగీత సమితి వారి ఆధ్వర్యంలో వాగ్గేయకారులు దీక్షితార్ వర్ధంతి సందర్భంగా కుమారి ఆర్ లక్ష్మి కృష్ణప్రియ గాత్రకచేరిని నిర్వహించారు . దీక్షితార్ రచించిన సంకీర్తనలను వివిధ రాగాలలో మధురంగా ఆలపించి అందర్నీ అలరింప చేశారు . గాత్రకచేరికి వయోలిన్ పై కె గాయత్రి వరేణ్య , మృదంగంపై పి వి ఎస్ బాలాజీ యువరాజ్ సంగీత వాద్య సహకారం అందచేశారు . అనంతరం కళాకారులను సంగీత సమితి తరపున ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సమితి చైర్మన్ ఏ వెంకట్రావు జ్యోతిని వెలిగించి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, వివిల్ శంకరం సమితి ప్రతినిధులు కే సుబ్రహ్మణ్యం , పి జగన్మోహనరావు , జి మధుబాబు ,మధుసూదనరావు , నాగేశ్వరరావు సమితి సభ్యులు శిష్యులు అధిక సంఖ్యలో భక్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు .

## ప్రపంచంలోనే అతి పెద్ద ఏ ఐ హబ్ విశాఖలో గూగుల్ భారీ పెట్టుబడితో స్థాపన చేయటం స్వాగతించాలి

**- ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్**

**విశాఖపట్నం అక్టోబర్ 19 (ప్రభాతవార్త**



ప్రధాని మోదీ సహకారంతో,2047 విజన్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ యువ మంత్రి నారా లోకేష్ చొరవతో అమెరికా తర్వాత విశాఖలో ఒక లక్ష 30 మూడు వేల కోట్ల పెట్టుబడితో భారతావనిలో పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, కేరళ గుజరాత్, మొదలగునవి దాటుకొని ఆంధ్రప్రదేశ్ లోని విశాఖలో గూగుల్ సంస్థ స్థాపించడము అపర చాణిక్యుడైన చంద్రబాబు అనుభవమునకు నిదర్శనము సుమారు 30 సంవత్సరాల క్రితము కొండలు రాళ్లగుట్టలతో నిండిన హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతము నేడు ఐటీ హబ్ గా చలామణి అవుతున్నది. చంద్రబాబు దూరదృష్టి, అభివృద్ధి ఆకాంక్ష, రోజుకి 18 గంటల శ్రమ, కార్య దక్షత, అకుంఠిత దీక్ష దీనివలనే సాధ్యం. ఆరోజు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్ ను, అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ హైదరాబాదుకు రప్పించిన ఘనత చంద్రబాబుదే. నేడు హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలన్నీ ఐ టీ హబ్బుగా రూపాంతరం చెందాయని, గూగుల్ సీఈఓ సుందరం పిచ్చాయ్ ఒప్పించి విశాఖలో గూగుల్ స్థాపనకు కృషిచేసి ప్రపంచ దేశాల దృష్టిని విశాఖ వైపు కేంద్రీకరింపారని అన్నారు. ప్రైవేట్ కంపెనీలకు భూములు, విద్యుత్, నీరు మొదలగు వాటికి రాయితీలు కచ్చితంగా ఇవ్వాలి. ఆనాడే పారిశ్రామికంగా, పెద్ద పెద్ద ఐటీ కంపెనీలకు ఆంధ్రప్రదేశ్ వేదిక అవుతుంది. దీనివలన యువతకు జీవనోపాధి , స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అనేక చిన్న చిన్న సంస్థలు స్థాపించబడ తాయి. కూటమి ప్రభుత్వము సహకారంలో విశాఖలో టిసిఎస్, కాగ్ని సెంట్, రహేజా, మెట్రో రైలు మొదలగు అనేక సంస్థలు స్థాపిస్తున్నారని విశాఖ భవిష్యత్తు త్వరలోనే రూపురేఖలు మారు తాయని యువత కల సాకారానికి విశాఖ వేదిక అవుతుందని ప్రజా ప్రతినిధులు అందరూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రధాని మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, యువ నేత నారా లోకేష్ కు సహకరించాలని ఇసుక,గ్రావెల్ ,దందాలకు, భూ కబ్జాదారులకు, దూరంగా ఉండాలని అన్నారు.

## కార్తీక మాసోత్సవాలకు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు

**విశాఖపట్నం అక్టోబర్ 19 (ప్రభాతవార్త**



కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు తెలియజేశారు ఈనెల 22వ తేదీ నుంచి కార్తీకమాసోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయాన్ని అధునాతన విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించామని పేర్కొన్నారు. కార్తీక సోమవారాలు, పౌర్ణమి రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామని వివరించారు ప్రతిరోజు సాయంత్రం ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపాలు వెలిగిస్తామని పేర్కొన్నారు ఆలయంలో సాంస్కృతి, ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్మే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.మరోవైపు ఉత్సవాల రోజుల్లో మామిడి తోరణాలతో ఆలయాన్ని అలంకరిస్తామని వృద్ధులు వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అదేవిధంగా ఉచిత మజ్జిగ తాగునీరు, ప్రసాదం అందజేస్తామని పేర్కొన్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థంసకల ఏర్పాట్లు చేస్తున్నామని నెల రోజుల పాటు జరుగు ఉత్సవాల సందర్భంగా భక్తులు ఆలయాన సందర్శించి విశ్వేశ్వర స్వామి వారి కృపకు ప్రీతిపాత్రులు కావాలని అడపా దేవుళ్ళు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు..

**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు,అక్టోబర్19, (ప్రభాతవార్త**

ప్రజలందరూ ఆనందాల దీపావళి జరుపుకోవాలని కోరుతూ, జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు.ఈ శుభ సందర్భం జిల్లాలోని ప్రతి ఇంట్లో సంతోషాన్ని, సంపదను, సుఖశాంతులను నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకుని, శబ్ద, వాయు కాలుష్యం తక్కువగా ఉండే గ్రీన్ క్రాకర్స్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు.

## వృద్ధులకు చీరలు, స్వీట్లు పంపిణీ

**ఆనందపురం, అక్టోబర్ 19, (ప్రభాతవార్త**



ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో గల వృద్ధులకు బి కె స్టీల్ యాజమాన్యం ఆదివారం చీరలు, స్వీట్లును అందజేసింది. దీపావళి కానుకగా 50 సంవత్సరాలు దాటిన అందరి వృద్ధ మహిళలకు చీరలు, స్వీట్ బాక్స్ లను అందజేశారు. వెల్లంకి2 గ్రామంలో నడవలేని ఐదుగురు మహిళలకు వారి ఇంటి వద్దకే వెళ్లి చీరలు, స్వీట్ బాక్స్లను అందజేశారు.

## యారాడ బీచ్‌లో విషాదం.. సముద్రంలో ఇద్దరు గల్లంతు

**- గాలింపు చర్యలు చేపడుతున్న మెరైన్ పోలీసులు, లైఫ్ గార్డులు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



ప్రకృతి ఎప్పుడు, ఎలా మారిపోతుందో ఎవరూ చెప్పలేరు. సముద్రం పరిస్థితి కూడా అలాగే ఉంటుంది.. సముద్రం ఎప్పుడైనా అల్లకల్లోలంగా మారవచ్చు. రెప్పపాటులో సముద్రపు స్థితి మారిపోతుంది. అందుకే సముద్రంలోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పుడూ చెబుతుంటారు. సముద్రం చుట్టూ అనేక ప్రమాదాలు, ప్రాణనష్టం జరుగుతూనే ఉంటుంది. అందుకనే పోలీసులు పర్యాటకులకు జాగ్రత్తగా ఉండాలంటూ సూచిస్తూనే ఉంటారు.. అయినప్పటికీ కొందరు పోలీసుల మాటలను పట్టించుకోకుండా సముద్రం లోపలికి వెళ్లి సముద్ర కెరటాలకు బలవుతుంటారు. తాజాగా ఇదే తరహాలో యారాడ బీచ్లో విషాదం చోటుచేసుకుంది.. మెరైన్ పోలీసుల మాటలను పట్టించుకోకుండా సముద్రం లోపలికి వెళ్లి స్నానం చేస్తున్న వారిలో ఇద్దరు గల్లంతయ్యారు.. పోలీసుల సమాచార మేరకు ఆదివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో, గాజువాక కు చెందిన 9 మంది సభ్యులు యారాడ బీచ్ కు సందర్శనకు వెళ్ళారు. సముద్రంలో స్నానం చేస్తుండగా, అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోర్టు మెరైన్ సిఎస్పిఎస్ ఏఎస్ఐ (202), హెడ్ కానిస్టేబుల్ (1299)లు వారిని గమనించి, ఇక్కడ స్నానం చేయడం ప్రమాదమని హెచ్చరించారు.అప్రమత్తం చేసి వారిని ఇంటికి వెళ్ళిపొమ్మని చెప్పారు. అయినప్పటికీ యువకులు మెరైన్ పోలీసుల మాటలను పట్టించుకోకుండా, అశ్రద్ధతో, యారాడ బీచ్ పాయింట్ నుంచి సుమారుగా ఒక కిలోమీటర్ దూరం వెళ్లి అక్కడ స్నానం చేస్తున్నారు.. ఆ సమయంలో వారిలో ఇద్దరు యువకులు కైలాస నగర్, ఓల్డ్ గాజువాక చెందిన డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న పిగణేష్ (17) అలాగే పెదగంట్యాడ, గాజువాక చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ పవన్ (27)లు సముద్రంలో కెరటాలకు చిక్కుకొనీ గల్లంతయ్యారు.. వెంటనే అక్కడ ఉన్న మెరైన్ పోలీసులు, జీవీఎంసీ స్విమ్మర్స్ సముద్రంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు.. గాజువాక సీఐ ఆదేశాల మేరకు నేవీ , కోస్ట్ గార్డ్ సిబ్బంది సర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు.. మెరైన్ పోలీసులు బీచ్ కి వచ్చే ప్రజలకు,ఎంత వారించినా, హెచ్చరించిన ప్రజలు మాట వినటం లేదు. అందువల్లనే వారి అశ్రద్ధ వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని, అక్కడ సిబ్బంది కూడా వారికి అవేర్నెస్ చేస్తున్నారు.

## పద్మనాభంలో వైభవంగా ముగిసిన అనంతపద్మనాభస్వామి పవిత్రోత్సవాలు

**పద్మనాభం, అక్టోబరు 19, ప్రభాతవార్త**



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి పవిత్రోత్సవాలు శాంతికళ్యాణంతో ఆదివారం వైభవంగా ముగిసాయి. గత నాలుగు రోజుల నుండి పవిత్రోత్సవాలను నిత్యహోమాలు, వేదపండితులు వేదమంత్రాలు, సన్నాయి మేళాలు, అనంతుని నామంతో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు.అయితే ఉత్సవాల చివరిరోజున భూదేవి,శ్రీదేవి సమేతుడైన అనంతుని శాంతి కళ్యాణంను భక్తి శ్రద్ధలతో జరిపారు.

## గూగుల్ డేటా సెంటర్‌తో ముందుగానే దీపావళి సంబరా గంటా శ్రీనివాసరావు

**ఆనందపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



గూగుల్ డేటా సెంటర్ రూపంలో ఈసారి దీపావళి మనకు ముందే వచ్చి ఆనంద వెలుగులు నింపిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. టీసీఎస్.. సత్యా.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. సిఫీ.. వంటి అంతర్జాతీయ కంపెనీల రాకతో విశాఖ ఐటీ గమ్య స్థానమన్న పేరును ఖరారు చేసుకుందన్నారు. వచ్చే దీపావళి నాటికి మరిన్ని ప్రఖ్యాత ఐటీ, టూరిజం, రియల్ ఎస్టేట్ వంటి కంపెనీలు ఏర్పాటై యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు ఆవిష్కృతం కావాలని, కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రమంతటా అభివృద్ధి కాంతులు ప్రసరించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## అనంతుని కొండపై మరుగుదొడ్లును ఏర్పాటు చేసిన ఎంపీపీ రాంబాబు

**పద్మనాభం, అక్టోబరు 19, ప్రభాతవార్త**



పద్మనాభం గ్రామంలో అత్యంత ఎత్తైన కొండపై వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి కొండపై భక్తులు మరుగుకు ఇబ్బందులు పడకుండా ఎంపీపీ రాంబాబు సొంత నిధులు సుమారు 15 వేల రూపాయలతో తాత్కాలిక మరుగుదొడ్లును ఆదివారం ఏర్పాటు చేసారు. ఈ మరుగుదొడ్లుకు నిరంతర నీటి సదుపాయంను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేయని మరుగుదొడ్లును ఎంపీపీ రాంబాబు ఏర్పాటు చేయడంపై నాయకులు అభినందనలు తెలిపారు.

## గాజువాక పోలీసు సిబ్బందికి మట్టి ప్రమిదులు పంపిణీ

**గాజువాక,అక్టోబర్ 19,ప్రభాతవార్త**



గాజువాక పోలీస్ స్టేషన్లో సిబ్బందికి బీజేపీ నాయకులు మట్టి ప్రమిదలను పంపిణీ చేసారు. ఆదివారం గాజువాక పోలిస్టేషన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిఐ పార్థసారథి, బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్టు, గాజువాక ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ గ్రీన్ క్రాకర్స్ తో చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ , రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని గవర్నమెంట్ సంస్థల్లో ,స్కూల్స్ లో, కాలేజీల్లో ' వోకల్ ఫర్ లోకల్' నినాదంతో దీపావళి పండుగకు స్థానికంగా తయారు చేసిన మట్టి ప్రమిదలను ఉపయోగించాలని , స్వదేశీ బాణాసంచా కొనాలని, విదేశీ వస్తువులను కొనకూడదు అని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ మందిరంలో ఈ నెల 22న గోవర్ధన పూజ

**ఆనందపురం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



మండలంలోని గంభీరంలో ఉన్న వైకుంఠం, శ్రీ రాధా మధన మోహన్ మందిరములో ఈ నెల 22న గోవర్ధన పూజ నిర్వహించనున్నట్లు అంబరీష దాస తెలిపారు. దామోదర దీపోత్సవంలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రకాల పిండి వంటకాలతో గోవర్ధన గిరి నమూనాను తయారు చేసి భక్తుల దర్శనార్థం ఉంచుతామని చెప్పారు. ఆదివారం చతుర్దశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యదురాజా దాస పాల్గొన్నారు.

## కేఎన్‌ఆర్‌కు అభినందనల వెల్లువ

**గాజువాక,అక్టోబర్ 19,ప్రభాతవార్త**



రాష్ట్ర బీజేపీ ప్యానలిస్టుగా భాజపా గాజువాక ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు నియమితులైన సందర్భంగా పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో జిల్లా ప్యానలిస్ట్ గూటూరు శంకరరావు అధ్యక్షతన ఆదివారం అభినందన సభ జరిగింది. జిల్లా లోని భాజపా శ్రేణులు పూలదండలు,బొకేలు,శాలువలతో కేఎన్ఆర్ ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పార్టీలో కార్యకర్త నుంచి నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేశానని,ఆ క్రమంలోనే తనకు విమానాశ్రయ అభివృద్ధి కమిటీలో చోటు కల్పించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో తనవంతుగా సేవలు అందించానని గుర్తు చేశారు. తాజాగా రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పలువురు ప్యానలిస్టుల నియామకాన్ని చేపట్టి అందులో తనకు అవకాశం కల్పించారని తెలిపారు. మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మహ్మద్ రజియా బేగం ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్

**గాజువాక,అక్టోబర్ 19,ప్రభాతవార్త**




ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో మొదలు పెట్టిన ఉద్యమం"ఓట్ చోర్ గద్దె చోడ్ "అనే కార్యక్రమాన్ని విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61,62 వ వర్డ్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మహమ్మద్ రజియా బేగం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ లలో ర్యాలీ గా వెళ్లి ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీజేపీ ఓట్ చోరీ కి పాల్పడి గద్దె నెక్కిందని ఇది ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసినట్లే నని అన్నారు. ప్రజల మద్దతు తో అధికారాన్ని పొందాలి గాని అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఓట్ చోరీ కి పాల్పడి అడ్డ దారిలో అందలం ఎక్కడం దుర్మార్గం అని విమర్శించారు. రాహుల్ చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గద్దె నెక్కడం ఖాయం అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు లయన్ హాసిని వర్మ సూచనలు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్కమిటీ జనరల్ సెక్రటరీ గాధాం మహేష్, భీమిలి ఇంచార్జ్ రామక్రిష్ణ,మైనారిటీ సెల్ నాయకులు ఆలీ,డి నూకరాజు,ఆంగ వర్మ, నడుపూర్ రమణ,ఎర్రన్న, అషర్ఫ్ షరీఫ్, దేవ,హాసన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో సోమవారం పీజీఆర్ఎస్ రద్దు

**విశాఖపట్టణం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

దీపావళి ప్రభుత్వ సెలవు దినం కారణంగా సోమవారం కలెక్టరేట్లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని, కావున ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. వచ్చేవారం యథావిధిగా వినతుల స్వీకరణ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఛీఫ్ జస్టిస్ గవాయిపై దాడికి నిరసన

**నర్సీపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**




సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఛీఫ్ జస్టిస్ గవాయిపై దాడికి నిరసనగా నర్సీపట్నం అబీద్ సెంటర్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛీఫ్ జస్టిస్ గవాయిపై దాడికి యత్నించిన న్యాయవాది రాజేష్ కిషోర్పై కఠిన చర్యలు చేపట్టాలని రాజ్యాంగాన్ని రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తిలకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తూ దళిత గిరిజన చట్టాలు కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు డొక్కా రాజబాబు, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, శివ ప్రకాష్, జిల్లా కార్యదర్శి లావరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ సంఘాల దళిత నాయకులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ చలపతిరావుకు గురుబ్రహ్మ రాష్ట్ర స్థాయి సేవా అవార్డు

**అరకు రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త**




అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు కి గురు బ్రహ్మ రాష్ట్ర స్థాయి సేవ అవార్డు లభించింది. ఈ మేరకు అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు కు విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో మదర్ థెరిస్సా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో గురుబ్రహ్మ రాష్ట్రస్థాయి సేవ అవార్డు ను ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ కళాశాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తు అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్న ప్రిన్సిపాల్ చలపతి రావు సేవలను మా అవార్డు కమిటీ సభ్యులు గుర్తించి, ఈ అవార్డు కు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పట్టాసి చలపతి రావు మాట్లాడుతూ సేవా దృక్పథంతో పని చేస్తున్న వ్యక్తులను గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ అవార్డు అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు అవార్డు గ్రహీత ను అభినందించారు

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/20/2025 12:00 AM Page 1






# ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం..

- పార్టీని కాదన్న వారికి పదవులు ఎందుకు...
- పార్టీ నుండి వెళ్లినవారు పదవులు కూడా రాజీనామా చేసి వెళ్ళాలి...
- ఎంపీపీ బోదుపు గోవింద్...

**ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

పట్టణంలోని వైసిపి కార్యాలయంలోని ఆదివారం ఎంపీపీ బోదుపు గోవింద్ పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోధుపు గోవింద్ మాట్లాడుతూ ఎవరైనా పార్టీని కాదన్న వారు పార్టీతో పాటు అనుభవించే పదవులను కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ పార్టీ నుండి గెలుపొంది పదవులు పొందిన వారు జనసేన పార్టీలోకి వెళ్లినవారు వైయస్సార్ పార్టీలో పొందిన పదవులను కూడా రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో పోరాటం చేయాలే తప్ప ఇలా ఒక పార్టీ నుండి గెలిచి మరొకపార్టీలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. శనివారం ఎంపీపీగా తనపై అవిశ్వాసం పెట్టిన నలుగురు కూడా వైసీపీ పార్టీనుండే టిక్కెట్లు పొంది గెలుపొంది పదవులను ఆశించారని ఇప్పుడు వారు జనసేన పార్టీలోకి చేరి అవిశ్వాస తీర్మానం పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తనకు వైసిపి పార్టీ స్థాపించినప్పటి నుండి తాను వైసీపీ పార్టీలోనే కొనసాగానని పదవులు ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని అన్నారు. జనసేన పార్టీలోకి నన్ను కూడా ఆహ్వానించారని పార్టీలోకి వస్తేనే ఎంపీపీ పదవి ఉంటాదని లేకపోతే పదవి పోతుందని ఎన్నోసార్లు నాపై ఒత్తిడి తెచ్చారని కానీ, పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను శిరసా వహిస్తానని నాకు పార్టీతో పాటు కార్యకర్తల ముఖ్యమని నాకు ఇప్పటివరకు అండదండలుగా ఉన్న పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీయే ముఖ్యం కాదని కొందరు తెలుసుకోవాలని అన్నారు. గతంలో ఎంపీపీ ఎన్నికల సమయంలో ఇదే జనసేనలోకి వెళ్లిన రాజాన శేషు ఎంపీపీ పదవిని ఆశించారని కానీ అప్పుడు ఎమ్మెల్యే ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు ఆదేశాలతోనే నాకు ఆ పదవి వచ్చిందన్నారు. నాకు తోడుగా పార్టీ మీద అభిమానంతో ఉన్న రమేష్ ను వ్యక్తిగతంగా అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాపల్లికి సంబంధించిన వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు వెంకట మాట్లాడుతూ పదవులు కావాలి అన్నప్పుడు గత ప్రభుత్వంలో వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తు మీద గెలిచినవారు రాజీనామా చేసి మరల ఎలక్షన్లలో పోటీ చేసి గెలుపొంది అప్పుడు పదవులు పొందాలే తప్ప ఇలా తప్పుడు దారిలో పదవులు ఆశించడం సమంజసం కాదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ పార్టీ వైసీపీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర మాట్లాడుతూ ప్రజలు అన్ని గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు పార్టీలు మారిన నాయకులకు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, జడ్పిటిసి సంధ్యారాణి రాము, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, దాసరి కుమార్, కొటారు కొండబాబు,డాక్టర్ త్రినాథ్, సంతోష్, వెంకట్, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పేట శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు
## కన్నుల పండుగగా ధన్వంతరి హోమం

**పాయకరావుపేట అక్టోబర్ 19 ప్రభాతవార్త**





స్థానిక శ్రీప్రకాష్ కళాశాలలో ప్రవచనకర్త, ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ కన్నాలయం గోపాలన్ రవీంద్రన్ కు సన్మానంశ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రి నందు ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ రిసర్చ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సిహెచ్.వి.కె. నరసింహారావు, రామసీత దంపతులు, వేద పండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల నడుమ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు కన్నాలయం గోపాలన్ రవీంద్రన్, ప్రవచన కర్త, ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు అతిథులుగా విచ్చేసారు. అతిథులను విద్యార్థులు కోలాటం , వేదపండితులు పూర్ణాహుతి తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు కన్నాలయం గోపాలన్ రవీంద్రన్ ను చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు కన్నాలయంగోపాలన్ రవీంద్రన్ మాట్లాడుతూ ఆయుర్వేదం మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప సంపద అని, ఆయుర్వేదం మనిషి ఆరోగ్యకరమైన జీవన విధానానికి దారిని చూపే ఒక దిక్సూచి అని, ప్రపంచ దేశాలు కూడా నేడు ఆయుర్వేద వైద్య ఆవశ్యకతను గుర్తించి ఈ వైద్య విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.ప్రవచనకర్త, ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు హాజరైన అశేష జనవాహిని తో మాట్లాడుతూ పుస్తకాల ప్రాముఖ్యత ను వివరించారు. పేరు ప్రఖ్యాతులు కలిగిన వ్యక్తుల జీవిత చరిత్ర చదవడం ద్వారా మనకు శ్రేయోభిలాషులకు కూడా జ్ఞానప్రాప్తి కలుగుతుందని, మానవ శరీరం ఒక అద్భుతమని, మన శరీరంలో మనస్సు ను అధీనంలో ఉంచుకొంటే అద్భుతాలు సృష్టించగలమని, మన శరీరం మనసు రెండూ బాగున్నప్పుడే భావితరాలకు ముందుతరాల విషయసంపద ను అందించగలమని తెలిపారు. గురువు స్మార్టం లేని వ్యక్తి అని ఉన్నత స్థితికి చేరడానికి గురువు ఒక దిక్సూచి అని పలువురు ప్రముఖుల జీవిత చరిత్ర నుండి మనం ఈ విషయాన్ని గ్రహించి గురువు కి మన జీవితంలో ఉన్నత స్థానం ఇవ్వాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ రిసెర్చ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సిహెచ్.వి.కె. నరసింహారావు మాట్లాడుతూ ఈ ధన్వంతరి జయంతి రోజున ఆయుర్వేదంలో విశిష్ట సేవలందించిన వారిని సన్మానించడంఎంతో ఆనందదాయకమని, కేరళ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన ఆయుర్వేద వైద్యాన్ని ఇక్కడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ ఆయుర్వేద చికిత్సాలయం స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆయుర్వేద ఆసుపత్రి ట్రస్ట్ డాక్టర్ యు.ఇందూలాల్, సైకలాజికల్ కౌన్సిలర్ అపర్ణ శర్మ, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్. విజయ్ ప్రకాష్, ఆయుర్వేద చికిత్సాలయ సలహాదారులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ప్రధాన వైద్యులు టి.రమేష్ బాబు, డాక్టర్ ఎమ్ .ఏ సుమయ్య, ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది, శ్రీ ప్రకాష్ ఉపాధ్యాయ బృందం ఆయుర్వేదం పై మక్కువ కల్గిన తుని , పాయకరావుపేటకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రోబో ట్రిక్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి..

**ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



పట్టణంలోని నేటి నుండి ప్రారంభం కానున్న భూలోకమాంబ పంచరాత్రుల మహోత్సవాల సందర్భంగా పట్టణములోని గుర్రప్ప కళ్యాణ మండపం ప్రక్కన రోబో ట్రిక్స్ ఎగ్జిబిషన్ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లా రమాకుమారి నిర్వాహకులతో మాట్లాడుతూ పంచరాత్రుల మహోత్సవాలలోని ఆఖరి రోజు శనివారం భారీగా ప్రజలు రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జానకిరామ్, మల్ల కొండబాబు, రాజు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు రవివంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తులసి కళ్యాణ మండపం ప్రారంభించిన ఎమ్మెల్యే

**చోడవరం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



విశాఖ డైరీ సహకారంతో చోడవరం మండలం నరసాపురంలో నిర్మించిన తులసి కళ్యాణ మండపాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్, ఎలమంచిలి మున్సిపల్ కార్పొరేషన్ చైర్పర్సన్ పిల్ల రమకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖ డైరీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో కళ్యాణ మండపాలు ప్రజలు రైతుల సౌకర్యార్థం నిర్మించారని చెప్పారు. రైతులు సేవలో విశేష కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ నాగ గంగాధర్, మండల టిడిపి అధ్యక్షుడు కనిశెట్టి సన్యాసిరావు, సర్పంచ్ దాడి అప్పారావు, ఎంపీటీసీ లక్ష్మీ సింహాచలం నాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు ఆదారి వెంకట్రావు, పిఎసిఎస్ చైర్మన్ బొడ్డేడ వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 124 మంది రైతులకు సుమారు 76 లక్ష ల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు.

## ఘనంగా అనకాపల్లి జిల్లా స్థాయి యోగా పోటీలు

**చోడవరం,అక్టోబర్ 19, ప్రభాతవార్త**



చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉపోదయ విద్యాసంస్థల ఆదివారం జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు అలాగే ఈ పోటీల్లో 24 మంది మహిళలు,24 మంది పురుషులు ఈనెల 25, 26 తేదీల్లో విశాఖపట్నం జరగబోయే రాష్ట్ర యోగా పోటీలకు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా స్పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పతంజలి యోగా శిక్షణ కేంద్రం చైర్మన్ పసుపర్తి అశోక్ యోగా గురువు పుల్లేటి సతీష్ జ్యోతి ప్రజలను చేయూత ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ చేతుల మీదుగా బహుమతిప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు కృష్ణ, డాక్టర్ అనిల్, గనిరెడ్డి, రమణమూర్తి, రమేష్, మాస్టర్ యోగా టీచర్స్ బోగవిల్లి గణేష్ ,రవితేజ పాల్గొన్నారు, ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా బర్కిరాల మోహన్ కుమార్ కోట్నాల హరి కిరణ్ పుల్లేటి గణేష్ వ్యవహరించారు.

## కలెక్టర్ పర్యటన రెండు రోజులు ముందు తెలియజేయండి.!

- అధికారులకు మత్స్యకారులు వినతి..
- 36వ రోజుకు చేరిన మత్స్యకారులు శాంతియుత దీక్షలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రజలు లేని సందర్భంలో కలెక్టర్ సమావేశాలు ఏర్పాటు చేస్తామనుకున్న నిర్ణయం సరైనది కాదని, రెండు రోజులు ముందు పర్యటన తెలియజేయాలని బల్క్ పార్క్ వ్యతిరేకంగా మత్స్యకారులు ఉద్యమ చేపట్టిన సందర్భంగా 36వ రోజుకు చేరిన నేపథ్యంలో మత్స్యకారులు స్పష్టం చేశారు. రాత్రి సమయంలో రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సమావేశాలు పెట్టే విధానం ఆవేదనకు గురి చేస్తుందని అన్నారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దు రాజయ్యపేట ముద్దు అనే నినాదంతో 36 రోజులుగా రిలే నిరాహార దీక్షలు . నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామంలో రాత్రి 8 గంటల సమయంలో రెవిన్యూ అధికారులు, ఆర్డీవో గ్రామానికి వచ్చి ఆదివారం ఉదయం 8 గంటల సమయానికి కలెక్టర్ వస్తున్నారని విషయం అంత తక్కువ సమయంలో తెలియజేయడం అన్నది సరైనది కాదని ,ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు టెంట్లో ఉన్న మత్స్యకారులకు ఆ విషయం చెప్పకుండా రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఆ సమాచార ఇవ్వవలసిన అవసరం ఏముంది దీక్షలో పాల్గొన్న మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఎవరి పనిలో వారు ఉన్న సందర్భంలో ఎవరు సమావేశానికి హాజరు కావడానికి వీలు లేని సందర్భంలో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పటం ప్రజల అభిప్రాయం లేకుండా పెట్టడం ఇబ్బందిగా ఉందని వారు స్థానిక విలేకరులు ఎదుట తెలిపారు. జిల్లా కలెక్టర్ మత్స్యకారులతో మాట్లాడినందుకు రెండు రోజులు ముందు తెలియజేయాలని, అందుకు అందరం సిద్ధంగా ఉంటామని, ఈ సందర్భంగా మత్స్యకారులు అధికారులకు తెలిపారు. బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడం వలన పచ్చటి పొలాలు నాశనం అవుతాయని, మత్స్య సంపద పూర్తిగా కనుమరుగవుతుందని, ప్రజలకు సముద్రం దూరం అవుతుందని , ఇలాంటి పరిణామాలు జరిగే బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక తీసుకోవాలని, ఇప్పటికైనా జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ స్పష్టమైన రీతిలో మత్స్యకారులకు తెలియజేయాలని తెలిపారు. బల్క డ్రగ్స్ పార్క్ వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి, మాజీ ఎంపీటీసీ మత్స్యకార నాయకులు తాజీలు,మహేష్, కాశి, మహేష్, రమణ ,సూరిబాబు, రామ్ చరణ్, కోదండ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగించుకోవాలి

- అదనపు ఎంఈఓ "నాగన్నదొర"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రతీనెలా మూడవశనివారం మండలంలో నక్కపల్లి,వేంపాడు, చినదొడ్డిగల్లు,గొడిచర్ల హైస్కూల్ కేంద్రాలుగా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సక్రమమైన రీతిలో ఉపయోగించుకోవాలని అందుకు సంబంధించి చేసుకోవాలని అదనపు మండల విద్యాశాఖాధికారి రుత్తల నాగన్న దొర పిలుపునిచ్చారు. శనివారం చినదొడ్డిగల్లు హైస్కూల్లో జరిగిన తరగతులను ఆయన పరిశీలించారు.అకడమిక్ క్యాలండరుపై దృష్టి సారించాల న్నారు. ఉత్సాహపూరితమైన వాతావరణంలో బోధన చేసి సత్ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.వ్రాతపూర్వకమైన అంశాలను అభ్యాసంచేయించాలన్నారు. దీనిలో భాగంగా తెలుగు కాంప్లెక్స్ ను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.జయశ్రీ, చినతల్లి లతో పాటు తెలుగు రిసోర్స్ పర్సన్ ఎన్.వి.ఎస్.ఆచార్యులు, హిందీ సుజనరంజని, ఇంగ్లీష్ ఎస్.ఫాల్గుణరావు,లెక్కలు సాంబశివరావు,సైన్స్ ప్రసాద్,సీతాకుమారి, సోషలు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి .ఉపాధ్యాయులు నానాజీ,కొండలరావు, సీ.ఆర్.పీ శేఖర్ తదితరులు హాజరయ్యారు.

## మాకవరపాలెంలో 7 కోట్ల 20 లక్షలతో రోడ్డు నిర్మాణం

**మాకవరపాలెం అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలానికి రోడ్లు నిర్మాణానికి 7 కోట్ల 20 లక్షలు మంజూరైనట్లు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రాచపల్లి జంక్షన్ నుంచి కోటఉవరట్ల మండలం కైలాస పట్నం వరకు బీటీ రోడ్డు అభివృద్ధికి 4కోట్ల 60 లక్షలు నిధులు మంజూరైనట్లు అయ్యన్నపాత్రుడు తెలిపారు. అదే విధంగా లచ్చన్న పాలెం కుసర్లపూడి మీదిగా రోలుగుంట మండలం వరకు 2కోట్ల 60 లక్షలు నిధులు మంజూరైనట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మాకవరపాలెం మండలానికి రెండు కోట్ల లక్షలు 84 లక్షలు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. మాకవరపాలెం మండలంలో తామరం గ్రామానికి చెందిన గంగిరెడ్ల సన్యాసినాయుడు రూ, 66,000 గంగవరం గ్రామానికి అక్క అమ్మాజీ రూ,1.24,000 వెంకయ్యపాలెం గ్రామానికి చెందిన అడిగర్ల మాతన్నకు 44,000, తూటిపాలకు చెందిన అడిగర్ల హన్సిక 30,000,బూరుగుపాలెం చెందిన జీవిరెడ్డి రెడ్డి ప్రసాద్ కు 20000 గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుల చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు అడిగర్ల శ్రీనివాసరావు, తాతబాబు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి : యుటిఎఫ్

**నక్కపల్లి ,ప్రభాతవార్త**

అక్టోబర్ 18 న జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంనకు హాజరైన ఉపాధ్యాయులు బయట టైము నమోదు కాలేదని సమాధానం సమర్పించాలని, మండల విద్యాశాఖధికారులు గ్రూప్ లలో సమాచారం పెట్టడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని విశాఖ జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు అంబేద్కర్ అన్నారు. ఉపాధ్యాయులు హాజరు వేయడానికి ప్రయత్నించి నప్పటికీ సర్వర్ బిజీగా ఉండటం, సాంకేతిక కారణాల రీత్యా హాజరు నమోదు కాకపోతే దానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదని,దీనికి సిఎస్సి ఈ వారే భాధ్యత వహించాలని,సంజాయిషీలు కోరడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని విశాఖపట్నం జిల్లా అధ్యక్షా ,ప్రధాన కార్యదర్శిలు దాసరి నాగేశ్వరరావు టిఆర్ అంబేద్కర్ లు డిమాండ్ చేశారు. భౌతిక హాజరనే పరిగణలోకి తీసుకోవాలని తెలియజేస్తూ అధికారుల వైఖరిలో మార్పు రాని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కలెక్టరేట్లో సోమవారం పీజీఆర్ఎస్ రద్దు

**విశాఖపట్టణం, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

దీపావళి ప్రభుత్వ సెలవు దినం కారణంగా సోమవారం కలెక్టరేట్లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని, కావున ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. వచ్చేవారం యథావిధిగా వినతుల స్వీకరణ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

## నేటి నుండి భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వాములు పంచ రాత్రి మహోత్సవములు

- ఉత్తరాంధ్రాకే పెరుగాంచిన పంచరాత్ర మహోత్సవములు..

**ఎలమంచిలి,అక్టోబర్ 19,ప్రభాతవార్త**





పట్టణంలోని ఉత్తరాంధ్రలోనే పేరుగాంచిన భూలోకమాంబ ,సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల పంచ రాత్రి మహోత్సవములు దీపావళి రోజు నుండి నాగుల చవితి రోజు వరకు ఈ మహోత్సవములను నిర్వహిస్తారు. పట్టణంలోని తులసి నగర్లో వేంచేసిన భూలోకమాంబ అమ్మవారు, పాత వీధిలోని వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో పట్టణంలోని ప్రధాన రోడ్డు నుండి ఆలయం వరకు భారీ స్థాయిలో విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశాఖ డైరీ చైర్మన్, ఆలయ ధర్మకర్త, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ పంచరాత్రి మహోత్సవములను నిర్వహిస్తున్నారు. ఆఖరి రోజు నాగుల చవితి రోజున భారీ స్టేజ్ ప్రోగ్రాములతో లక్షలాదిమంది భక్తులు పాల్గొని భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వాములను దర్శించుకుంటారు. ఈ మహోత్సవములు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. దీపావళి రోజు నుండి ప్రారంభమయ్యే ఈ మహోత్సవములలో ప్రతిరోజు ఆలయాలు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు.

## శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. వేద పండితుల ఆశీర్వాదం అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు.

## అద్భుత చిత్రం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన్న దొడ్డుగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి దీపావళి పండుగ సందర్భంగా ఒక మహిళ దీపంతో ముందుకు సాగుతూ ఉన్న చిత్రాన్ని చెక్కపై చెప్పారు. ఇది చెక్కడానికి గంటన్నర సమయం పట్టిందని రవి తెలిపారు.

## 23న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఈనెల 23న గురువారం నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని కోరారు.

## ఆరోగ్యవంతమైన గ్రామాలే మన లక్ష్యం: ఎంపీడీవో దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆరోగ్యవంతమైన గ్రామాలకు మన లక్ష్యయంగా ప్రతి ఒక్కరము పనిచేద్దామని ఎందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పంచాయతీల పరిధిలో డిప్యూటీ ఎంపీటీవో కే చలపతిరావు పర్యవేక్షణలో పలు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు ,ప్రతిజ్ఞలు నిర్వహించారు. నక్కపల్లి సచివాలయ పరిధిలో కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో కట్టుబడి ఉందామని, అందుకు అనుగుణంగా పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే విషయంలో ప్రతి ఒక్కరము ప్రజలు చైతన్యవంతులు చేద్దామని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు సచివాలయ సిబ్బందికి అంగన్వాడీ కార్యకర్తలకు శానిటేషన్ సిబ్బందికి పారిశుధ్య నిర్మూలన విషయంలో ఏ విధంగా ప్రజలను భాగస్వాములు చేయాలి అనేది పలు సూచనలు చేశారు. రోడ్లపై ఎక్కడ కూడా తడి పొడి చెత్త ఉండడానికి వీల్లేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది అందులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు కార్యాలయం సిబ్బంది, అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా అధికారులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



విజన్ 2049 కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన విజన్ సెంటర్ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి సందీప్, డిఆర్డిఏ పిడి సచితా దేవి, మండల ప్రత్యేక అధికారి విజయ్లు కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మధ్యకాలంలో ఈ విజన్ సెంటర్తో పాటు మండల పరిషత్ కార్యాలయాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో ఎంపీడీవో దెందుకూరు సీతారామ రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జడ్పిటిసి గోసల కాసులమ్మ పర్యవేక్షణలో తీర్చిదిద్దిన ఈ కార్యాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎంపీడీవోతో పాటు డిప్యూటీ ఎండిఓ కె. చలపతిరావు కార్యాలయ సిబ్బందిని ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో ఈ విజన్ సెంటర్ ద్వారా ప్రజలను మరింత అభివృద్ధి కార్యక్రమాల్లో చైతన్యవంతులు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఏపిఎం శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యం ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి ఉన్నారు.




## 22న పాడేరులో మాడగడ వ్యూ పాయింట్ పై చర్చ

*- ప్రభావిత గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ, పెసా నాయకులు హాజరుకావాలని వినతి*

*- అటవీ శాఖ అరకు రేంజ్ అధికారి కోటేశ్వరరావు*

**అరకులోయ అక్టోబర్ 19, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని మాడగడ వ్యూ పాయింట్ పై నెలకొన్న పరిస్థితులు పై ఈనెల 22వ తేదీ బుధవారం నాడు ఉదయం 11:30 గంటలకు పాడేరు ఐటిడిఏ పిఓ ప్రాంగణంలోని ఫిర్యాదుల విభాగం మందిరంలో ఉన్నతాధికారు ల సమక్షంలో చర్చా సమావేశం జరుగుతుందని , ఈ సమావేశానికి మాడగడ వ్యూ పాయింట్ ప్రభావిత ప్రాంతాలైన మాడగడ, పకనకుడి గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, సొసైటీలు, పేసా కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని అటవీశాఖ అరకు రేంజ్ అధికారి కోటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాడగడ వ్యూ పాయింట్ వద్ద నెలకొన్న పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించేందుకు ఉన్నతాధికారుల సమక్షంలో చర్చా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పాడేరు డీఎఫ్ఓ తెలిపినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి తప్పనిసరిగా ప్రభా విత ప్రాంతాల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పీసా కమిటీ నాయకులు హాజరుకావాలని కోరారు. అలాగే ఈనెల 21వ తేదీ మంగళవారం సాయంత్రం ఐదున్నర గంటలకు పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా, మండల స్థాయి అధికారులతో ఇదే విషయంపై పాడేరు డిఎఫ్ఓ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాడగడ వ్యూ పాయింట్ అటవీ శాఖ భాగంగా అయినందున, ఆ ప్రాంత అభివృద్ధిలో భాగంగా అటవీ శాఖ ఉన్నతాధికారులతో సి బి ఈ టి ప్రతిపాదనలు జరిగినందున ఆ ప్రాంతంలో టూరిజం అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాలు కల్పన, మాడగడ, పకనగుడ గ్రామాల ప్రజల ఉపా ధి అవకాశాలు మెరుగు సంబంధిత అంశాల మేరకు చేపట్టే చర్యల్లో భాగంగా వ్యూ పాయింట్ వద్ద తలెత్తన పరిస్థితులపై ఈ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు రేంజర్ కోటేశ్వరరావు స్పష్టం చేశారు.

## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ ముగింపు కార్యక్రమం..

**పాడేరు,అక్టోబర్19, ప్రభాతవార్త**



అంగరంగ వైభవంగా నిర్వహించారు.వ్యాసరచన, చిత్రాలేఖన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అవార్డ్స్ ప్రదానం చేశారు. అలాగే దీపాలు వెలిగించి ఆకాశం దీపాలను ఎగరవేశారు. అల్లూరి జిల్లా షాపింగ్ ఫెస్టివల్ ను కూడా ప్రజలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమల శ్రీ పూజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడెమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ దొన్ను దొర, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణ రావు అసిస్టెంట్ కలెక్టర్ .సాహిత్ , వాణిజ్య ఉప కమిషనర్ పద్మజ ఇంచార్జి ఆర్డీఓ లోకేశ్వర రావు, మరియు వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్లు రమేశ్ కుమార్, నూక రాజు, అచ్చయ్య మరియు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## వంజంగి వ్యూ పాయింట్ సమస్య పరిష్కారానికై

# 22 నపాడేరు ఐటిడిఎ లో సమావేశం

### : జిల్లా కలెక్టర్,పీఓ,ఆర్డీఓ, డిఎఫ్ఓ హాజరు

**పాడేరు,అక్టోబర్19, ప్రభాతవార్త**

పాడేరు మండలం ప్రముఖ పర్యాటక ప్రదేశం వంజంగి వ్యూ పాయింట్ పూర్తిగా రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్నందువలన అక్కడ ఎకోటూరిజం ప్రారంభించడానికి, అటవీశాఖ కొంత నిధులు కేటాయించి. కనీస అవసరాల నిమిత్తం టూరిస్ట్ల కొరకు కొన్ని అభివృద్ధి పనులు ప్రారంభించామని అటవీశాఖ రేంజ్ అధికారి ఏ.ప్రేమ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబరు నెల మొదటి నుంచి టూరిస్ట్స్ ల నుండి, తగు రుసుము, సేకరణ కూడా అమలు చేయనున్నామన్నారు. వనజంగి టూరిజం వ్యవహార భాధ్యతలను అటవీశాఖకు అప్పగిస్తూ ఈ సంవత్సరం ఫిబ్రవరి లో జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. అయితే కొంత మంది వ్యక్తులు సొసైటీ పేరుతో వనజంగి గ్రామ ఫరిది చెక్ గేట్ పెట్టి రుసుము వసూలు చేస్తున్నట్టు మా దృష్టి కి వచ్చిందని రేంజ్ అధికారి ప్రేమ తెలిపారు.. ఈ పరిస్థితుల దృష్ట్యా డివిజనల్ ఫారెస్ట్ అధికారి టూరిజం ప్రభావిత గ్రామాలయిన ప్రముఖ వ్నజంగి, లగిసపల్లి, కాడలి పంచాయతీ లే కాకుండా మిగిలిన టూరిజం ప్రభావిత గ్రామాలు ఇందులో పాల్గొనడానికి ఆసక్తి గల ప్రజలు, సొసైటీలు. ఎన్జీఓ లు ప్రజాప్రతినిదులు గ్రామ పంచాయతీ సభ్యులు, పీసా కమిటీ సభ్యులు లందరితో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు రేంజ్ అధికారి ప్రేమ తెలిపారు. కావున పైన పేర్కొన్న వారందరూ ఈ నెల 22 వ తేదీ(బుదవారం) ఉదయం 10 గంటలకు పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో తమ తమ వినథులపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నామని ఆమె తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐటిడిఎ పిఓ తిరుమణి శ్రీ పూజ, పాడేరు డిఎఫ్ఓ సందీప్ రెడ్డి,ఆర్డీఓ లోకేశ్వరరావు పాల్గొననున్నారని రేంజ్ అధికారి ప్రేమ తెలిపారు.కావునా సంబంధిత పంచాయితీ ప్రజలు తప్పకుండా పాల్గొని సమస్యను పరిష్కరించుకోవాలని పాడేరు అటవీశాఖ రేంజ్ అధికారి ప్రేమ కోరారు.

## సంజీవనగరం ఆర్ అండ్ బి రహదారి పై పడిన చెట్టు..

**రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త**

కుండపోతగా కురుస్తున్న వర్షాలకు సంజీవనగరం ఆర్ అండ్ బి రహదారిపై ఆదివారం రాత్రి అడ్డంగా పడింది. రాజవొమ్మంగి నుండి ఏలేశ్వరం వైపు వెళ్లే వాహనాలకు కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెట్టును తొలగించకుండా స్థానికులు రోడ్డు అంచున ఖాళీ చేయడంతో రాకపోకలు ప్రారంభమైనాయి. మండలంలో దూసరపాము జంక్షన్ నుండి బోయపాడు, జడ్డంగి నుండి కొమరాపురం మీదుగా గొంటువాని పాలెం, చెరుకుంపాలెం నుండి జె. అన్నవరం వరకూ ఉన్న ఈ ప్రాంత ఆర్ అండ్ బి రహదారికి ఇరుప్రక్కల ప్రమాధకరంగా ఉన్న చెట్లు తొలగించా లని, రోడ్లకు ఇరుప్రక్కల తుప్పలను కూడా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



# అక్రమంగా తరలిస్తున్న 97 కేజీల గంజాయి స్వాధీనం

**- ఒక లక్ష 7 900 నగదు, రెండు వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం - చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా**






**గూడెం కొత్త వీధి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఏజెన్సీ లో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. ఆదివారం స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నవరం పంచాయతీ గొడ్డు గుర్రాల మెట్ట ప్రాంతంలో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .వినోద్ బాబు సూచనలతో ,అన్నవరం ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తరుణంలో ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై అటుగా ప్రయాణిస్తుండడంతో వారిని ఆపి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. కొంతసేపటి తర్వాత ఎర్టిగా కారు ,టాటా ఏఎస్ వ్యాన్ అటుగా వస్తుండడంతో వాహన తనిఖీలలో భాగంగా వాహనాలను ఆపి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నాలుగు చక్రాల వాహనాలపై అనుమానం రావడంతో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో టాటా ఏస్ వ్యాన్ వాహనం అడుగు భాగంలో గంజాయిని ఉంచి దానిపై అనుమానం రాకుండా ప్లేట్లను పరిచారన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వాహనం అడుగు భాగంలో గంజాయిని ఉంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. తనిఖీల్లో భాగంగా సుమారు 97 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో అక్రమ రవాణాకు సంబంధం ఉన్న ఏపీ 31 టిఎఫ్ 57 83 నెంబరు గల టాటా ఏసీ వ్యాన్ తో పాటు టిఎస్ 16 ఈటి 69 83 నెంబరు గల ఎర్టిగా కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో నాలుగు చక్రాల వాహనాలకు ముందు ద్విచక్ర వాహనదారులు పైలట్లుగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో ఎవరైనా ఉన్నారా? లేదా అనే విషయాలపై రెక్కి నిర్వహించారు అన్నారు దీంతో పట్టుబడిన వారి నుంచి పూర్తి వివరాలు సేకరించగా మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని విషయం వెలుగు చూసిందన్నారు ఈ సందర్భంగా వాహనాలలో అక్రమంగా రవాణా చేస్తున్న 97 కిలోల గంజాయి తో పాటు రవాణాకు కారణమైన రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా 1 లక్ష, 7వేల, 900 నగదును, ఎనిమిది మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ బయట మార్కెట్లో సుమారు పది లక్షల రూపాయల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ మేరకు అక్రమ రవాణాకు కారణమైన తొమ్మిది మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు .మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే పరారీలో ఉన్న వారిని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా పట్టుబడ్డ వారిలో నలుగురు తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందినవారుగా గుర్తించామన్నారు. అలాగే ముగ్గురు చింతపల్లి మండలానికి చెందినవారుగా మరో ఇద్దరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మన్యం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించడంతోపాటు ,విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం .వినోద్ బాబును ,అన్నవరం ఎస్సై వీరబాబును ఏఎస్పీ నవజ్యోతి మిత్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై వి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతో విడ్డూరం.. మేడిబోయిన మేకపోతు గాంభీర్యం ఆదివాసి జేఏసీ నేతల వ్యంగాస్త్రం

**కొయ్యూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**



ఆదివాసీ జెఏసి ఆదివాసీ చట్టాలు అతిక్రమించిన మేడిబోయినవారు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం విడ్డూరమని ఆదివాసీ జెఏసినేతలు మొట్టడం రాజబాబు,పాడి లోవరాజు, నర్సి పాపారావు వ్యంగాస్త్రం విసిరారు. మండలంలోని కొయ్యూరు గ్రామంలో 1/59,1/70 చట్టాలకు వ్యతిరేకంగా సర్వే నెం.లు 881, 313, 323 లలో గల 4.30 ఎకరాల భూమి మద్దికొండ జోగిరాజు,వేప సత్యనారాయణలదని. వారిద్దరూ గిరిజనేతరులని.అడంగల్ లో మద్దికొండ జోగిరాజు పేరు మీద 1975లో, వేప సత్యనారాయణ పేరు మీద 1994లో నమోదైందన్నారు. 1/59,1/70 భూబదాలయింపు నిషేధ చట్టానికి వ్యతిరేకంగా ఈ నమోదులు ఎట్లా అయ్యాయన్నారు. వేప సత్యనారాయణ భూమికి సాగుదారుడుగా మేడిబోయిన బద్రరావు ఎలా అయ్యాడన్నారు.1970 కి ముందు వేప సత్యనారాయణ దగ్గర కొన్నామంటున్నారని.కానీ 1/17, 1/59 చట్టాలను అతిక్రమించారన్నారు. 1970 కి ముందే మేడిబోయిన బద్రరావు కొంటే 199495సం.లో అడంగల్ లో వేప సత్యనారాయణ పేరు ఎందుకు ఉందన్నారు.మేడిబోయిన బద్రరావు పేరు ఎందుకు లేదన్నారు.వేప సత్యనారాయణ బ్రహ్మం కాదు బ్రాహ్మణుడు అంటున్నారని.ఆదివాసీలకు బ్రహ్మంకి బ్రహ్మణుడికి తేడా తెలియదని కించపరిచే వ్యాఖ్య కాదా?,ఒకవేళ వేప సత్యనారాయణ బ్రాహ్మణుడయితే మాత్రం బ్రహ్మం పని చేయకూడదని లేదు కదా,వారి తాత చక్రరావు అని అందుకే చక్రమాన్యం అంటున్నారని మరో కించపరిచే వ్యాఖ్య చేశారన్నారు.వారి తాత చక్రరావుకు కొయ్యూరుకు సంబంధం లేదని,వారి తండ్రి బద్రరావు ఇల్లరికం అల్లుడని గుర్తు చేసారు.పంట పొలాన్ని ప్లాట్స్ గా అమ్మడం నాల చట్టానికి వ్యతిరేకం కాదా?,ఆదివాసీల మీద,ఆదివాసీల చట్టాల మీద గౌరవం ఉంటే ఆ భూమిని వదులు కోవాలి కానీ, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం మంచిది కాదని హితవు పలికారు.

## వినాయక గుడిలో చోరీ.. హుండీ ధ్వంసం

**కొయ్యూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం వినాయక గుడిలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగినట్టు భక్తులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోనికి ప్రవేశించి హుండీని ధ్వంసం చేసి అందులో ఉన్న కొంత నగదును పట్టుకెళ్లిపోయినట్టు భక్తులు తెలిపారు. ఇదిలా ఉండగా మామూలు సమయంలోనే వినాయక గుడిలో జరగని చోరీ, ప్రస్తుతం అయ్యప్ప భక్తులు ఎక్కువగా ఉండి, ఆలయంలో పూజలు నిర్వహించుకుంటూ, ఆలయానికి తరచూ వస్తూపోతూ ఉన్న సమయంలోనే ఈ చోరీ సంఘటన జరగడం స్థానికులను విస్మయానికి గురిచేస్తుంది.

## బాణసంచా దుకాణాలను అధికారులు తనిఖీలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త**



దీపావళి సందర్భంగా రాజవొమ్మంగి, జడ్డంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దీపావళి మందుగుడు సామాగ్రి దుకాణాలను ఆదివారం రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎస్.ఐ.లు శివకుమార్, చిన్నబాబు తనిఖీలు చేశారు. ప్రమాద నివారణకు అవసరమైన నీళ్లు, ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని విక్రయదారులకు తహసీల్దారు అల్లు సత్యనారాయణ సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎస్.ఐ.లు శివకుమార్, చిన్నబాబు, వీఆర్వోలు గొర్లె సూర్యాకాంతం, సీతారపు నానాజీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్లను జిసిసిలో నిర్వీర్యం చేయవద్దు

**న- చింతపల్లి ఎంపిపి కుమారి కోరాబు అనూష దేవి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య**

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 19 ప్రభాతవార్త**



గిరిజన కార్పోరేషన్ అధ్వర్యంలోని ఎం ఎల్ ఎస్ పాయింట్లు ద్వారా సివిల్ సప్లయి కి సంబంధించిన బియ్యం ,పంచదార, మొదలగు నిత్యావసర సరుకులు డిఆర్ డిపోలకు సరఫరా చేసే వారు. దానికి సంబంధించి గిరిజన కార్పోరేషన్ కు కొంత ఆదాయం వచ్చేది.అంతేకాకుండా గతంలో బియ్యం ఖాళీ సంచుల ద్వారా కూడ కార్పోరేషన్ కు మంచి ఆదాయం వచ్చేది. కానీ కూటమి ప్రభుత్వం, అధికారులు, గిరిజన కార్పోరేషన్ ను నిర్వీర్యం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దీనివలన ఎం.ఎల్.ఎస్ పాయింట్లు లో ఇప్పటివరకు పనిచేసిన గిరిజన కార్పోరేషన్ ఉద్యోగుల పరిస్థితి ఏమిటి అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిసిసి ఎండీ గారు పాలకమండలి స్పందించి ఎం ఎల్ ఎస్ పాయింట్లు అన్నీ జిసిసి ఆద్వర్యం లోని వచ్చే లా చేసి సంస్థ మనుగడను కాపాడి సంస్థ ను పూర్వవైభవం లోని తెచ్చేదానికీ కృషి చేయాలని కోరుతున్నారు.

## రాష్ట్రపతిని దృష్టికి మన్యం సమస్యలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త**





ఢిల్లీలో జరిగిన ఆదికర్మ యోగి కార్యక్రమానికి వెళ్లి రాష్ట్రపతిని కలవడం జరిగిందని బడదనాంపల్లి గ్రామానికి చెందిన పీసా ఉపాధ్యక్షులు గొల్లపూడి సత్తిబాబు అన్నారు. యోగా, ఆధ్యాత్మికత, వ్యక్తిత్వ వికాసం వంటి విలువలు మన జీవితాల్లో చోటు చేసుకుంటాయని సత్తిబాబు అన్నారు. రంపచోడవరం ఐ. టి. డి. ఏ నుండి ఢిల్లీ వెళ్లి అక్కడ మాగిరిజన ప్రాంతంపై జీడి పిక్కలు ప్యాక్టరీ పెడితే చాలా మంది గిరిజనులకు ఉపాధి ఉంటుందని, రహదారులు, త్రాగునీటి, విద్యుత్ పలు సమస్యలను తెలియజేయడం జరిగిందని సత్తిబాబు అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిప్పు కళ్యాణ్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కలెక్టర్ దినేష్ కుమార్, పి ఓ స్మరణ్ రాజ్ కు సత్తిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయితీ సత్తిబాబు కుటుంబమంతా రాజకీయ గుర్తింపు పొందిన వారు కావడం విశేషం. సత్తిబాబు అక్క రాజవొమ్మంగి సర్పంచ్ రమణి, మరదలు బడద నాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, తమ్ముడు లబ్బర్తి ఎంపిటిసి, మండల టిడిపి అధ్యక్షులు, ఏ. పి.ఐ.ఐ.సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు ప్రజాప్రతినిధులుగా ఒకే ఇంటిలో ముగ్గురు టిడిపి పార్టీ నుండి పనిచేస్తున్నారు. రమణి, పెద్దిరాజు లు కూడా ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలకు మండలం నుండి వెళ్ళి పాల్గొనడం జరిగింది.

## పి. హెచ్. సి వైద్యులు సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవాలి..

### - గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రామారావు

**రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ వైద్య సేవలను అందించడానికి వైద్యులు రావడం అరుదు అని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లోదొడ్డి పంచాయతీ సర్పంచ్ లోతా రామారావు అన్నారు. గిరిజన ప్రాంతంలో పని చేస్తున్న వైద్యులకు ప్రమోషన్లు, అలవెన్స్ లు, 104 ద్వారా అదనపు విధులు నిర్వహించినందుకు ఇవాల్సి న పెండింగ్ బిల్లులు ఇలా వారి న్యాయ మైన సమస్యలను పరిష్కరించి వారు విధుల్లో పాల్గొనేలా చూడాలని రామా రావు అన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ వైద్య సేవలు పొందడానికి వెళ్లి వైద్యాధికారులు లేక వెనక్కి వస్తున్నారని రామారావు అన్నారు.

## పాత్రికేయులపై అక్రమ కేసులపై నిరసన.. వినతిపత్రం

**రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త**



పత్రికా కార్యాలయాలు, సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులను నిరసిస్తూ ది రాజవొమ్మంగి అల్లూరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అరిపాక సూరిబాబు ఆధ్వర్యంలో పాత్రికేయులు నిరసన ర్యాలీని చేసారు. తహసీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీని నిర్వహించి తహసీల్దారు అల్లు సత్యనారాయణకు వినతిపత్రాన్ని ఇచ్చారు. పత్రికా స్వేచ్ఛ కు సంకెళ్లు వేయడం తగదని సూరిబాబు అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఆరిపాక సూరిబాబు, ఉపాధ్యక్షులు ఊటాల ఉదయభాను, సెక్రటరీ పుట్టా రామరాజు, తూపాటి వీర్రాజు, తాటితూరి సాయివినీత్, పి. రాజారత్నం పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

**పాడేరు,అక్టోబర్19, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు పాడేరు గ్రామస్తులు బొజ్జ త్రినాధరావు కుమార్తె ప్రమోదిని వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు ప్రయవేక్షించగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లాలో అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు

### ఘనంగా నిర్వహించేందుకు సంసిద్ధమైన జిల్లా పోలీసు శాఖ



శ్రీకాకుళం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు ఈ నెల 21వ తేదీ నుండి మంగళవారం నుండి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆదివారం తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను, త్యాగాలను కొనియాడుతూ ఈ స్మారకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. ఈనెల 21వ తేదీ నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ స్మారకోత్సవాలు నిర్వహించనున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసులను గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ స్మారకోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అక్టోబరు 21న అమరవీరుల సంస్మరణ దినం. ఈ నెల 21 ఉదయం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమర వీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించనున్నారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పోరాటమే గాక విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలను అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్య మైన జంక్షన్లు, పబ్లిక్ ప్రదేశాల్లో అమర వీరులను స్మరిస్తూ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. 21 తేదీన జిల్లా కేంద్రంగా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించి అక్టోబరు 22 నుండి 31 తేదీలలో ఎచ్చెర్లలోని పోలీసు కళ్యాణ మండపంలో పోలీసులు ఆయుధాలు, పరికరాలు, సాధనాలు మరియు సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్ హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన చేయనున్నారు. అలాగే జిల్లాలోని పోలీసు అమర వీరుల గ్రామాల సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమరులైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ జ్ఞాపికలను అందజేస్తారు. ఈనెల 24 నుండి 27తేదీల మధ్యలో జిల్లాలోని, అన్ని సబ్ డివిజన్ల పరిధిలో వ్యాసరచన వక్తృత్వపు పోటీలు విద్యార్థులకు నిర్వహించనున్నారు. ఈ నెల 22 నుండి 30 తేదీల మధ్యలో జిల్లాలోని మూడు సబ్ డివిజన్లలో దేశభక్తిని తెలిపే ఒపెన్ థియేటర్లలో సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తులను అణచివేస్తూ త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు దేశభక్తిని తెలిపే సందేశాత్మక మైన చిత్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శించనున్నారు. ఈ నెల 22 నుండి 30 తేదీల మధ్యలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు విభాగంలో స్పోర్ట్స్, మారథాన్, సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగు తుంది. ఈ నెల 21 నుండి 31 తేదీల మధ్యలో జిల్లాలోని బ్లడ్ డొనేషన్ క్యాంపులను, అన్ని సబ్ డివిజన్లలో పోలీసు కుటుంబాలకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారు. 30న పోలీసు అమర వీరుల కుటుంబాల్లోని ప్రత్యేక విజయాలను సాధించిన వారికి సన్మానం చేయడం, వారి సేవలను ప్రశంసించ నున్నారు. 31న జిల్లా కేంద్రంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం యూనిట్ రన్, సాయంత్రం కొవ్వొత్తులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నెల 31వ తేదీతో పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు ముగియనున్నాయి.

## శ్రీకూర్మ క్షేత్రానికి మహర్దశ : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:



ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆదివారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణ మధ్య స్వాగతం పలికారు. శ్రీకూర్మ నాథున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. పురాణ ప్రాశస్త్యం గురించి తెలుసుకున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాలను ఎలా వృద్ధి చేయొచ్చో క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడారు. శ్రీ కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ పునరుద్ధరణకు కోసం పూజలు జరిగే 7వ శతాబ్దానికి చెందిన ఏకైక పురాతన కూర్మనాథ ఆలయాన్ని మరింత వృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం బోర్డు మెంబర్లు, స్థానికులు, జిల్లా అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేసేనట్లు స్పష్టం చేశారు. గోడలు, స్తంభాలు, కొన్ని చోట్ల విగ్రహాలను జీర్ణోద్ధరణ చెయ్యాల్సిన పరిస్థితి ని వివరించారు. ఇందుకోసం ఈ ప్రాశస్త్య తెలిసిన నిపుణులతో పనులను చెయ్యాలని ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఆలయ విశిష్టతను మరో మెట్టు ఎక్కించేలా సంప్రదాయాలకు భంగం కలుగ కుండా వ్యవహారాన్ని నడిపే వ్యక్తుల విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఇప్పటికే శోధించా రని తెలిపారు.ఆలయ ధర్మకర్తగా ఉన్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఇప్పటికే ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఆలయ పునరుద్ధరణతో పాటు, నిత్యాన్నదానం, అతిథిగృహ, పిండ ప్రదానం కోసం కొత్త భవనం, పుష్కరిణి ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో మొదటి విడతగా శ్వేత పుష్కరిణి, పిండ ప్రధాన ప్రాంతంలో భవనం, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చెయ్యనున్నాం. ఇందుకోసం ఇండిగో సంస్థ సి.ఎస్.ఆర్ నిధుల నుండి రూ.50 కోట్ల రూపా యల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.శ్రీకూర్మ క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి అవకాశం ఉందని ఆలయంలో అభివృద్ధి లేదు అని బాధపడేవారు మరికొద్ది రోజుల్లో కొత్త శ్రీకూర్మంను చూస్తారని స్పష్టం చేశారు. శ్రీకాకుళం పరిసర ఆలయాలలో సంప్రదాయాలకు అభివృద్ధి చేస్తే జిల్లా అభివృద్ధి సైతం సాధ్యం అవుతుందని, పురాతన ఆలయాల్లో భక్తులకు మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోడ్పాటుతో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం, దేశం అభివృద్ధి వైపు పయనిస్తోందని, డబుల్ ఇంజన్ సర్కారు డబుల్ స్పీడ్‌తో వెళ్తుందని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ఈ పదపారు నెలలు మరింత ప్రత్యేకమైనదని అభివృద్ధి విష యంలో రాష్ట్రం ఒక అడుగు వేస్తే కేంద్రం రెండు అడుగులు సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.

## పండగ పూట కాంట్రాక్టర్లు పస్తులేనా?

### ఏడు నెలలుగా నిలిచిపోయిన ఉపాధి హామీ బిల్లులు చెల్లింపులు



సీతంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

దసరా, దీపావళి పండగ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటిలో టపాసాలతో కుటుంబ సభ్యుల ఆనందంగా గడపాల్సిన పరిస్థితులు ఏడు నెలలుగా నిలిచిపోయిన ఉపాధి హామీ బిల్లులతో కాంట్రాక్టర్లు మాత్రం పస్తులు ఉండవలసిన పరి స్థితి నెలకొంది. ఈ ఏడాది మార్చి 12 వరకు పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లింపులు చెల్లించినప్పటికీ ఆ తరువాత చేపట్టే పనులకు సంబంధించి బిల్లులు చెల్లింపులు ప్రభుత్వం ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసే చిన్న తరహా కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఐదు కోట్ల మేర ఉపాధి హామీ మెటీరియల్ పేమెంట్ చెల్లించవలసి ఉన్నప్పటికీ ఇంతవరకు చెల్లించని పరిస్థితి నెలకొంది. చిన్న తరహా కాంట్రాక్టర్లు వడ్డీలకు తెచ్చిన అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం దీపావళి పండుగ రోజైనా బిల్లులు పడ తాయని ఎంతో ఆశగా ఎదురుచూసిన కాంట్రాక్టర్లకు నిరాశే ఎదురైంది. బిల్లులు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితి ఉండడంతో చాలామంది కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని ముందుకు వచ్చి అప్పులు చేసి పనులు చేసిన కాంట్రాక్టర్లకు నెల తరబడి బిల్లులు అవ్వకపోవడంతో తీవ్ర మానసికను గురి అవుతున్నారు. గతంలో నెల తరబడి ఉపాధి హామీ బిల్లులు పెండింగ్ ఉండేవి కాదని ప్రస్తుతం బిల్లులు పెండింగ్ ఉండడం వలన తాము వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు గురి అవుతున్నామని ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలని పలువురు కోరుతున్నారు.


## జాగ్రత్తలు పాటించి దీపావళి జరుపుకోవాలి



కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు ఆదివారం తెలియజేశారు. ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. మన రాష్ట్రం మరోసారి వెలుగులా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ధ్యేయమని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటు న్నామని ఆయన తెలిపారు. రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చూపుతున్న నాయకత్వం వల్ల రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసం కూటమి ప్రభుత్వానికి బలమని, ప్రతి ఒక్కరి ఇంట్లో దీపాలు వెలిగేలా ఆర్థికాభివృద్ధి, అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## 21 మంది బాలి యాత్ర... బాలి దీక్ష



జలుమూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

మండలంలోని శ్రీముఖలింగం పుణ్యక్షేత్రంలో మధుకేశ్వర స్వామి సన్నిధిలో బాలియాత్ర విజయాన్ని కాంక్షిస్తూ 21 మంది భక్తులు( బాలయాత్ర కమిటీ సభ్యులు) బాలి దీక్షను తీసుకోవడం జరిగింది. ఈ 21 రోజుల కూడా నియమ నిష్ఠలతో ఉండి, బాలియాత్రను విజయవంతం చేయడానికి సంకల్పం తీసుకున్నారు. ఈ భాదయాత్రను బాలి ఉత్సవ్‌గా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ పాదయాత్రలో కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని, ఆ మధుకేశ్వర స్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని బాల యాత్ర కార్యనిర్వహక కమిటీ వారు కోరారు.

## 'డీజే' నిర్వాహకులు పోలీసుల ముందస్తు అనుమతులు తీసుకోవాలి -కొత్తూరు సిఐ చింతాడ ప్రసాద్ వెల్లడి



కొత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

గ్రామాల్లో జరిగే పెళ్ళిళ్ళు, ఫంక్షన్‌లు, మరే ఇతర కార్యక్రమాలకైనా ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్ అనుమతులు లేకుండా 'డీజే'లు ఏర్పాటు చేసిన యెడల ఆయా నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా డీజేల అధిక శబ్దాలకు వృద్ధులు, గర్భిణీలు, పిల్లలు తదితరులు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందని సీఐ చింతాడ ప్రసాద్ నిర్వాహకులకు హెచ్చరించారు. వీటితో పాటు పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలు డీజేల శబ్దాలకు కూలిపోయే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని ఆయన హెచ్చరించారు.'డీజే'లు నిర్వహించినప్పుడు ప్రజలు అలాంటి భవనాలకు దూరంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. కావున డీజే నిర్వాహకులు నిర్వహణసమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ తెలిపారు.

## యాదవ మహాసభలో నర్తు రామారావుకు విశేష గౌరవం

కవిటి అక్టోబర్ 19 (ప్రభాతవార్త)



పాండిచ్చేరిలో జరిగిన అఖిల భారత యాదవ మహాసభలో శ్రీకాకుళం ఎమ్మెల్సీ మరియు జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు నర్తు రామారావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటిస్తూ, ఆయనను జిల్లా అధ్యక్షుడిగా కొనసాగించారు. సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని నర్తు రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్ర యాదవ్, వాసుదేవ్ యాదవ్, ప్రేమ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ



కంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

దీపావళి సందర్భంగా పండగ సంతోషాన్ని నిరుపేదలకు పంచిపెట్టాలనే సదుద్దేశంతో పట్టణ నాగరికతకు సుదూరంగా ఉంటున్న కంచిలి మండల గిరిజన పల్లెలు సుంకిలి, అరకభద్ర, డెప్పసాయి, తెంబరు గ్రామ నిరుపేద గిరిజనులకు ఆదివారం వస్త్రదానం చేశారు. చిన్నారులకు టపాసులు, మతాబులు పంచి పెట్టారు. పండగ సంధర్భంగా నిరుపేద గిరిజనుల సేవలలో తరించి వస్త్రదాన సేవలో పాల్గొన్న సానా గణేష్ (కన్నా), కిమ్మోజి ఢిల్లేశ్వరరావులకు సీతయ్య ఫౌండేషన్ తరుపున గుల్ల రమేష్, మోహనరావులు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై

సంతబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



యువత మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని దూరంగా ఉండాలని సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళిలో ఆదివారం యువతకు మత్తు పదార్థాలు పట్ల అవగాహన కల్పించారు. ఆయన యువతనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం యువత చాలా మంది మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని దీంతో వారి భవిష్యత్ నాశనమవుతుందన్నారు. అలా కాకుండా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భాద్యతతో మెలగాలని ఎస్సై సూచించారు. అలాగే గ్రామంలో కొత్తవారు కనిపించిన, అనుమానస్పదంగా తిరిగిన వారిని పరిశీలించి సత్వరమే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## చనిపోయిన ఈ వ్యక్తి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



కంచిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కంచిలి మండలం, బూరగాం గ్రామ సమీపంలో గల జాతీయ రహదారి ప్రక్కన 499 మైల్ స్టోన్ వద్ద ఛామన ఛాయ రంగు కలిగి, మాసిన గడ్డంతో, ఎత్తు సుమారు 5.3 అడుగులు కలిగి, గోధుమ రంగు, నలుపు, తెలుపు, ఎరుపు రంగు చారలు కలిగిన టీ షర్టు మరియు నలుపు రంగు ప్యాంటు ధరించి, సుమారు 45 సంవత్సరములు వయసు కలిగిన ఒక మతిస్థిమితం లేని మగ వ్యక్తి ఫిట్స్ వచ్చి పడి ఉండగా, ముందుగా బారువ సీహెచ్‌సీకి, తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా, అచ్చట చికిత్స పొందుతూ చనిపోయినాడు. కావున ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల ఈ కంచిలి ఎస్సై 6309990866, సోంపేట సీఐ 6309990819 నెంబర్లకు సంప్రదించగలరు.

### మాజీ సైనిక వితంతువుకి 50 లక్షలు ఇప్పించిన


## ఎస్‌బిఐ అసోసియేట్‌కి జిల్లా మాజీ సైనికులు ఘన సత్కారం



ఆమదాలవలస, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)

మాజీ సైనికుడు బొత్స శ్రీరాములు ఇటీవల చెట్టు మీద నుంచి జారీ పడి స్వర్గస్తులయ్యారు. మాజీ సైనికుల పెన్షన్ అకౌంట్‌ల ద్వారా సుమారు 14 బ్యాంకులు ప్రమాద బీమాను ఇస్తున్నాయని మాజీ సైనిక అధ్యక్షుడు కటకం పూర్ణచంద్రరావు ఆదివారం తెలిపారు. శ్రీకాకుళం ప్రధాన కార్యాలయంలో సంప్రదిస్తే ఈ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కి సిబ్బంది నిరాకరించారు. అప్పుడు ఇంతకు ముందు ఎస్‌బిఐ నరసన్నపేట శాఖ ఇలాంటి ప్రోసెస్ చేసినట్లు జిల్లా మాజీ సైనికుల ద్వారా తెలుసుకుని నరసన్నపేట ఎస్‌బిఐ ద్వారా ఈ ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌ను రూ.50 లక్షలు అందినట్లు మాజీ సైనిక శ్రీరాములు భార్యకు సూరిడు, కుమార్తె దివ్యకు అందజేయడం జరిగిందని అధ్యక్షులు పూర్ణ చంద్రరావు తెలియజేశారు. మాజీ సైనికుల తరుపున వీర జవాన్ కుటుంబానికి సహాయం చేసిన నరసన్నపేట ఎస్‌బిఐ అసోసియేట్ బి.కోమలకు, మేనేజర్ డి.మధుసూధనరావుకు మరియు పూర్వపు మేనేజర్ సురేష్‌లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి, అనంతరం వారికి సత్కరించారు. పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇచ్చే ఇలాంటి పథకాలను ప్రతీ బ్యాంకు అమలుపరిచే లాగా తగిన సూచనలు ఇవ్వాలని ఎస్‌బిఐ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ ఈశ్వర రావు, ఎస్.లక్ష్మణరావు, వి.సూర్యనారాయణ, సనపల రామకృష్ణ, ఎం.సింహాచలం, పైడీ రామారావు, బాట్న మూర్తి, కార్యదర్శి జగ్గమ్మ, అన్నపూర్ణ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో క్రీడా పోటీలు



సంతబొమ్మాళి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలను సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యువత నుద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు. సంతబొమ్మాళి నెహ్రూ కేంద్రం ఆధ్వర్యంలో యువతీ యువకులకు వాలీబాల్, కోకో, రన్నింగ్, బాడ్మింటన్ పలు క్రీడలు నిర్వహించారు, ఈ క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ, ధ్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, ప్రతినిధులు అట్టాడ సాయికుమార్, కూచిట్టి భాను, నెహ్రూ యువకేంద్ర వాలంటీర్లు మధు, పీఈటీ బాలకృష్ణ పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నేడు ఐటిడిఎలో ప్రజా గ్రీవెన్స్ రద్దు

సీతంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త

సోమవారం దీపావళి సంధర్భంగా సీతంపేట ఐటిడిఎలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఐటిడిఎ పీవో సూపర్ స్వప్నల్ జగన్నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జిదారులు గమనించాలని పీవో కోరారు.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఆముదాలవలస నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలియజేశారు. ఈ దీపావళి సందర్భంగా ప్రజలందరూ దీపాల కాంతులతో ఆయువు, ఆరోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## మహేంద్రతనయ నదిలో పుణ్యస్నానాల కోసం ఏర్పాట్లు



మెళియాపుట్టి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ఆదేశంతో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం మెళియాపుట్టి మండల కేంద్రంలో గల మహేంద్రతనయ నది యందు అయ్యప్ప స్వామి భక్తులు, మహిళలు పుణ్య స్నానాలచరించుటకు గాను ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి, మెళియాపుట్టి భిన్నాల (ఒరిస్సా) రోడ్డు నుండి మహేంద్ర తనయ నది వరకు రహదారి మరియు విద్యుత్ లైటింగ్స్‌ను, భక్తులకు సంబంధించిన ఇతర సౌకర్యాలను ఏర్పాటుకు జెసిబి సహాయంతో పనులు చేయడం జరిగింది. దుక్క శంకర్‌రెడ్డి, పట్నాన ఈశ్వర్‌రెడ్డి, గాలి రామకృష్ణారెడ్డి, బోను మన్మధరావు, కర్రి రాముర‌ెడ్డి, సుగ్గు బుజ్జిరెడ్డి, కొత్త హిమంత్‌రెడ్డి సుగ్గు అప్పలరాజు, జీరి నాగరాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం



సరుబుజ్జిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలో చిన్న కాకితాపల్లి పంచాయతీకి చెందిన బుడ్డివలస గ్రామం మారుమూల గ్రామం అవడంతో వాహనాలతో రహదారిపై రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేవి. అత్యవసర సమయాల్లో వాహనాలు రావాలంటే వచ్చేవి కావు గత ప్రభుత్వం దృష్టిలో రహదారి గూర్చి పెట్టిన పనులు కాకపోయే, కూటమి ప్రభుత్వం వచ్చాక సరుబుజ్జిలి కొమనాపల్లి రోడ్డుకు ఆనుకొని ఉన్న బుడ్డి వలస మట్టి రహదారిని బీటీ రోడ్డు కొరకై నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు పియుసి చైర్మన్ కూన రవికుమార్ దృష్టిలో పెట్టగా వెంటనే స్పందించి రోడ్డు పని పునఃప్రారంభిం చాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించగా ఆదేశాల ప్రకారం రోడ్డు పనులు ఏరో కనస్ట్రక్షన్ వారు ప్రారంభించడంతో చిన్న కాగితాపల్లి పంచాయతీ బుడ్డివలస బూత్ కమిటీ కన్వీనర్ వాడవలస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పనులు ఒక్క కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అని అన్నారు. రహదారి పనులు చేపట్టడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ టిడిపి నాయకులు టి.శ్రీనివాసరావు, టి.ధనుంజయరావు, వి.రాజారావు బుడ్డివలస టిడిపి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి టాపర్లుకు సన్మానం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి టాపర్లుకు ఘనంగా సన్మానించారు. నరసన్నపేట ఎస్ఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో శాంతి నికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ 10వ తరగతి టాపర్ 572 మార్కులు సాధించిన పి.తేజేష్ స్కూల్ చైర్మన్ దక్కాత కృష్ణమూర్తిరెడ్డిలను సన్మానించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యరాజు, గౌరవ అధ్యక్షులు జనార్ధన రావు, కార్యదర్శి సింహాచలం, జోన్ ప్రెసిడెంట్ గణపతి, జిల్లా అధ్యక్షులు అప్పలాచారి, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, కౌన్సిల్ చైర్మన్ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ వరలక్ష్మి కళా క్షేత్రం ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

రాజాం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాజాం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం సెంటెన్స్ పాఠశాల వెనక భాగంలో ఉన్న జిఎంఆర్ వరలక్ష్మి కళా క్షేత్రాన్ని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కళా రంగం కోసం కృషి చేస్తున్న పద్మశ్రీ యడ్ల గోపాలం చేస్తున్న కృషిని కొనియాడారు. అలాగే కోండ్రు మాట్లాడుతూ పౌరాణిక నాటకాలు, సంస్కృతిక, చరిత్రలు, సాంఘిక నాటకాలు సామాజిక అభివృద్ధి చైతన్యంలో గణనీయమైన పాత్ర పోషించిందని తెలిపారు. అలాగే ఇలాంటి కళాకారులను, కళలను ప్రోత్సహించడంలో ప్రముఖ పారిశ్రామికవేత్త జిఎంఆర్ సంస్థలు అధినేత గ్రంధి మల్లికార్జునరావుకే చెందింది. అందుకని కళాకారులకు 50 సెంట్లు స్థలాన్ని కేటాయించి, జిఎంఆర్ కళా క్షేత్రాన్ని ఏర్పాటు ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే అతను చొరవతో మరికొన్ని విద్యాసంస్థలకు పాలిటెక్నిక్, పీజీ సెంటర్ నిర్మాణానికి మరో 10 ఎకరాలు స్థలాన్ని, అలాగే బ్రాహ్మణ కళ్యాణ మండపానికి 20 సెంట్లు భూమిని కేటాయించడం శుభ పరిణమమని తెలిపారు. ఆయన రాజాంలో పుట్టడం మన ఆంధ్ర అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ సుమారుగా 8.67 లక్షలు రూపాయలు చెక్కులను మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ జనసేన పార్టీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణతో పాటు కూటమి నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

## డోలకిస్ట్ బాలకృష్ణ కుటుంబానికి చీమకుర్తి కళాపీఠం ఆర్థిక సాయం

రాజాం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలో బొద్దాం గ్రామానికి చెందిన సీనియర్ డోలక్ ఆర్టిస్ట్ కొన్న బాలక్రిష్ణ ఇటీవల మృతి చెందారు. డోలకిస్ట్‌గా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన బాలక్రిష్ణ మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ చీమకుర్తి కళాపీఠం ఆర్థిక సాయాన్ని అందించింది. ఆదివారం బొద్దాం గ్రామానికి కళాపీఠం అధ్యక్షులు ఎ.లింగమూర్తి, ఉత్తరాంధ్ర కళా పరిషత్ కార్యదర్శి మారుతీ ప్రసాద్, కిట్టలపాడు శ్రీనుల ఆధ్వర్యంలో కళాకారులు చేరుకున్నారు. రూ.25 వేల ఆర్థిక సాయాన్ని బాలక్రిష్ణ భార్య కొండమ్మకు అందజేసారు. ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కళాకారుని భార్యగా కొండమ్మను గుర్తించి ప్రతి నెల రూ.10వేల ఫించన్ సాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి కళాపీఠం అధ్యక్షులు ఎ.లింగమూర్తి, ఉత్తరాంధ్ర కళా పరిషత్ కార్యదర్శి మారుతీ ప్రసాద్, కేఎస్ఎన్ ఆచారి, ఉప్పాడ అప్పారావు, కిట్టాలపాడు శ్రీను, సత్యం మాస్టర్, రవి, ఎం.రామారావు, జనార్ధన్, దాలయ్య, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.






## నిరశన గళం విప్పిన గని కార్మికులు .. యాజమాన్యం హామీతో ఆందోళన విరమణ

గరివిడి అక్టోబర్,19 ప్రభాతవార్త



దేవాడ,సదానందపురం గని కార్మికులు ఆదివారం నిరశన గళం విప్పారు. తమకు తెలియకుండానే తమ తమ బ్యాంకు ఖాతాల్లో ఫైనల్ సెటిల్ మెంట్ పైకాన్ని జమ చేయడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టిఏసి డివిజన్ దాస్ కంపెనీ ఎండి బంగ్లా ఎదుట బైఠాయించి కార్మికులు నిరశన తెలిపారు. తమకు అర్థం తరంగా ఫైనల్ సెటిల్ మెంట్ చేయడాన్ని వారు వ్యతిరేకించారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కార్మిక నాయకులతో చర్చలు జరుపకుండా తమ తమ బ్యాంకు అకౌంట్లో డబ్బు జమ చేయడం దారుణమని వారు వాపోయారు. సదానందపురం, దేవాడ గనుల్లో 504 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో 261 మందికి యాజమాన్యం ఫైనల్ సెటిల్ మెంట్ డబ్బులని వారి వారి ఖాతాల్లో జమ చేసింది. డబ్బులు జమ చేయడంతో తమ ఉద్యోగాలు తొలగించి నట్లే భావించిన కార్మికులు పోరాటానికి సన్నద్ధమై ఎండి బంగ్లా ఎదుట బైఠాయించి నిరశన తెలిపారు. కాగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు మోర్ కార్మికుల నిరశన ప్రదేశానికి వచ్చి కార్మికులకు ఎటువంటి అన్యాయం చేయను. కార్మిక నాయకులతో త్వరలో చర్చలు జరిపి కార్మికుల కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికులు తమ కుటుంబమన్నారు. దీంతో కార్మికులు తమ నిరసనను విరమించారు. నిరసన, యథాదిశగాలలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ళ గౌరినాయుడు, మైన్స్ యూనియన్ నాయకులు వినిని అప్పలనాయుడు,సేనాపతి పాపినాయుడు, ఎస్.రమణ, సన్యాసి నాయుడు, సాంబ, వీరభద్రం, పాల్గొన్నారు.

## ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలకు కోచ్‌గా కంది హేమంత్

చీపురుపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణానికి చెందిన ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి కంది హేమంత్ ఫ్రాన్స్ లోని ఆటిబిలో జరుగనున్న 24 గంటల అల్ట్రా రన్నింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం నుండి అథ్లెటిక్స్ కోచ్‌గా ఎంపిక కావడం పట్ల స్థానిక క్రీడాకారులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదిలో ఇంటర్నేషనల్ అఫ్ అల్ట్రా రన్నర్ ఐఎయు ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన 100 కిలోమీటర్ల అల్ట్రా రన్నింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలకు కంది హేమంత్ కోచ్గా వ్యవహరించడం జరిగింది. హేమంత్ నిత్యం ఫిట్నెస్ పై శ్రద్ధ చూపించి ఓవైపు ఇండియన్ ఎయిర్ ఫోర్స్లో ఉద్యోగి బాటలో ఉంటూ మరోవైపు చీపురుపల్లి పరిసర ప్రాంతంలో నిరుపేద విద్యార్థులందరికీ శారీరక దేహదారుడ్యానికి శిక్షణ ఉచితంగా అందిస్తూ పలువురు మన్ననలు పొందుతున్నారు. హేమంత్ వద్ద కోచింగ్ తీసుకున్న సుమారు 18 మంది యువతీ యువకులు తాజాగా జరిగిన పోలీస్ రిక్రూట్మెంట్లో ఉద్యోగాలు సాధించారు. నేవీ ఉద్యోగాల అటు దేశానికి సేవలందిస్తూ స్థానిక యువకులకు కూడా గ్రామీణ నిరుద్యోగుల పట్ల దృష్టి సారించి పోలీస్ డిఫెన్స్ నేవీ ఉద్యోగాల కొరకు అవసర మైన సూచనలు సలహాలతో పాటు ఫిట్నెస్ పరీక్షల కూడా నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## 80 వేల రూపాయల వెండి వస్తువుల వితరణ..



చీపురుపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణానికి చెందిన కిల్లం శెట్టి సన్యాసిరావు శోభ దంపతులు ఆదివారం చీపురుపల్లి వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయమునకు బాగా 80 వేల రూపాయలు విలువచేసే వెండి గిన్నె, పళ్లెము, వితరణగా అందజేశారు. ఆలయ ఈవో ఎస్.నానాజీ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజులకు అందజేశారు. మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బలగారామారావు, వలి రెడ్డి రవీందర్ నాయుడు, సూరు కుమార్, ఎస్వి జి శ్రీనివాసరావు, సూరు వెంకటేష్, ఈరిటి రమణ, పొట్నూరు నర్సింగరావు గద్దె అనురాగ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వం..

### కోటి సంతకాల సేకరణలో వైకాపా నేతల ఆందోళన..

చీపురుపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని చీపురుపల్లి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కోటి సంతకాల ప్రజాభిప్రాయ సేకరణ మేరకు పరిషత్ పట్టణంలోని కూరాకుల కాలనీ బిలుకారు వీధి పిల్ల పేట తదితర ప్రాంతాల్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు తదితరుల రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఇంటింటా పర్యటించి సంతకాలను సేకరించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సాలూర మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సూచనలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, పేద ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందకపోగా ప్రజలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఇంటిల్ల ప్రచారాన్ని నిర్వహించారు. కోటి సంతకాల సేకరణకే గవర్నర్కు ప్రజాభిప్రాయ నిర్ణయాన్ని పంపించినట్లు ఈ సందర్భంగా వారు వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేట్ పరం కారణంగా పేద విద్యార్థులతో పాటు పేద ప్రజలు కూడా పేద ఇబ్బందులు ప్రతి ఒక్కరు గమనించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామ వారీగా కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని ఈ సందర్భంగా వారు కోరారు. వైసిపి పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు 45 రోజుల ప్రజా ఉద్యమాన్ని చేపట్టి ప్రజల నిర్ణయాన్ని గవర్నర్కు తెలియజేస్తామని ఈ సందర్భంగా వారు వివరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పైన ప్రజల తరఫున పోరాటం చేయటకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిత్యం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య,సూళ్ చైర్మన్ గవిడి సురేష్,వార్డ్ మెంబర్స్ కంచ పల్లి అశోక్, రౌతు పైడిరాజు,గవిడి కల్లి జీవన్,కర్రోతు ప్రసాద్,సాంద్రంకి వాసు,సూర్యప్రకాష్, మామిడి నర్సింగ్, శ్రీధర్, అప్పుడు, కృష్ణ, రామారావు, వెంకీ,రాంకీ పెద్ద ఎత్తున ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగం పట్ల అప్రమత్తంగా ఉండాలి : మాజీ విప్ గద్దె బాబురావు

చీపురుపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



క్యాన్సర్ రోగం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. ఆదివారం చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి వద్ద మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విజృంభిస్తున్న రోగాలతో పాటు క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి మహిళలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి గోవిందరాజు మాట్లాడుతూ స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు సేవ చేయుటకు మానవీయత సంస్థ ముందుండని ఏ ఒక్కరికైనా సహాయం కావాలంటే స్వచ్ఛందంగా తమ సంస్థ ముందుకు వస్తుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఏ గ్రామంలో వారైనా ఉచిత కంటి పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించుటకు కొరకు 89192 64993, 9247818604.. సెల్ నెంబర్లకు సంప్రదించాలని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు, కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు. చీపురుపల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు, రామ్మూర్తి నాయుడు, మీసాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

## సోషల్ మీడియావిభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాకేష్ నియామకం

దత్తిరాజేరు అక్టోబర్ 19, ప్రభాతవార్త



వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు మేరకు పార్టీ బలోపేతా నికి కొన్ని కమిటీలు అనుబంధ కమిటీలను నియమించారు. వివిధ కమిటీల్లో భాగంగా దత్తి రాజేరు మండలం పెదమానాపురం గ్రామానికి చెందిన పాపిరెడ్డి రాకేష్‌ను జిల్లా సోషల్ మీడియా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. రాకేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఎంపీపీ సింహాద్రి అప్పల నాయుడు కి జెడ్పిటిసి రౌతు రాజేశ్వరికి దత్తిరాజేరు మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ నమ్మకంతో అప్పజెప్పిన పదవిని పార్టీకి కృషిచే పనిచేసి అప్పల నరసయ్య రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.

## కృష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపి ఝాన్సీలక్ష్మి

గరివిడి అక్టోబర్,19 ప్రభాతవార్త



గరివిడిలోని గల శ్రీకృష్ణుని ఆలయంలో మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మీ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ భగవానుని దర్శించుకున్న ఆమె ప్రజలు సుఖ శాంతులతో చల్లగా ఉండాలని ప్రార్థించారు. కృష్ణభగవానుడికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆమె వెంట ఝాన్సీ లక్ష్మీ కుమార్తె డాక్టర్ బొత్స సత్యశ్రీ అనుష, ఆలయ వ్యవస్థాపకుడు బమ్మిడి అప్పలస్వామి, గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు, ఎంపీపీ ప్రతినిధి మీసాల విశ్వేశ్వర రావు,జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు, మాజీ వైస్ ఎంపిపి ముల్లు రాంబాబు, రెస్కో మాజీ డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, కొండపాలెం సర్పంచ్ పి.కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్,గేదెల ఆదినారాయణ ఉన్నారు.

## జరజాపు పేటలో ఘనంగా సామూహిక లక్ష సాయి గాయత్రి జప యజ్ఞం

నెల్లిమర్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త



శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేట లో ఆ గ్రామ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక లక్ష సాయి గాయత్రి జప యజ్ఞం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం అయిదు గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని సత్యసాయి సేవా విభాగం రాష్ట్ర వేదం కో ఆర్డినేటర్ దుర్గాప్రసాద్ లాంచనంగా ప్రారంభించారు.జరజాపు పేట గ్రామంలోని స్వర్గీయ నల్లి సూరి బాబు స్మారక కళా వేదిక పై జరిగిన ఈ కార్యక్రమం దృష్ట్యా ఆ ప్రాంతమంతా సత్య సాయి నామ జపంతో మార్మోగింది. సాయి గాయత్రి జప యజ్ఞంలో భక్తులు అద్భుతంగా లీనమయ్యారు. ఈ కార్యక్రమానికి జరజాపు పేట సమితితో పాటు, నెల్లిమర్ల భోగాపురం, మొండెరు, డెంకాడ సేవా సమితి విభాగాలు కు చెందిన సుమారు 300 మంది హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జర జాపు పేట సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా 100 మంది పేదలకు అమృత కలశాలను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చట బీడి సిగరెట్ కూల్ కింగ్ ఫిషర్ బీర్ దొరుకును ...!

### విలేజిల్లో భయం లేకుండా బెల్ట్ షాపులు -బడ్డీల్లో చల్లని బీర్ నచ్చిన బ్రాండ్ మందు -సారారహిత గ్రామాలు చేసామని స్టేట్మెంట్లు -మద్యం సేల్స్‌ను లైట్ తీసుకుంటన్న ఆఫీసర్లు

సాలూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త



గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం ఏరులైపారితే ఇప్పుడు కూటమి సర్కార్ పాలనలో విలేజీల్లో మందు బీరులై పారుతుందని ఎక్కడ చూసినా ఇదే టాక్ వినిపిస్తుంది. గ్రామాల పాన్ షాపుల్లో బీడి సిగరెట్‌తో పాటు కూల్ డ్రింక్స్ అమ్మినట్లు కూల్ చిల్ బీర్లు బహిరంగంగా అమ్మడం మిరాకిల్. లైసెన్స్ డు బ్రాందీషాపుల నుండి మద్యాన్ని కొనుగోలు చేసి బెల్ట్ షాపులలో ఎక్కువ రేటుకి బహిరంగంగా విక్రయించడానికి విలేజీల్లో ఉన్న రాజకీయ పెద్దలు అలాగే అధికారులు హస్తం ఉన్నట్టుగా విమర్శలు వెల్లు వెత్తుతన్నాయి.అలాగే ప్రతీ గ్రామం లో సారారహితంగా చేసామని స్టేట్ మెంట్లు ఇచ్చిన ఎక్సైజ్ శాఖ ఆఫీసర్స్ విలేజీల్లో బెల్టు షాపులలో మద్యం విక్రయాలను పరవాసై అంటు మామ్మూల మత్తులో హైడ్రామా నడిపిస్తున్నన్నారనేది ఓపెన్ సీక్రెట్. ఇది ఇలా ఉంచితే నాడు “జె”బ్రాండ్ నకిలీ మద్యం ఉంటే నేడు “ఎన్” బ్రాండ్ చీఫ్ కల్తీ లిక్కర్ చీప్ గా మార్కెట్ లోకి దిగడంతో మందుబాబులకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది.ఎందుకంటే గత వైసీపీ ఏలుబడిలో ఛీప్ కల్తి లిక్కర్ తాగి ఎందరో మృతి చెందారు. ఇప్పుడు సర్కార్ కొత్త మద్యం పాలసీఅని మంచి ప్రీమియం బ్రాండ్ మద్యం అందిస్తానని దగా చేసిందని మద్యంప్రియులు మందుతాగి తెగబాధపడిపోతున్నారు.

### బెల్ట్ షాపుల ప్రోటోకాల్ దోచుకో పంచుకో...

సర్కార్ సీరియస్‌గా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తాట తీస్తాం అని వార్నింగ్ ఇచ్చిన డోంట్ కేర్ గా లైసెన్స్ ఉన్న బ్రాంది షాప్స్ మాదిరిగా విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో బీర్, బ్రాంది ఇంకా విస్కీ బ్రాండ్ మద్యం ఫార్టీ లేదా ఫీఫ్టీ రుపీస్ ఎక్కవ రేటుకు బాదేసి బెల్ట్ ఓనర్స్ రోబరీ చేస్తున్నారు. అలాగే మందుబాబుల వద్ద దోచుకున్న క్యాష్‌ని క్లాష్ రాకుండా మాకింతా మీకింతా అనివాటాలు అందరు పంచుకుంటున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అంతే కాకుండా ఇన్నాళ్లు గ్రామలకే పరిమితమైన బెల్ట్ ఇంకాస్తా ముందుకెళ్లి శిఖర ప్రాంతలైన కొండక్కిందని అక్కడ కూడ బీర్లు మందు దొరుకుతుందని మద్యం ప్రియులు ఆనందం వ్యక్తం చేయడం పెద్ద హైలైట్. ఇది కూటమి సర్కార్ కాదని కోటర్ సర్కార్ అని కామెంట్స్ వినిపించడానికి కారణం అధికారులు నిర్లక్ష్యం ఇంకా ఆత్యశేనని అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతుంది.

### అప్పుడు ఇప్పుడూ సేమ్ టూ సేమ్ ..

గత ప్రభుత్వ పాలనలో మద్యం విషయంలో ఏ తప్పైతే జరిగిందో ఇప్పుడు సర్కార్ కూడా అదే ట్రాక్ లో సేమ్ టూ సేమ్ నడుస్తుందని గట్టిగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే అప్పుడు పెంచిన మందురేట్లు, నకిలీ మందు వైసీపీ సర్కార్ కూలిపోవడానికి ప్రధానకారణ మనే చెప్పకోవచ్చు. ఇప్పుడు కొత్త పాలసీ అని కూటమి సర్కార్ కలరింగిచ్చిందని మందుబాబులకు కాస్తాస్లోగా అర్థమైంది. అలాగే సేమ్ మందురేట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చే గొలుసు దుకాణాలు ఇంకా నకిలీ మద్యం ఎప్పటికైనా కూటమి కోటను బద్దలుకొట్టే ప్రచార అస్త్రాలు అవుతాయని రాజకీయ విశ్లేషకులు ఇప్పటి నుండే తెరపైకి తెస్తున్నారు. అంతేకాకుండా ఇది ట్రైలర్ అని రాబోయే సినిమా దద్దరిల్లిపోతుందని జోస్యం చెబుతున్నారు.అందుకే మందు న్యూ పాలసీని మ్యూట్‌లో పెట్టి సరికొత్త మద్యం పాలసీ తేవాలని మద్యం ప్రియులు కొరుకుంటున్నా రని జనాలమధ్య బాగా చర్చ నడుస్తుంది.

## బొండపల్లిలో తాగునీటి బోర్లు ప్రారంభించిన ఎంపిపి విజయలక్ష్మి

గరివిడి అక్టోబర్,19 ప్రభాతవార్త



మండలంలోని బొండపల్లి ఎస్‌సి కాలనీలో రెండు మంచినీటి బోర్లను ఎంపిపి మీసాల విజయలక్ష్మి ప్రారంభించారు. మండల పరిషత్ నిధులతో మంజూరైన బోర్లను ఆమె ప్రారంభించి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చారు.కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు,సర్పంచ్ సాకేటి స్వప్న,ఉప సర్పంచ్ సీతం రెడ్డి, ప్రాదేశిక సభ్యురాలు లోచర్ల రాములప్పమ్మ,రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.తాగు నీటి బోర్లు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు ఎంపిపి విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.

## సాంకేతిక నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు



గజపతినగరం, అక్టోబర్ 19,ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు పారిశ్రామిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ సందర్శనలో భాగంగా కంప్యూటర్ టీచర్ కార్తీక్ విద్యార్థులను గజపతినగరంలో గల విద్యుత్ ఉప కేంద్రం నకు తీసుకువెళ్లారు. ట్రాన్స్కో ఇంజనీర్ కృష్ణ తమ విద్యుత్ కేంద్రంలో గల విద్యుత్ పరికరాలు, సాంకేతిక విభాగాలు, వాటి పనితీరు ప్రస్తుత డిజిటల్ యుగంలో ఐటి పరిజ్ఞానం అవసరం గురించి విపులంగా వివరించారు .విద్యార్థులకు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ పైథాన్, జావా, సి, సి ప్లస్ ప్లస్, డేటా ప్రాసెసింగ్, నెట్వర్క్ మేనేజ్మెంట్ ఆఫీస్ ఆటోమేషన్ వంటి విభాగాలపై కంప్యూటర్ టీచర్ కార్తీక్ ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రయోగాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు స్వయంగా కంప్యూటర్ పైన పనిచేయడం, డిజిటల్ టూల్స్ వినియోగం నేర్చుకున్నారు. సాంకేతిక నైపుణ్యాల విలువ గురించి స్పష్టత పొందారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సుమారు 80 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు. హైస్కూల్ జూనియర్ సహాయకులు రాజశేఖర్ కూడా పాల్గొన్నారు.

## గర్ల్స్, మరుపల్లి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

గజపతినగరం, అక్టోబర్ 19, (ప్రభాతవార్త)



స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మండల జట్లకు ఎంపికయ్యారు. మధుపడ సాయి గౌతమి హై స్కూల్ తేడా మైదానంలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 విభాగాలకు సంబంధించి వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, అనంతరం ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన క్రీడాకారుల ఎంపికలు చేపట్టారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను మండలస్థాయి జట్లకు ఎంపిక చేశారు. ఈ ఎంపికైన క్రీడాకారులను శనివారం పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్ కుమార్, నాగమణి అభినందించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు టి. శ్రీనివాసరావు ఎల్. కృష్ణవేణి, మరుపల్లి హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ఓ.పార్వతి, విష్ణు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జ్

### పలు అంశాలపై ఆరా -తల్లిదండ్రులకు ఉచిత న్యాయ సలహా



మక్కువ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని ఎర్ర సామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాల స్థితిగతుల పైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి ఇటీవల ఆశ్రమ పాఠశాల విద్యార్థి మరణం పై గ్రౌండ్ లెవెల్ రిపోర్ట్ ఫైల్ చేయమని విజయనగరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ విజయనగరంకు వెరిఫై చేసి రిపోర్టు పంపించాలని ఆదేశించింది. స్థానిక స్థితిగతుల పైన రిపోర్ట్ చేయడానికి ఆదివారం మధ్యాహ్నం చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ సాలూరు జి హర్షవర్ధన్ ఎర్ర సామంత వలస ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఇటీవల జరిగిన అంశాల పైన రిపోర్టును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిక్ రూమ్, గోదాము, సౌచా లయాలు వంటగదిని పరిశీలన చేశారు. అక్కడ ఉన్న పాడైపోయిన కూరగాయలు టమాటో, బంగాళదుంపలను చూసి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం చాలాకాలంగా పనిచేయకుండా ఉన్న ఆర్వో ప్లాంట్ ను పరిశీలన చేసి దాని గుత్తేదారి ఎవరు ఎప్పుడెప్పుడు ఫిర్యాదులు రిజిస్టర్ చేశారో సిబ్బందిని అడిగి వాటికి సంబంధించిన వివరాలను సేకరించుకున తీసుకువెళ్లారు. విద్యార్థుల తల్లిదండ్రుల కు ఉచిత న్యాయపరమైన సలహాలు సూచనలు కావాలంటే అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ రాజారావు, కానిస్టేబుల్ శేఖర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


## పొంచి ఉన్న ప్రమాదం

మక్కువ అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని మార్కొండ పుట్టి పంచాయతీ నుండి తుండ వెళ్లే రహదారిలో చిట్టి గెడ్డ పై ఉన్న వంతెన పూర్తిగా దెబ్బతింది. వంతెనకు స్థానిక రైతులు ఆర్ అండ్ బి అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. అయినా వంతెన కాలం చెల్లడం తో ఎన్నిసార్లు మరమ్మత్తులు చేపట్టిన పరిష్కారం లభించడం లేదు. ఆదివారం కురిసిన వర్షానికి వంతెన పక్కన పెద్ద రంధ్రం ఏర్పడింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వంతెనను బిక్కుబిక్కుమంటూ దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహించడంతో వంతెన పైనుండి నీరు ప్రవహించేటప్పుడు వంతెన దాటే సమయంలో రంధ్రం లోకిపడే అవకాశం లేకపోలేదు. సుమారు 20 గిరిజన గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకొని నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు

## దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, అక్టోబర్ 19 (ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ప్రజలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషి తనలోని అజ్ఞానాన్ని, మూర?త్వాన్ని తొలగించి, జ్ఞాన జ్యోతులను వెలుగించు కోవాలనే తత్వాన్ని దీపావళి పండుగ మనకు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. జీవితమంటేనే చీకటివెలుగుల సమ్మేళనమని, దీపావళి నేర్పే పాఠం ఇదేనని ఆయన తెలిపారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పండుగ అని, విజయనగరం జిల్లా ప్రజల జీవితాల్లో వేల కాంతులు నింపాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## లొద్ద గిరిజనులతో మమేకమైన జిల్లా కలెక్టర్



పార్వతీపురం, అక్టోబర్ 19 (ప్రభాతవార్త

సాలూరు మండలం లొద్ద గిరిజనులతో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మమేకమయ్యారు. గ్రామంలో ఉన్న ప్రతి గిరిజన కుటుంబాన్ని సందర్శించి, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు లేని వారందరికీ గృహాలను మంజూరు చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఆయన గిరిజనులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్వచ్ఛమైన ప్రేమాభిమానాలకు గిరిజనులు మారుపేరని కితాబిచ్చారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## తక్షణమే రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి..జిందాల్ నిర్వాసితులు..



శృంగవరపుకోట, అక్టోబర్19,ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులు నిర్వహిస్తున్న నిరసన పోరాటం ఆదివారంతో 121వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిర్వాసితులు కలెక్టర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మాకు నాడు హామీలు ఇచ్చినవారే ఇప్పుడు నేడు మోసం చేస్తున్నారని ననిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత గ్రామ సభలో కలెక్టర్ ఇచ్చిన హామీల మేరకే భూములు ఇచ్చామని, కానీ ఇప్పటి వరకు పరిహారం, ఉద్యోగాలు,ఆర్ ఆర్ ప్యాకేజీలు ఏవి అమలు కాలేదని తెలిపారు. భూమి ఇచ్చిన రైతుకు న్యాయం చేయకుండా, కంపెనీకి అండగా నిలిచే కలెక్టర్ గారిపై తీవ్ర విమర్శలు చేశారు. తమ భూములు నేటికీ తమకే చెందుతాయి అని నాటి నుండి తామే సాగు చేసుకుంటున్నామని తెలిపారు. చట్ట ప్రకారం తమ భూములు తమకి అధికారకంగా బదిలీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.

## రహదారి లేక ...డోలిమోత..!

కొమరాడ,అక్టోబర్ 19,(ప్రభాతవార్త)



ప్రభుత్వం ఒకవైపు డోలిమోతలకు స్వస్తి పలకాలని ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం డోలిమోతలు తప్పడం లేదు. కొమరాడ మండలంలో అనేక గిరిజన గ్రామాలకు పక్కా రహదారులు లేక వాహనాలు రాకపోకలు సాగించడం లేదు. దీంతో గిరిజన గ్రామాలలో ఏ ఒక్కరు అనారోగ్యానికి గురైన గ్రామస్తులు డోలి కట్టి మైదాన ప్రాంతానికి తీసుకువచ్చి వైద్యం అందించవలసిన పరిస్థితి ఏర్పడింది. మండలంలో గుమడంగి గ్రామంలో హారిక దండు తీవ్ర అనారోగ్యనికి గురయ్యాడు ఆయన నడవలేని స్థితిలో ఉండడంతో ఆదివారం డోళి కట్టి ఆసుపత్రికి గ్రామస్తులు తీసుకువచ్చారు. ప్రస్తుతం దండు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికైనా పాలకులు స్పందించి గిరిశికర గ్రామాలకు పక్కా రహదారులను నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

## బాణాసంచా విక్రయిదారులు అప్రమత్తంగా ఉండాలి



కొమరాడ అక్టోబర్ 19 ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా బాణాసంచా విక్రయించే వారు అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం రూరల్ సిఐ రంగనాథం అన్నారు ఆదివారం ఆయన కొమరాడ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన లైసెన్స్ మందు గుండు దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రయదారులు అప్రమత్తంగా ఉంటే ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఉంటాయన్నారు విక్రయిదారులు అన్ని సేఫ్టీ ప్రకాశాన్ను తీసుకోవాలని సూచించారు ఈ తనిఖీలు ఎస్సై నీలకంఠం తదితరులు ఉన్నారు.

## దీపావళి సామాన్ల విక్రయ దుకాణాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి : ఎస్సై

లక్కవరపుకోట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆ మండలంలో దీపావళి సామగ్రి అమ్మే దుకాణాలు వద్ద భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎల్ కోట ఎస్సై నవీన్ పడాల్ అన్నారు ఆదివారం ఆయన సంత పేట జంక్షన్ లో ఏర్పాటు చేసిన లైసెన్స్ షాపులను రెవిన్యూ అధికారులతో కలిసి ఎస్ ఐ తనికీ చేశారు నిబంధనలు ప్రకారం అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి అని దీనికొరకు ఇసుక బకెట్లు ఫైర్ ఫైటింగ్ ఏక్విప్మెంట్ నీటి తోట్టెలు దగ్గరలో అందుబాటులో ఉంచాలి అని ఆలా లేక పోతే చర్యలు తీసుకుంటాను అని దుకాణ దారులకు హెచ్చరిక జారీ చేశారు దీపావళి లో టపాసులు కాల్చే తప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుని పండగని జరుపుకోవాలని అని ప్రజలకు ఎస్ ఐ సూచించారు ఈ తనికీలలో డి టి రమేష్ వి ఆర్ ఓ గణేష్ లు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి



లక్కవరపుకోట అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలో ప్రజలందరూ కూడా కాలుష్య దీపాలు జరుపు కోవాలని దీనికి తగ్గట్టుగా సాంప్రదాయప దీపాలను వెలిగించాలని కాలుష్యాన్ని వెదజల్లే మందు గుండు సామాగ్రి ఎక్కువగా వినియోగించరాదని కొట్యాడ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం జామి అప్పలనాయుడు తెలిపారు పాఠశాలలో దీపా వళి సంబరాలకు సంబంధించిన కార్యక్రమం విద్యార్థులతో నిర్వహించారు. సాంప్రదాయ దీపాలను వెలిగించి దీపావళి ఎలా జరుపుకోవాలో విద్యార్థులకు తెలియజేసారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి :కోళ్ల

కొత్తవలస, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. అమే మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమావాస్యనాటి కారు చీకటిని తొలగించడానికి, దీపాలతో వెలుగును నింపడం ఈ పండుగ సంప్రదాయ మని, మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలన్నది దీనివెనుక ఉద్దేశమని పేర్కొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ ఏఎన్ఎల్ కొరియర్ పార్సెల్ సర్వీస్ పాయింట్‌లో బాంబు పేలుడు

### నలుగురికి తీవ్ర గాయాలు -క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలింపు -క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే



పార్వతిపురం, అక్టోబర్19, ప్రభాతవార్త:

పార్సిల్ సర్వీసులో ప్రమాదకరమైన మందు గుండు సామాగ్రి బుక్ చేయడం సరికాదు అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఏఎన్ఎల్ కొరియర్ పార్సెల్ సర్వీస్ పాయింట్ వద్ద భారీ పేలుడు సంభవించి నలుగురు గాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే విషయం తెలుసుకొని సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్‌లో మందు గుండు సామాగ్రి పేలుడు సంఘటన దురదృష్టకరం అని అన్నారు. ఈ హఠాత్ హఠాత్పరిణం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలకు అవసరమైన, ఉపయోగం అయినా వస్తువులను అతివేగంగా రవాణా చేసేందుకు పార్సిల్ సర్వీసులు పనిచేస్తున్నాయని, అటువంటి పార్సల్ సర్వీసులు నిషేధిత వస్తువులను రవాణా చేసి ప్రజల ప్రాణాలకు హాని కలిగించే విధంగా చేయడం సమంజసం కాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణాంతకమైన పేలుడు పదార్థాలను మీరు ఎలా బుక్ చేస్తారని స్థానిక పార్సెల్ సర్వీస్ సిబ్బందిని ప్రశ్నించారు. దీనికి వారు సమాధానం సక్రంగా చెప్పకపోవడంతో వారిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎమ్మెల్యే మాట్లా దుతూ కేవలం సర్వీసు డబ్బులకు ఆశపడి తెలిసే ప్రాణాంతకమైన పేలుడు పదార్థాలను బుక్ చేసుకున్నారని, ఈ విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ఘటన జరగడం దురదృష్టకరమనే అందరూ పండగ వాతావరణం లో ఉన్న సమయంలో ఇటువంటి ఘటన బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీపావళిని అందరూ సరదాగా జరుపుకోవాలని, ప్రమాదకరమైన క్రాకర్స్ కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గాయపడిన వారిని అన్ని విధాలా ఆదుకోవడం జరుగుతుందని, ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



20-10pg7exHMNWJQE.qxd:20-10pg7exHMNWJQE.qxd 1/1/02 8:39 AM Page 1



# కళాకారులు ప్రతిభా దీపాలు వెలిగించాలి



తెలంగాణ సామాజిక చైతన్య ప్రభాతభేరి కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొ. కోదండరాం, నరసింహారెడ్డి, అలేఖ్య, వెన్నెల, శివకుమార్ తదితరులు

## తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు

## తెలంగాణ సామాజిక చైతన్య కార్యక్రమం 'ప్రభాత భేరి' ఆవిష్కరణ

## సమాజ రుగ్మతలు పారద్రోలే రచనలకు ఆహ్వానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 19, ప్రభాతవార్త :** కవులు, కళాకారులు తమలోని ప్రతిభా దీపాన్ని సరి కొత్తగా వెలిగించి సంస్కరణ వెలుగులు విరాజిల్లేలా వ్యాపింపజేయాలని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సూచిం చారు. రవీంద్రభారతిలో తెలంగాణ సామాజిక చైతన్య కార్యక్రమం ప్రభాతభేరికి మంత్రి అంకురార్పణ చేస్తూ సమాజ రుగ్మతలు పారద్రోలేలా సాహిత్య కళారూపాల రచనలను కవులు, కళాకారుల నుండి ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణారావు తెలంగాణ సాంస్కృతిక సలహా మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నర సింహారెడ్డి, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుం జాల, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు జి.వి.వెన్నెల, ప్రముఖ దర్శకుడు బి.నర్సింగరావు, ప్రసిద్ధ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ తొలి అధ్యక్షుడు బాద్మి శివకుమార్, ప్రసిద్ధ కవులు, సాహితీవేత్తలతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగిం చారు. శతాబ్దాల కాలం నుండి తెలంగాణ కళలకు కాణాచి అని, ఏడువందల ఏళ్లక్రితం నుండే వెల్లివిరుస్తున్న సాహిత్య కళావైభవాన్ని విశదీకరించారు. కళలు మనస్సును, సామూహికంగా మనుషుల్ని కదిలిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన పాత్ర సూత్రధారులుగా యావత్ సమాజాన్ని ఆట పాట మాటల ద్వారా సంఘటితంచేసి ఆశక్తితో రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ క్రమంలో అందర్నీ భాగస్వాములనుచేసి కార్యోన్ముఖులను చేయాలనే సంకల్పమే ప్రభాతభేరి లక్ష్యమన్నారు. అయితే కవులు కళాకారులెంత కష్టపడినా, ప్రభుత్వాలు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నా ఏదెంత జరగాలో అది జరగనిస్థితి కళ్లకుకొటొచ్చినట్లు కనబడుతుంది. రాష్ట్రసాధనలో అమరవీరులైన వారి ఆశ, ఆశయాలను నెరవేర్చడంలో గానుగెద్దుల్లా తిరిగితే ప్రయోజనంలేదు... అనైతిక ధోరణులు, అవాంఛనీయ దుస్సంఘటనలు, రుగ్మతలు నానాటికీ పెరిగిపోతూనే ఉన్నాయి... ఇకనైనా మార్పు రావాల్సిందే. ఏ నిర్ణయమైనా ఒకటికి పదిసార్లు ఆలోచించాలి కానీ నేడు గుడ్డెద్దు చేనులోపడ్డట్టు వ్యవహారాలు నడుస్తున్నాయి. ప్రాధాన్యతలు మరిచిపోయి మన సంస్కృతి, ఆలోచనలు మంటకలిసి పోయి వ్యసనాలు, దురలవాట్లు, వావివరసలు పోయి అత్యాచారాలు, అనవసర ఖర్చులతో ఆర్థికభారం ఎక్కువై అప్పులపాలై బజారున పడిపోతున్నాం. వీటన్నింటినీ రూపుమాపడం ప్రభుత్వ బాధ్యతేకాదు అన్ని సంఘాలతోపాటు ప్రతీ తల్లిదండ్రులపైనా ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం కవులు, కళాకారులు తమ కలాలకు పదునుపెట్టి, కాళ్లకు గజ్జెలుకట్టి సంస్కరణలో కోసం పాటనో, లఘునాటికలు, కవితలు, రచనలు, ఏకపాత్రాభినయాలు, వీధినాటికలు, బుర్ర, హరికథలు, గేయరూపకాలు ఇలా ఏదోఒక కళారూపం, సృజనాత్మక రచనలతో రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రభుత్వం వాటిని స్వీకరించి ప్రచారం మీద్వారానే చేయిస్తామని విన్నవించారు. ఈ విషయంలో అందరం అంకిత భావంతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు. అందుకోసం మీ సృజన రూపాల రచనలను తెలంగాణ సాహిత్య అకాడమీ, కళాభవన్, రవీంద్రభారతి ప్రాంగణం, సైఫాబాద్, హైదరాబాద్ చిరునామాకు అందజేయాల్సిందిగా మంత్రి కోరారు. కోదండరాం మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలు, దురలవాట్లు, సంక్షోభం, దుష్పరిణామాలు రూపుమాపాల్సిన అవసర ముందని, దీనికి సాహిత్య కళారూపాలను వాడుకోవాలన్నారు. అలేఖ్య పుంజాల పిల్లలకు చిన్నతనం నుండే కళారూపాల ద్వారా మార్పు తీసుకునేందుకు పాఠశాలల్లోనే నేర్పించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. జి.వి.వెన్నెల మనం పిల్లల గుండెల్లో కలుపుమొక్కలా లేక తులసి మొక్కలు నాటుదామో ఆలోచించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి చేతులమీదుగా సాంస్కృతిక సారథి ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఆవిష్కరింపజేశారు.

## మెట్రో ప్రయాణికుడి వద్ద బుల్లెట్

### యువకుడిపై పోలీసులు కేసు నమోదు



**కెపిహెచ్‌బికాలనీ, అక్టోబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రోస్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్లో పనిచేస్తున్నాడు. శనివా రం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానా స్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది. దీంతో భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనం తరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కాగా, గత నెల ఇదే మూసాపేట మెట్ర స్టేషన్లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్‌లో భద్రతా ఏర్పాటపై పయాణికులు ఆందోళన వ్యకం చేస్తున్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకం

### సదర్ సమ్మేళనంలో సిఎం రేవంత్

### ఘనంగా జరిగిన దీపావళి సమ్మేళనం



**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబర్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, నమ్మినవారి కోసం ఎంత కష్టం వచ్చినా, నష్టం వచ్చినా యాదవులు అండగా నిలబడతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యతం వైభవంగా జరిగిన దీపావళి సమ్మేళనంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలం దరి మధ్య ఐక్యతను పెపొందిస్తూ యాదవ సోదరులు సదర్ ఉత్సవాలను నిర్వహించటం అభినందనీయమని, యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలిగిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే అమోదించటమే కాకుండానిధులు కేటాయించామని గుర్తు చేశారు. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రంను ముందుకు తీసుకువెళ్తామని, వారికి ప్రభుత్వంలో ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని, ఆ బాద్యత పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. మీకు ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దగ్గరకు వచ్చి చెప్పాలని, మీ సమస్యలు ఏవి మా దృష్టికి తీసుకువచ్చినా, చిత్తశుద్ధితో పరిష్కరించే బాద్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత నాదని, హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడే బాద్యత మీ అందరిదీ అని, యాదవ సోదరుల సహకారంతోనే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. ఈ సదర్ ఉత్సవాలలో మంత్రులు పొన్నంప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు రాంచందర్‌రావు, మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అర్హత వయసు 21 చేయాలి

- రాజ్యాంగ సవరణ అవసరం
- 'జూబ్లీ'లో ఓట్లు చీల్చేందుకే బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలు
- బిజెపికి బి టీమ్‌గా మారిన బిఆర్ఎస్
- రాజీవ్ సద్భావన యాత్ర సభలో ముఖ్యమంత్రి రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు19:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీ టీమ్‌గా మారిందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 ఏళ్లుగా ఉందని, ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. అలాంటప్పుడు 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 ఏళ్ల ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లుగా ఉందని,ఓటుహక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదింపజేస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు. సీడబ్ల్యూసీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ మార్పులకు కృషిచేయాలని సల్మాన్ ఖుర్షీద్ కోరుతున్నట్లు తెలిపారు. దేశాన్ని నడిపేందుకు యువకులకు అవకాశం ఇవ్వాలని, 21 ఏళ్లకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సల్మాన్ ఖుర్షీద్ బాధ్యత తీసుకోవాలని కోరారు. గత 35 ఏళ్లుగా రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర జరుగుతోందని, గాంధీ భారతదేశానికి పర్యాయపదం అని తెలిపారు. భారత్‌లో అన్ని మతాల సహజీవనం స్ఫూర్తినిస్తుందని, గాంధీ కుటుంబం కూడా దేశానికి అదే విధంగా స్ఫూర్తి నిచ్చిందని పేర్కొన్నారు. బ్రిటీషర్లపై పోరాడిన మహాత్మాగాంధీని వారు ఏమీ చేయలేకపోయారని, స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వ వాదులు గాంధీని పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. గాంధీని హత్య చేసిన వారు బ్రిటీషర్ల కంటే ప్రమాదకరమైన వ్యక్తులన్న రేవంత్ దేశ సమగ్రత, సమైక్యత కాపాడడానికి ఇందిరాగాంధీ అసువులు బాసారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ వారసత్వం, త్యాగాలను రాజీవ్‌గాంధీ పుణికిపుచ్చుకున్నారని, దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ఎంతో కృషిచేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మతసామరస్యం దెబ్బతీసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేటపుడు రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర చేశారన్నారు. దేశ సమగ్రత కాపాడడానికి గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# 'ధరణి' వల్లే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది

- దానిని రద్దు చేసి... భూభారతి

### కొత్త విధానం తెచ్చాం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు19:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు ఆదివారం శిల్పకళా వేదికలో లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత కేసీఆర్ ప్రభుత్వం మీద సీఎం విమర్శలు గుప్పించారు.కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ తెచ్చిన ధరణి చట్టం.. కొందరికి చుట్టంగా మారిందని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని ఆధిపత్యం చెలాయించాలని చూశారు. తమ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి చట్టం మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి భూ భారతి అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. భూ సమస్యలు పరిష్కరించాలనే లైసెన్స్ సర్వేయర్లను తీసుకొచ్చామన్నారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిజిపిఎస్సీని ప్రక్షాళన చేశామని, ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశామని, త్వరలో గ్రూప్ 3,4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. దేశ జీడిపిలో తెలంగాణ వాటా ప్రస్తుతం 5 శాతంగా ఉందని, జిడిపిలో తెలంగాణ వాటా త్వరలోనే 10 శాతానికి చేరాలని కోరారు. ఉద్యోగులు కష్టపడితేనే.. ప్రజలు సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.



# న్యూఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాల్సిందే!

### ఢిల్లీ మంత్రి కపిల్‌మిశ్రాకు విహెచ్‌పి లేఖలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** దేశరాజధాని న్యూఢిల్లీ నగరం పేరును 'ఇంద్రప్రస్త'గా మార్చాలని విశ్వహిందూపరిషత్ ఆదివారం డిమాండ్‌చేసింది. ఢిల్లీ సాంస్కృతిక మంత్రి కపిల్‌మిశ్రాకు లేఖకూడా రాసింది. అలాగే ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును ఇంద్రప్రస్థఅంతర్జాతీయ విమానాశ్రయంగాను, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌ను కూడా ఇంద్రప్రస్థ రైల్వేస్టేషన్, షాజహానాబాద్ డెవలప్‌మెంట్‌బోర్డును ఇంద్రప్రస్త డెవలప్‌మెంట్ బోర్డుగా పేర్లు మార్చాలని విహెచ్‌పి ఢిల్లీ మంత్రికి రాసిన లేఖల్లో వివరించింది. ప్రాచీన చరిత్ర, సంస్కృతికి ప్రతిబింబంగా ఢిల్లీనగరం పేరునిలుస్తుందని అందుకే ఇంద్రప్రస్థగామార్చాలని డిమాండ్‌చేస్తున్నట్లు వివరించింది. ఇంద్రప్రస్థ పేరు ఈనాడు కొత్తగా వచ్చింది కాదని ఐదువేల ఏళ్ల క్రితమే ఈ పేరు వాడుకలో ఉందని ఢిల్లీ విహెచ్‌పి కార్యదర్శి సురేంద్రకుమార్ గుప్తా అన్నారు. ఢిల్లీ వారసత్వ సాంప్రనదాయం అంతాకూడా కోటలు, దేవాల యాలు, హిందూ రాజుల చుట్టూనే ఉండాలని నగరం మొత్తం చరిత్ర హిందూ సాంప్రదాయం ప్రతిబింబించేదిగా లేదని ఆయన పేర్కొన్నారు. పాండవుల కాలంలోని స్థలాలు, కోటలు ముస్లింలు దండయాత్రలు చేసి ఆక్రమించుకున్నారరని, అందువల్ల పాండవుల కాలంనాటి స్మృతిచిహ్నాలను ముస్లిం చిహ్నాల సమీపంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. కింగ్ హేమచంద్ర విక్రమాదిత్య పేరిట ఒక మిలిటరీస్కూలును కొనసాగించాలని గుప్తా డిమాండ్ చేసారు. చరిత్రకారులు, పరిశోధకులు ఇచ్చిన సలహాలు సూచనలు ఆధారంగానే పేర్లు మార్చాలని ప్రతిపాదిస్తున్నట్లు విహెచ్‌పి కార్యదర్శి వెల్లడించారు.

# వాటర్ ట్యాంక్ బరువుతో కుప్పకూలిన హోటల్

### ప్రమాదంలో ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు



**చిట్యాల రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** జాతీయ రహదారి పక్కన కొత్తగా నిర్మించిన ఓ హోటల్ పైకప్పు కూలిపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన విషాద ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మాడ్గుల పల్లికి చెందిన తగుళ్ల వెంకన్న పెద్దకాపర్తి శివారులోని పెద్దచెరువు సమీపంలో 'డాంకిట్ ఫిల్టర్ కాఫీ' పేరుతో హోటల్ నిర్మించాడు. హోటల్ నిర్మాణంలో భాగంగా పైకప్పు రేకులపై 2వేల లీటర్ల సామర్థ్యం గల సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం హోటల్ ప్రారంభోత్సవం ఉండటంతో శనివారం రాత్రి వెంకన్న కుటుంబంతో కలిసి హోటల్‌లో బస చేశారు. అదేరాత్రి వాటర్ ట్యాంక్‌ను నీటితో నింపగా, తెల్లవారుజామున నీటి బరువును తట్టుకోలేక పైకప్పు రేకులు కూలిపోయాయి. లోపల నిద్రిస్తున్న వెంకన్న భార్య నాగమణి, కుమా రుడు విరాట్‌కృష్ణ, తల్లి పార్వతమ్మ, కూతురు నందిని తీవ్రంగా గాయపడ్డారు. వారిని నార్కట్‌పల్లి కామి నేని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నాగమణి (32), విరాట్ కృష్ణ (7) మృతి చెందారు. పార్వతమ్మ, నందిని పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై హోటల్ యజమాని వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. పెద్దకాపర్తి శివారులోని పెద్దచెరువు బఫర్ జోన్‌లో అనుమతులు లేకుండానే హోటల్ నిర్మించినట్టు సమాచారం.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినవారిపై చర్యలు

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలను అరికట్టడానికి హైదరాబాదు నగర ట్రాఫిక్ పోలీస్ విభాగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో అబిడ్స్, చిక్కడ పల్లి, సైఫాబాద్, గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విచారణ నాంపల్లిలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో కొనసాగింది. ఈ విచారణలో 212 మంది నిందితులు హాజరయ్యారు. వీరిలో 187 మందికి ఒక్కొక్కరికి రూ. 3,100 చొప్పున జరిమానా విధించబడింది. అలాగే 25 మందికి కోర్టు జైలుశిక్షతో పాటు రూ.99,900 జరిమానా విధించింది. అలాగే, సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులలో 147 మంది నిందితులు హాజరయ్యారు. వీరిలో ప్రతి ఒక్కరికి రూ.1,100లు చొప్పున జరిమానా విధించబడగా, మొత్తం రూ. 1,61,700/ జరిమానా విధించబడింది. మైనర్ డ్రైవింగ్ కేసులలో ఏడుగురు నిందితులు హాజరై, ప్రతి ఒక్కరికి రూ. 2,100 చొప్పున జరిమానా విధించబడింది.

# దీపావళి పండుగకు పుట్టింటికి వెళ్తూ...

### బైక్‌ను ఢీ కొట్టిన కారు.. ముగ్గురు దుర్మరణం

### మృతుల్లో అక్క, తమ్ముడు, నాలుగేళ్ల చిన్నారి

### ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో విషాదం

**ఆసిఫాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల పరిధిలోని వంజిరి గ్రామంకు చెందిన అక్కను ఆమె కుమారుడు (అల్లునికి) వాంకిడి మండలం బెండరకు చెందిన తమ్ముడు దీపావళి పండుగకు పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనంపై పుట్టింటికి సంతోషం గా వెళ్తున్న క్రమంలో ఒక కారు వెనుక నుంచి ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన ఆదివారం ఆసిఫాబాద్ మండలం లో పండగ పూట విషాద ఘటన చోటు చేసుకుంది. ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ మండలంలోని వంజీరి గ్రామానికి చెందిన జగన్ (27), డోంగ్రి అను సూయ (32) ప్రజుశీల్ 4, మరో పాపతో కలిసి దీపావళి పండగను జరుపుకొనేందుకు వాంకిడి మండలం లోని బెండార గ్రామానికి బయలు దేరారు. బైక్ ఎక్కించుకొని బెండారకు వస్తున్న క్రమంలో మోతుగూడ సమీపంలో బైక్ ను కారు వెనుక నుంచి అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో జగన్‌తో పాటు అక్క అనుసూయ, మేనల్లుడు ప్రజ్వాశీల్ అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న మరో పాప చికిత్స కోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరం దరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు నెల కొన్నాయి. కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రమాదం తెలుసు కున్న సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు సంఘటన స్థలం చేరుకొని కుటుంబసభ్యు లను పరామర్శించారు. ప్రమాదానికి కారణమైన వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

20-10-25 Tera page-8.qxd:20-10-25 Tera page-8.qxd 1/1/02 7:45 AM Page 1



# 'కె-ర్యాంప్'తో మళ్లీ బ్లాక్ బస్టర్ ఇచ్చారు

## సక్సెస్ మీట్‌లో హీరో కిరణ్ అబ్బవరం



**దీపావళి సక్సెస్** సెంటిమెంట్‌ను రిపీట్ చేస్తూ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం 'కె ర్యాంప్' తో బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎంటర్ టైన్ మెంట్ అందిస్తూ ఘన విజయాన్ని దక్కించుకుంది. 'కె ర్యాంప్' మూవీ విజయవంతమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ దీపావళికి నాకు మళ్లీ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. ఊర్లు, టౌన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా అని మార్నింగ్ నుంచి వెయిట్ చేస్తూ ఉన్నాం. మేము ఊహించినదానికంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ షో చూసిన మీడియా మిత్రులు కాల్ చేసి మేము బాగా నవ్వుకున్నాం అని చెబుతున్నారు. మార్నింగ్ షో చూసిన మీడియా నుంచి ఇన్ని కాల్స్ రావడం ఇదే ఫస్ట్ టైమ్. ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తున్నారు. షో బై షో కలెక్షన్స్ పెరుగుతున్నాయి. స్క్రీన్స్ యాడ్ అవుతున్నాయి. ఇప్పుడున్న కాంపిటేషన్‌లో ఇంతమంచి కలెక్షన్స్ రావడం మామూలు విషయం కాదు. పండక్కి మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇవ్వాలి, చిన్న మెసేజ్ ఇవ్వాలి, ఒక వైబ్ మూవీలో ఉండాలని చేసిన ప్రయత్నమిది. సినిమా రిలీజ్ ముందు రోజు ప్రెస్ మీట్ పెట్టి కూడా ఇదే విషయాన్ని క్లియర్‌గా చెప్పాం. 'కె ర్యాంప్'తో మంచి సక్సెస్ ఇచ్చిన అందరికీ థ్యాంక్స్. అన్నారు.

నిర్మాత రాజేశ్ దండ మాట్లాడుతూ మా 'కె ర్యాంప్' సినిమాను కేవలం నవ్వించడం కోసమే తీశామని మేము చెబుతూ వస్తున్నాం. ఇలాంటి సినిమాలో లాజిక్స్ వెతకకూడదు. మీడియా వాళ్లు మా సినిమాకు రేటింగ్స్ తక్కువగా ఇచ్చారు. అయితే నేనేం బాధపడటం లేదు. అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. కానీ కొందరు కావాలనే మా మూవీపై పక్షపాతం చూపిస్తున్నారు. ట్విట్టర్ రివ్యూస్‌లో ఫుల్ రివ్యూకు మధ్యలో గంటలు గంటలు గ్యాప్ ఇస్తారు. రేటింగ్ సాయంత్రం వరకు ఇస్తారు. కానీ మా సినిమాకు మాత్రం ఏం అన్నా పడతారు, చిన్న ప్రొడ్యూసర్ కదా అనుకున్నట్లు ఉన్నారు. కానీ ఈ దీపావళికి రిలీజైన మూవీస్‌లో ఏ సినిమా కలెక్షన్స్ ఎలా ఉన్నాయో చూసి నిజాలు తెలుసుకోవాలి. హైదరాబాద్‌లో చాలా థియేటర్స్‌లో షోస్ ఫుల్ అవుతున్నాయి. అలాగే వైజాగ్, ఈస్ట్‌లో మంచి కలెక్షన్స్ ఉన్నాయి. షో, షోకు కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఆ కలెక్షన్స్ అన్నీ నేనే చెప్పుకుంటే డప్పు కొట్టినట్లు ఉంటుంది. మా 'కె ర్యాంప్' సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మా టీమ్ అం హ్యాపీగా ఉన్నాం. అన్నారు.

డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ హీరో హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ను హైలైట్‌గా పెట్టుకుని మేము ఫెస్టివల్‌కు ఎంజాయ్ చేసే మంచి ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న మూవీ చేశాం. ఇందాక మా ప్రొడ్యూసర్ అన్నట్లు రివ్యూస్ లో వచ్చిన విశ్లేషణ చూసి నేనూ బాధపడ్డాను. ఒక కొత్త దర్శకుడిగా నిరాశచెందా. శ్రీరాములు థియేటర్‌లో సినిమా చూస్తుంటే ప్రేక్షకులు ఫస్టాఫ్‌ను బాగా ఎంజాయ్ చేశారు. సెకండాఫ్‌లో సెంటిమెంట్‌కు కనెక్ట్ అవుతున్నారు. ఫోన్స్ పక్కనపెట్టి సినిమా చూస్తున్నారు. ప్రేక్షకుల దగ్గర నుంచి మా సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌కు రివ్యూస్‌కు సంబంధం లేదు. మీడియా మిత్రులు కూడా చాలా మంది సినిమా చూస్తూ నవ్వుకున్నామని చెప్పారు. కిరణ్ గారు సినిమాను భుజాల మీద వేసుకుని మోశారు కాబట్టి ఈ రోజు ఇలాంటి మంచి రిజల్ట్ వచ్చింది. మీ అందరి సపోర్ట్ ఇలాగే ఉంటుందని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ మా మూవీపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు థ్యాంక్స్. నేను థియేటర్ కు వెళ్లి సినిమా చూశాను. మూవీ చూస్తున్న ఆడియెన్స్‌ను చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియా ద్వారా నాకు కంగ్రాట్స్ చెబుతూ మెసేజ్‌లు పంపుతున్నారు. ఇంతమంచి సక్సెస్ ఇచ్చి సపోర్ట్ చేస్తున్న అందరికీ థ్యాంక్స్. అన్నారు.

నటుడు వీకే నరేష్ మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీకి మీరంతా సూపర్ హిట్ చేసినందుకు థ్యాంక్స్. ఇది కిరణ్ అబ్బవరం ర్యాంప్. నా క్యారెక్టర్ కు హిలేరియస్ రెస్పాన్స్ వస్తోంది. పక్కా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. మనం సొసైటీలో చూస్తున్న కొందరిని రిఫ్లెక్ట్ చేసేలా క్యారెక్టర్స్, డైలాగ్స్ ఉన్నాయి. ఇవన్నీ నవ్వించడం కోసం చేసిన ప్రయత్నమే. సామజవరగమన సినిమాను ఇదే ప్రొడక్షన్ లో చేశాను. ఇప్పుడు కె ర్యాంప్ మూవీలో నా క్యారెక్టర్ కు మంచి పేరు రావడం హ్యాపీగా ఉంది. దర్శకుడు జైన్స్ నాని కథ చెప్పినప్పుడే ఈ సినిమా హిట్ అని అన్నాను. అతను నెక్స్ట్ లెవెల్ డైరెక్టర్ అవుతాడని చెప్పాను. అన్నారు.



## 'ఆర్యన్' థ్రిల్లింగ్ ట్రైలర్ రిలీజ్

**విష్ణు విశాల్** మోస్ట్ ఎవైటెడ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్', ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టీజర్, ఫస్ట్ సింగిల్‌కి మంచి స్పందన వచ్చిన తర్వాత, ఇప్పుడు మేకర్స్ నెయిల్‌బైటింగ్ ట్రైలర్‌ని విడుదల చేశారు. ఒకప్పుడు కొడైకెనాల్ సీరియల్ కిల్లింగ్ కేస్‌ని సాల్వ్ చేసిన ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్, ఇప్పుడు టెర్రిఫిక్ సైకోపాత్‌ని పట్టుకునే మిషన్‌లోకి వస్తాడు. కిల్లర్ ప్రతి హత్యకు గంట ముందు పోలీసులను ఛాలెంజ్ చేస్తూ మర్డర్ చేసే వారి పేరు చెబుతుంటాడు. దీంతో నగరమంతా భయంతో వణుకుతుంది. ఈ క్రమంలో, ఆఫీసర్ తన అనుభవం, తెలివి, ఇన్‌స్టింక్ట్‌లతో హంతకుడి ఆటను ఛేదించే ప్రయత్నం చేస్తాడు. కిల్లర్‌ని ఎలా పట్టుకుంటాడు? అనేదే కథలో మెయిన్ ఎక్సయిటింగ్ ఎలిమెంట్. దర్శకుడు ప్రవీణ్ కె ఒక యూనిక్ కథను ఎంచుకుని, ఆఫీసర్-కిల్లర్ మధ్య జరిగే క్యాట్ అండ్ మోస్ గేమ్‌లా థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను కట్టిపడేశాడు. విష్ణు విశాల్ తన పాత్రలో చాలా కమాండింగ్‌గా కనిపించాడు. ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా ఇంటెన్స్ యాక్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. సెల్వరాఘవన్ చివర్లో ఎంట్రీ ఇస్తూ సస్పెన్స్ క్రియేట్ చేశాడు. అతని ప్రెజెన్స్ ఇంపాక్ట్ కలిగిస్తుంది. శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి హీరోయిన్స్‌గా కనిపించారు హారిష్ కన్నన్ కెమెరా వర్క్ సినిమాకి థ్రిల్లింగ్ టోన్ ఇచ్చింది, గిబ్రాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సీన్‌లలో టెన్షన్‌ని పీక్స్‌కి తీసుకెళ్లింది. ప్రొడక్షన్ వాల్యూస్ కూడా హై క్లాస్‌లో ఉన్నాయి. సాయి రోణక్, తరక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపిస్తారు. ఎడిటర్ సాన్ లోకేశ్. ఆర్యన్ అక్టోబర్ 31న విడుదల కానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఈ చిత్రాన్ని సుధాకర్ రెడ్డి (శ్రేష్ట్ మూవీస్) గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు.

# రేపు 'ది బ్లాక్ గోల్డ్' ఫస్ట్ లుక్ రిలీజ్



**టాలీవుడ్ లక్కీ చార్మ్** సంయుక్త ఫస్ట్ ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్ యోగేష్ కెఎంసి దర్శకత్వంలో చేస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన నిర్మాత రాజేష్ దండా నిర్మిస్తున్నారు. హాస్య మూవీస్, మాగంటి పిక్చర్స్‌తో కలిసి చేస్తున్న ఆరవ సినిమా ఇది. సంయుక్త స్వయంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, ఇది కంటెంట్‌పై ఆమెకున్న నమ్మకాన్ని చూపిస్తుంది. సింధు మాగంటి సహ నిర్మాత. ఈరోజు, మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 'ది బ్లాక్ గోల్డ్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. దీపావళి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ రేపు విడుదల కానుంది. దర్శకుడు యోగేష్ కెఎంసి థ్రిల్లర్ జానర్‌కి కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ, ప్రేక్షకులకు థ్రిల్ చేయబోతున్నారు. సంయుక్త డైనమిక్ పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో ఆమె అద్భుతమైన స్టంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఎ వసంత్ కెమెరా మ్యాన్ కాగా, సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్, చోటా కె ప్రసాద్ ఎడిటర్. రామ్ కృష్ణ యాక్షన్ డైరెక్టర్. యోగేష్ కెఎంసితో పాటు, కథ సంభాషణలను ప్రసాద్ నాయుడు రాశారు. దర్శకుడు స్వయంగా స్క్రీన్‌ప్లే రాశారు. మధు విప్పర్తి స్క్రిప్ట్ కోఆర్డినేటర్. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో కొనసాగుతోంది.

# లెజెండరీ సినిమాటోగ్రాఫర్ ఎంవి రఘు గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్

**లెజెండరీ సినిమాటోగ్రాఫర్,** డైరెక్టర్ ఎంవీ రఘు ఇండియన్ సినిమా పరిశ్రమలో 50 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సినీ ప్రస్థాన గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఈవెంట్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంవీ రఘు చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. 1974లో కెరీర్ మొదలుపెట్టిన ఎంవీ రఘు, కళ్లు రఘుగా గుర్తింపు పొందారు. ఆయన సినిమాటోగ్రాఫర్‌గా స్వాతిముత్యం, సిరివెన్నెల, సితార, అన్వేషణ వంటి చిత్రాలు ఆల్ టైమ్ క్లాసిక్స్‌గా పేరు తెచ్చుకున్నాయి. ఎంవీ రఘు రూపొందించిన కళ్లు సినిమా ఆయనకు ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా ఫిలింఫేర్ అవార్డ్‌తో పాటు నాలుగు నంది అవార్డ్స్ తీసుకొచ్చింది. ఎంవీ రఘు గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఎంవీ రఘు గోల్డెన్ జూబ్లీ జరుపుకోవడం సంతోషకరం. ఆయన ఎందరో గొప్ప దర్శకులతో, టెక్నీషియన్స్‌తో కలిసి పనిచేశారు. రఘు టెక్నీషియన్‌గా ఇప్పటికీ అదే స్పిరిట్‌తో పనిచేస్తుండటం ఆనందంగా ఉంది. ఈ రోజు ఈ ఈవెంట్‌కు కేవలం రఘు మీద అభిమానంతోనే వచ్చాను. అన్నారు.

నటుడు సుమన్ మాట్లాడుతూ నేను సితార సినిమాలో హీరోగా సెలెక్ట్ కావడానికి ఒక కారణం రఘుగారు. సితార సినిమాకు పని చేసిన ముగ్గురు గ్రేట్ టెక్నీషియన్స్ వంశీ, ఇళయరాజా, ఎంవీ రఘు. ఆయన ఫిలిం ఇండస్ట్రీకి చేసిన కాంట్రిబ్యూషన్ అద్భుతం. ఎంవీ రఘు గారితో అమెరికా అల్లుడు అనే మూవీ చేశాను. ఆ సినిమా చిత్రీకరణ టైమ్‌లో నాకు సినిమాటోగ్రఫీ కూడా నేర్పించారు. ఇతర పనుల్లో బిజీగా ఉన్నా మేమంతా రఘు గారి మీద అభిమానంతో ఆయనను అభినందించాలని ఇక్కడికి వచ్చాం. అన్నారు.

నటుడు మురళీ మోహన్ మాట్లాడుతూ ఎంవీ రఘు విజయ బాపి



నీడు, విశ్వనాథ్‌గారువంటి ఎంతోమంది గొప్ప దర్శకులతో పనిచేశాడు. ఆయన తొలినాళ్లలో ఎంత వినయంగా ఉన్నారో, ఇప్పటికీ అలాగే ఉన్నారు. సినిమాటోగ్రఫీలో తనకున్న అనుభవాన్ని ఫిలిం ఇనిస్టిట్యూట్‌ద్వారా ఇప్పటి తరానికి నేర్పుతుండటం అభినందనీయం. చిత్ర పరిశ్రమకు ఎన్నో అవార్డ్స్ సాధించిన టెక్నీషియన్ రఘుకు ఈ సందర్భంగా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అన్నారు.

సినిమాటోగ్రాఫర్ ఛోటా కె నాయుడు మాట్లాడుతూ సినిమాటోగ్రఫీలో నా గురువులు వీఎస్ఆర్ స్వామి, గోపాల్ రెడ్డి, ఎంవీ రఘు గారు. అన్వేషణ సినిమా థియేటర్‌లో చూసి బయటకు వచ్చిన ప్రేక్షకులు కెమెరా పనితనం గురించి మాట్లాడుతుండటం చూసి ఆశ్చర్యపోయాను. నేను సినిమాటోగ్రాఫర్ అయితే నా గురించి ఇలా ప్రేక్షకులు మాట్లాడుకుంటారా అనుకున్నాను. ఎంవీ రఘుగారు 50 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకోవడం సంతోషకరం. ఆయన దగ్గర శిష్యరికం పొందుతున్న వారంతా అదృష్టవంతులు. అన్నారు.

నటుడు ఉత్తేజ్ మాట్లాడుతూ ఎంవీ రఘు గారు గ్రేట్ టెక్నీషియన్. ఆయన సిరివెన్నెల, ఆలాపన వంటి ఎన్నో గొప్ప చిత్రాలను తన కెమెరా కన్నుతో చూపించారు. తెరపై ఎంత గొప్ప నటుడిని చూపించాలన్నా అది సినిమాటోగ్రాఫర్ వల్లే సాధ్యం. ఎంవీ రఘు గారు ఇప్పటికీ ఎంతోమంది పిల్లలకు సినిమాటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా ఎంవీ రఘు గారికి నా విశెస్ అందిస్తున్నా. అన్నారు.

నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ ఇవాళ ఇండస్ట్రీలో పేరు తెచ్చుకున్న ఎంతోమంది నటీనటులకు గురువు ఎంవీ రఘు గారు. నా గురువు ఆయనే. కళ్లు సినిమాతో నాకు గుర్తింపు ఇచ్చారు. ఆ తర్వాత వందల సినిమాల్లో నటించగలిగాను. రఘు గారు ఇలాగే మరెంతో కాలం పనిచేస్తూ ఎంతోమంది శిష్యులకు శిక్షణ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

లెజెండరీ సినిమాటోగ్రాఫర్ ఎంవీ రఘు మాట్లాడుతూ నా 50 ఏళ్ల కెరీర్‌లో ఎంతోమంది గొప్పగొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేసే అదృష్టం దక్కింది. లవకుశ సినిమాటోగ్రాఫర్ పీఎల్ రాయ్, మాయాబజార్ రూపొందించిన మార్కస్ బార్ ట్లే గార్లతో వర్క్ చేశాను. నాగురువు వీఎస్ఆర్ స్వామి గారితో ఆ తర్వాత గోపాల్‌రెడ్డి గారితో పనిచేశాను. ఎన్టీఆర్, ఏఎన్నార్ సహా ఎంతోమంది దిగ్గజాలతో పనిచేసే అదృష్టం దక్కింది. వీళ్లతో పాటు ఈ వేదిక మీద ఉన్న వాళ్లంతా నా ప్రయాణానికి కారణం. నేను పని రాక్షసుడిని. ఏదైనా సరిగ్గా రాకుంటే రాజీ పడను. విశ్వనాథ్ గారితో రెండు చిత్రాలు స్వాతిముత్యం, సిరివెన్నెలకు పనిచేశాను. రెండేళ్ల కిందట ఆస్కార్ కమిటీలో మెంబర్‌ను. మా ఇనిస్టిట్యూట్ ఉదయ్ కిరణ్‌గారి వల్లే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. ఎంతోమంది ఈతరం పిల్లలకు సినిమాటోగ్రఫీలో శిక్షణ ఇస్తుండటం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ వంశీ వస్తే బాగుండేది. సినిమాటోగ్రాఫర్‌గా నేను ఏదైనా సాధించాను అంటే అందులో వంశీ పాత్ర కీలకం అన్నారు.

# డిసెంబరు 25న 'పతంగ్' విడుదల

**ఇప్పటి వరకు ఎన్నో** స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను ఆడియన్స్‌కు ఓ మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇవ్వడానికి హెవీ సీజీ వర్క్‌ను గత కొంత కాలం నుంచి ఎంతో క్వాలిటీతో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో చేయిస్తున్నారు నిర్మాతలు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. డిసెంబరు 25న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. సినిమా చూస్తున్నంత సేపు ఆ పంతగుల పోటీ మీలో ఉత్సుకతను కలిగిస్తుంది. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం వుంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం వుంది. డిసెంబరు 25న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.



## డిసెంబర్ 25న 'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్



**గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్** బ్యానర్‌పై శ్రీమతి రాగిణి గుణ సమర్పణలో.. నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మాణంలో బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులతో గుణశేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్, ఫ్లై హై పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది.

దీపావళి పండుగ సందర్భంగా 'యుఫోరియా' చిత్రాన్ని డిసెంబర్ 25న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా పోస్టర్ ద్వారా తెలియజేశారు. పోస్టర్‌ను గమనిస్తే భూమిక స్మైలీ లుక్‌లో కనిపిస్తోంది. మరో చోట ఓ పిల్లాడుతో సరదాగా నవ్వుకుంటోంది. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే. యుఫోరియా కోసం మరోసారి ఈ బ్లాక్ బస్టర్ కాంబో చేతులు కలిపింది. భూమికను దృష్టిలో ఉంచుకుని గుణశేఖర్ ఓ పవర్‌ఫుల్ రోల్‌ను క్రియేట్ చేశారు. అన్నీ వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమా ఉంటూనే చక్కటి మెసేజ్ కూడా యుఫోరియా సినిమాలో ఉంటుంది. కాల భైరవ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి ప్రవీణ్ కె పోతన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' షూటింగ్ ప్రారంభం..



**షోయింగ్ బిజినెస్** బ్యానర్‌పై 'ప్రేమలు' చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేసి భారీ విజయాన్ని సాధించి అభిరుచి గల నిర్మాతగా ఎస్ఎస్ కార్తికేయ మంచి పేరు సంపాదించుకున్నారు. భారతదేశం గర్వించదగ్గ చిత్రమైన 'బాహుబలి' ఫ్రాంచైజీని నిర్మించిన అర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ సంస్థలు కలిసి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' తో నిర్మాణంలోకి వస్తున్నట్లు ప్రకటించారు. విలక్షణ నటుడు ఫాహద్ ఫాజిల్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' అనే థ్రిల్లింగ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ మూవీతో నూతన దర్శకుడు శశాంక్ యేలేటి తెరపై తన సత్తాను చాటుకోబోతున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని ఈ క్రేజీ ప్రాజెక్ట్, కంటెంట్‌తో కూడిన చిత్రాన్ని నిర్మించడానికి ఎస్ఎస్ కార్తికేయతో చేతులు కలిపారు. ఆదివారం (అక్టోబర్ 19) ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఈరోజు ఫాహద్ ఫాజిల్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఫాహద్ ఫాజిల్, దర్శకుడు శశాంక్, నిర్మాత ఎస్ఎస్ కార్తికేయ సెట్ లో ఉన్న స్టిల్స్ షేర్ చేసి ఈ సినిమాకి సంబంధించిన ప్రకటనను చేశారు. ఈ ఫస్ట్ షెడ్యూల్ నవంబర్ 8 వరకు కొనసాగుతుందని, ఇందులోని ప్రధాన సన్నివేశాలను చిత్రీకరించనున్నామనీ మేకర్స్ తెలిపారు. ఈ మూవీని 2026 ద్వితీయార్థంలో గ్రాండ్ రిలీజ్ చేయడానికి టీమ్ ప్లాన్ చేస్తోంది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' నుంచి గతంలో రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.



## నవంబర్ 7న విడుదల కానున్న 'ప్రేమిస్తున్నా'

**వరలక్ష్మీ పప్పుల** ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లుగా నటించారు. పోస్ట్ ప్రొడక్షన్స్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రెస్ మీరు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. 'ప్రేమిస్తున్నా' చిత్రం నుండి సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నాను మేకర్స్ విడుదల చేశారు. 56 సెకెన్స్ నిడివి ఉన్న కంటెంట్ యువతను విపరీతంగా ఆకట్టుకొంటోంది. ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈ సినిమాలో సాత్విక్ వర్మ, ప్రీతి నేహా పోటీపడి నటించారు. దర్శకుడు భాను ప్రేమిస్తున్నా సినిమాను న్యూ ఏజెడ్ లవ్ స్టోరీగా ఆడియన్స్ కు చూపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది, యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో ప్రేక్షకాధారణ పొందింది. ఈ సందర్భంగా దర్శకుడు భాను మాట్లాడుతూ.. "అన్ కండీషనల్ లవ్ తో తెరకెక్కిన సినిమా ప్రేమిస్తున్నా. ఇప్పటివరకు తెలుగులో అంత అన్ కండీషనల్ లవ్‌తో ఏ సినిమా రాలేదు, అద్భుతమైన పాటలు, పర్ఫార్మెన్స్ తో ఈ చిత్రం నవంబర్ 7న థియేటర్స్ లో విడుదల కానుంది. చాలా కాలం తరువాత వస్తోన్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఈ సినిమా, మేము విడుదల చేసిన సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నాకు అన్ని వర్గాల ఆడియన్స్ నుండి సూపర్బ్ రెస్పాన్స్ లభిస్తోందని" అన్నారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.